





## భూభారతి, సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి

తహసీల్దార్లు, ఆర్ఐలు, సర్వేయర్లను ఆదేశించిన కలెక్టర్ అంకిత్

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శనివారం 06, జూన్ 2026 16 పేజీలు

# జిల్లాలో టాస్క్ ఫోర్స్ జాడేది ?

**జిల్లాలో సీజన్‌కు ముందే విత్తనాల విక్రయం**

**పలు దుకాణాల ఏజెంట్లు గ్రామాలలో విత్తనాలు బుక్ చేస్తున్న వైనం**

**పట్టించుకోని వ్యవసాయ శాఖ,పోలీస్ అధికారులు**

**వ్యవసాయ శాఖ అధికారుల కనుసన్నల్లోనే విక్రయాలు షురూ**

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త

జిల్లాలో ఖరీఫ్ సీజన్ కొద్ది రోజుల్లో ప్రారంభం కానుంది.. ఇప్పటికే జిల్లాలోని పలు ప్రాంతాలలో రైతులు దుక్కులు దున్ని వరుణ దేవుడి కటాక్షం కోసం ఎదురుచూస్తున్నారు.. ఖరీఫ్ లో ఆయా పంటలను సాగు చేసేందుకు ఒకవైపు రైతులు సమాయత్తమవుతుండగా మరోవైపు విత్తన కంపెనీల డీలర్లు,వారి ఏజెంట్లు















## జిల్లాలో టాస్క్ ఫోర్స్ జాడేది ?

### మొదటి పేజీ తరువాయి..

రైతులను దోచుకునేందుకు ఆరాటపడుతున్నారు. జిల్లాలో పలు మండలాల్లో వ్యాపారం నిర్వహి స్తున్న విత్తన దుకాణాల ఏజెంట్లు ఆయా గ్రామాలలో తిరుగుతూ రైతులను మచ్చికచేసుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.. మా కంపెనీకి చెందిన విత్తనాలనే తీసుకోవాలని రైతులపై ఒత్తిడి పెంచుతున్నట్లు తెలుస్తుంది. ప్రభుత్వం నుండి అనుమతులు తీసుకున్న పలు కంపెనీల విత్తనాల డీలర్లు మాత్రమే రైతులకు విత్తనాలను విక్రయించాల్సి ఉంది..కానీ అనుమతులు లేని దుకాణాలకు చెందిన నిర్వాహకులు రైతులను నట్టేట ముంచేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.. నాసిరకం విత్తనాలతో ఆర్థికంగా కోట్లు గడించాలనే కుయుక్తులు పన్నుతున్న విత్తన డీలర్లు పై ప్రభుత్వ ఎలాంటి చర్యలు తీసుకోవట్లేదు..ప్రతి ఏడాది నకిలీ విత్తనాల వలన రైతులు నష్టపోతూనే ఉన్నారు..ఇలాంటి ఘటనలు ప్రతి ఖరీఫ్ సీజన్లో వెలుగులోకి వస్తున్నాయి.. అయినప్పటికీ వ్యవసాయ శాఖ అధికారులు రైతులను ముంచుతున్న వ్యక్తులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనర్హం.కొంతమంది వ్యవసాయ అధికారుల అవినీతిని ఆసరా చేసుకొని విత్తన కంపెనీల దుకాణ యజమానులు ఆయా డీలర్లు వారికి సీజన్ కు పెద్ద మొత్తంలో ముట్ట చెబుతూ వారి వ్యాపారం మూడు పూలు ఆరు కాయలుగా వర్ధిల్లాలి చూసుకుంటున్నారు.. ఆరుగాలం కష్టపడి పంట పండిస్తున్న రైతులను నట్టేట ముంచిన సందర్భాలు,నష్టం చేసిన సంఘటనలు జిల్లాలో కోకల్లలు..అయినప్పటికీ ప్రభుత్వం వైపు నుండి ఎలాంటి కఠిన చర్యలు తీసుకోకపోవడంతో నకిలీ విత్తన ఏజెన్సీలు యదేచ్ఛగా తమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.. వీటిని నియంత్రించాల్సి న అధికారులు మామూళ్ల మత్తులో మునుగుతున్నారు. ప్రతి ఖరీఫ్, రభి సీజన్లకు ముందు పోలీస్, వ్యవసాయ శాఖ అధికారులతో సంయుక్తంగా టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయడం జరుగుతుంది.. ఈ టాస్క్ ఫోర్స్ ఆధ్వర్యంలో జిల్లాలో పలు ప్రాంతాలలో విత్తన దుకాణాలలో తనిఖీలు నిర్వహించడం, అక్రమంగా విత్తనాలను నిల్వ ఉంచిన ప్రదేశాలపై దాడులు చేయడం, అక్రమ రవాణాను అరికట్టడం జరగాల్సి ఉంటుంది..కానీ ఇంతవరకు ఖమ్మం జిల్లాలో టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేయలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటివరకు జిల్లాలో ఎక్కడ వ్యవసాయ శాఖ అధికారులు కానీ,పోలీసులు కానీ విత్తనాలను విక్రయించే దుకాణాలలో తలిఖీలు చేసినట్లు వార్తలు లేవు.. వాస్తవంగా రైతుల వద్దకు వెళ్లి ఏ కంపెనీ ఏజెన్సీ వారు కూడా విత్తనాలను బుక్ చేయకూడదు..కానీ అలాంటిదేమీ లేకుండా విత్తన ప్యాకెట్ పై అసలు కంపెనీ బ్రాండ్ ఉండేలా రైతులను మోసం చేస్తూ నకిలీ విత్తనాలను అంటగడుతున్నారు. జిల్లాకు చెందిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ విషయంలో సీరియస్‌గా వ్యవహరించాలని పలు రైతు సంఘాల నాయకులు, రైతులు పేర్కొంటున్నారు. టాస్క్ ఫోర్స్ ను పటిష్టంగా అమలు చేస్తే నకిలీ విత్తనాల నుండి రైతులను కాపాడిన వారవుతారని, ఎక్కడికక్కడ పోలీసులు, వ్యవసాయ అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించి నకిలీ విత్తనాల బెడదను అరికట్టాలని వారు పేర్కొంటున్నారు .. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రెండు రోజుల క్రితం ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పలు శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో టాస్క్ ఫోర్స్ అంశం చర్చకు రాలేదని కొంతమంది వ్యవసాయ శాఖకు చెందిన చక్రం తిప్పే అధికారులు తమ కనుసన్నల్లోనే అక్రమ వ్యాపారాలు కొనసాగేలా చక్కదిద్దుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆయా డీలర్లు, ఆయా దుకాణాల అసోసియేషన్ నాయకులతో సత్సంబంధాలు కొనసాగిస్తున్న అధికారులకు వారు అన్ని చక్కబెడుతున్నట్లు ఆరోపణ వినిపిస్తున్నాయి.. ఇప్పటికైనా మంత్రి తుమ్మల జోక్యం చేసుకొని వెంటనే చర్యలు తీసుకోవాలని రైతులు కోరుకుంటున్నారు. తొలకరి వర్షం కురవకముందే రైతులను అప్రమత్తం చేయాల్సిన బాధ్యత వ్యవసాయ శాఖపై ఉందని ఆ బాధ్యతను సంబంధిత అధికారులు నిర్వహించడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి.. రైతును రాజు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని చెబుతున్న మంత్రులు ఆ వైపుగా దృష్టి సారిస్తే రైతును రాజు చేయకపోయినా కనీసం అప్పులపాలు చేయకుండా ఉండిన వారవుతారని పలువురు పేర్కొనడం విశేషం.

## పాలిటెక్నిక్, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో చేరికలు పెంచాలి

### వైద్యాధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ అంకిత్

**కొత్తగూడెం, జూన్ 5 ప్రభాతవార్త**

పాలిటెక్నిక్ కళాశాలలు, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో విద్యార్థుల చేరికలు పెరిగేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో పాలిటెక్నిక్, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అడ్మిషన్లపై కళాశాల ప్రిన్సిపాళ్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ... ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత విద్యతో పాటు ఉపాధి అవకాశాలను పెంపొందించేలా పాలిటెక్నిక్, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ఆధునిక సదుపాయాలు కల్పిస్తోందన్నారు. ఈ అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. ముఖ్యంగా మణుగూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు ఆశించిన స్థాయిలో నమోదు కావడం లేదని పేర్కొన్నారు. చేరికలు పెరిగేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని ఆదేశించారు. పదో తరగతి, ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులకు ప్రభుత్వ విద్యాసంస్థల్లో అందుబాటులో ఉన్న కోర్సులు, మౌలిక సదుపాయాలు, స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించాలని సూచించారు. పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులను ప్రభుత్వ పాలిటెక్నిక్, డిగ్రీ కళాశాలల వైపు ఆకర్షించే చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రతి కళాశాల నిర్దేశిత ప్రవేశాల లక్ష్యాలను సాధించేందుకు ప్రిన్సిపాళ్లు, సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి అడ్మిషన్ల శాతం పెంచేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం పాలిటెక్నిక్ కళాశాలలో కోర్సులకు సంబంధించి గోడపత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, పాలిటెక్నిక్ మరియు ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.

# భూభారతి, సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి

### తహసీల్దార్లు, ఆర్ఐలు, సర్వేయర్లను ఆదేశించిన కలెక్టర్ అంకిత్



**కొత్తగూడెం, జూన్ 5 ప్రభాతవార్త**

జిల్లాలో భూభారతి, సాదా బైనామా, ఇతర భూసేకరణకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. శుక్రవారం ఐ డి ఓ సి కార్యాలయం కలెక్టర్ ఛాంబర్‌లో అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తో కలిసి అశ్వాపురం, మణుగూరు, పినపాక, అశ్వారావుపేట, దమ్మపేట, పాల్వంచ, లక్ష్మీదేవిపల్లి మండలాల తహసీల్దార్లు, ఆర్ఐలు, సర్వేయర్లు సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాల వారీగా భూభారతి దరఖాస్తులు, సాదా బైనామా కేసులు, భూసేకరణ అంశాల పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. ప్రజల నుంచి అందిన దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. భూ సమస్యల పరిష్కారంలో జాప్యం కారణంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోకుండా ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భూభారతి, సాదా బైనామా దరఖాస్తుల పరిశీలనలో పూర్తి పారదర్శకత పాటించాలని, అర్హులైన లబ్ధిదారులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. పెండింగ్ దరఖాస్తుల సంఖ్యను తగ్గించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని సూచించారు. మ్యూటేషన్లు, వారసత్వ హక్కుల నమోదు, ఇతర రెవెన్యూ సేవలకు సంబంధించిన దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలని అన్నారు. అభివృద్ధి పనులకు సంబంధించిన భూసేకరణ అంశాలను కూడా నిరంతరం పర్యవేక్షించాలని, పరిహారం చెల్లింపులు, భూ స్వాధీనం ప్రక్రియలో ఎటువంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలు అందించడం ప్రతి అధికారి బాధ్యత అని అన్నారు. ఈ సమావేశంలో సంబంధిత తహసీల్దార్లు, గిర్దావర్లు, సర్వేయర్లు, కలెక్టరేట్‌కు చెందిన సంబంధిత శాఖల సూపరింటెండెంట్లు పాల్గొని మండలాల వారీగా వివరాలను జిల్లా కలెక్టర్‌కు నివేదించారు. వివిధ భూ సంబంధిత అంశాలపై చర్చించి అవసరమైన సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.

## ప్రజా దర్బార్‌తో సమస్యల పరిష్కారం

### మంత్రి సీతక్క

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,జూన్5:** ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని పోచాపూర్, లింగాల గ్రామాల్లో నిర్వహించిన ప్రత్యేక ప్రజా దర్బార్ కార్యక్రమాల్లో రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యమని, ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తున్నామని ఆమె తెలిపారు. పోచాపూర్-నర్సాపూర్-అల్లిగూడెం రహదారులతో పాటు పలు అంతర్గత రహదారుల నిర్మాణం చేపట్టినట్లు వెల్లడించారు. చెక్‌డ్యామ్‌లు, వంతెనలు, సాగునీటి వసతుల కోసం రూ.70-80 కోట్ల ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు చెప్పారు. లింగాల ప్రాంతంలో కొత్త విద్యుత్ సబ్‌స్టేషన్ పనులు త్వరలో ప్రారంభ మవుతాయని తెలిపారు. మహిళల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, మహిళా సంఘాల ద్వారా చేపలు, పచ్చళ్లు తదితర ఉత్పత్తుల తయారీ, విక్రయాలకు ప్రోత్సాహం అందిస్తున్నామని పేర్కొన్నారు. మూడు జిల్లాల సరిహద్దు ప్రాంతంలో మహిళలకు ఉపాధి కల్పించే కేంద్రా ల ఏర్పాటును పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ములుగు నియోజక వర్గానికి ఇప్పటికే 5 వేలకుపైగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని, రెండో విడతలో మరో 2 వేల ఇళ్లు కేటాయించనున్నట్లు వెల్లడించారు. ప్రజా దర్బార్‌లో అందిన ప్రతి దరఖాస్తును త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## పస్రా పోలీసుల అలర్ట్

### ఎస్.ఐ.తాజుద్దీన్ ఆదేశాలతో సెల్‌ఫోన్ రికవరీ

### హెడ్ కానిస్టేబుల్ సుధాకర్ చేతుల మీదుగా అప్పగింత

**గోవిందరావుపేట ప్రభాతవార్త** మండలంలోని లక్ష్మీపురం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న,అమృతాండ గ్రామానికి చెందిన వి. మంగీలాల్ పోగొట్టు కున్న సెల్‌ఫోన్‌ను పస్రా పోలీసులు రికవరీ చేసి బాధితుడికి అప్పగించారు. మంగీలాల్ తన ఫోన్ పోగొట్టుకున్న వెంటనే పస్రా పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్న పస్రా ఎస్ఐ తాజుద్దీన్ వెంటనే సిబ్బందికి కీలక ఆదేశాలు జారీ చేశారు.ఎస్ఐ ఆదేశాల మేరకు సి ఈ ఐ ఆర్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేసి సాంకేతికంగా ట్రేస్ చేశారు. పోగొట్టుకున్న ఫోన్ ఆచూకీ లభించడంతో హెడ్ కానిస్టేబుల్ సుధాకర్ స్వయంగా రంగంలోకి దిగి ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్ సుధాకర్ బాధితుడు వి. మంగీలాల్‌కు సెల్‌ఫోన్‌ను అప్పగించారు. ఫోన్ తిరిగి దక్కడంతో మంగీలాల్ ఎస్ఐ తాజుద్దీన్, హెడ్ కానిస్టేబుల్ సుధాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.పోగొట్టుకున్న ఫోన్లను సి. ఈ. ఐ. ఆర్. ద్వారా రికవరీ చేసేందుకు పస్రా పోలీసులు వేగంగా స్పందిస్తున్నారని, ప్రజలు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని ఎస్ఐ తాజుద్దీన్ సూచించారు.

## రైతుల సమస్యల పరిష్కారానికి సర్పంచ్ తక్షణ స్పందన.

**మల్లంపల్లి, ప్రభాతవార్త:**

ములుగు జిల్లా మల్లంపల్లి మండల కేంద్రంలోని చెరువు తూము దెబ్బతినడంతో రైతులు కొన్ని సంవత్స రాలుగా సాగునీటి సమస్యలను ఎదుర్కొంటున్నారు. తూము నుంచి నీరు సరైన విధంగా రాకపోవడంతో పంటలు ఎండిపోతాయనే ఆందోళన రైతుల్లో మేరకునడంతో ఈ సమస్యను మల్లంపల్లి గ్రామ రైతులు గ్రామ సర్పంచ్ ల్యాద శ్యామ్ రావు దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో చర్చించి మరమ్మత్తు పనులను ప్రారంభించారు. సర్పంచ్ చొరవతో తూము మరమ్మత్తు పనులు వేగంగా సాగుతున్నాయి అని,సమస్య పరిష్కారానికి తీసుకున్న ఈ చర్యలపై గ్రామ రైతులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ల్యాద శ్యామ్ రావు, జిల్లా జనరల్ సెక్రటరీ దేవేంద్ర చారి, డైరెక్టర్ గూడెపు రాజిరెడ్డి పాల్గొన్నారు.

# గిరిజనులు, రైతుల సమస్యలను జాతీయ నాయకత్వం దృష్టికి తీసుకెళ్లిన డాక్టర్ భట్టు నాగేశ్వరరావు

కామేపల్లి, జూన్ 5 ప్రభాతవార్త:

భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా జాతీయ అధ్యక్షుడు సమీర్ ఓరామ్ ని బీజేపీ తెలంగాణ రాష్ట్ర గిరిజన మోర్చా అధికార ప్రతినిధి డాక్టర్ భట్టు నాగేశ్వర రావు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలి శారు. ఈ సందర్భంగా గిరిజనులు, రైతులు నిరుపేద విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు కీలక సమస్యలను ఆయన జాతీయ నాయకత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో ప్రతిపాదిత రైల్వే లూప్ లైన్ల నిర్మాణం కారణంగా వంద లాది మంది రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని వివరించారు. ఈ ప్రాజెక్టు వల్ల సుమారు 200 ఎకరాలకు పైగా సాగుభూములు కోల్పోయే పరిస్థితి ఏర్పడు తుందని, రైతుల జీవనాధారాన్ని కాపా డేందుకు లూప్ లైన్ మార్గాన్ని ప్రభుత్వ భూముల ద్వారా ఏర్పాటు చేయాలని కో రారు. అదే విధంగా గిరిజన, బంజారా సమాజానికి చెందిన నిరుపేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య అందుబాటులోకి తీసుకురావడానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. బంజారా భాషను భా రత రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యూల్ లో చేర్చేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో గిరిజన విద్యార్థుల కోసం శాశ్వత హాస్టల్ భవనాల నిర్మాణం చేపట్టి మె రుగైన విద్యా సదుపాయాలు కల్పించాలని కూడా విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జాతీయ కోశాధికారి డాక్టర్ భట్టు వెంకన్న పాల్గొని గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను అత్యవసరంగా పరిష్కరించేలా జాతీయ నాయకత్వం జోక్యం చేసుకోవాలని కోరారు. ప్రజల్లో భారతీయ జనతా పార్టీ పై మరింత విశ్వాసం పెరిగేలా గిరిజన సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. దానిపై స్పందించిన సమీర్ ఓరామ్ రైతులు, గిరిజనులు, వి ద్యార్థులకు సంబంధించిన అంశాలను సంబంధిత శాఖలు, పార్టీ జాతీయ నా యకత్వం దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైన వరకు పరిష్కార మార్గాలను అన్వేషిస్తామని హామీ ఇచ్చారని డాక్టర్ భట్టు నాగేశ్వరరావు తెలిపారు.





## ఎట్టికేలకు రెండు గ్రామ పంచాయతీల నీటి సమస్య పరిష్కారం

### పది రోజులుగా మంచినీటి సరఫరా లో ఇబ్బందులు

### తక్కువ సరఫరా అవుతున్న మిషన్ భగీరథ నీరు

### అధికారులు ఇరువురు సర్పంచుల చొరవ

కారేపల్లి జూన్ 5 ప్రభాతవార్త

గత పది రోజులుగా సింగరేణి మండలం మాదారం గుంపెల్లగూడెం గ్రామపంచాయతీలను మిషన్ భగీరథ నీరు సరిపోయినంత రాకపోవడం తో ఈ పంచాయతీల ప్రజలు తీవ్రమైన మంచినీటి సమస్యను ఎదుర్కొన్నారు. వేసవికాలంలో నీటి వినియోగం ఎక్కువగా ఉండటంతో నీటి కోసం ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారు. వాస్తవానికి మాదారం గ్రామపంచాయతీకి 2,40,000 లీటర్ల కు పైగా నీటి అవసరం ఉండగా కేవలం 30,000 లీటర్ల మాత్రమే మిషన్ భగీరథ నీరు సరఫరా అవుతుంది. దీంతో గ్రామపంచాయతీ ట్రాక్టర్ల ద్వారా నీటి సరఫరాను అందించిన ప్రజలకు ఇబ్బందికరంగా మారింది. అయితే గతంలో కొన్ని సంవత్సరాల క్రితం ఈ రెండు గ్రామపంచాయతీలకు మాదారం గ్రామ సమీపాన రెండు బోర్లు ఏర్పాటు చేసి పైపులైన్ల ద్వారా నీటి సరఫరా చేశారు. అయితే మిషన్ భగీరథ నీరు వచ్చిన తర్వాత సంబంధిత పైపులైన్స్లు మోటార్లు పట్టించుకోలేదు. దీంతో గుంపెల్లగూడెం కుసర్ప రా చేసే పైపులైన్లకు సంబంధిత పంచాయతీ పాలకవర్గం మరమ్మతులు చేపట్టారు. ఇది ఇలా ఉంటే ఇటీవల లెవెన్ కె.వి విద్యుత్ లైన్ విద్యుత్ సరఫరా లో తీవ్ర అంతరాయం ఏర్పడింది. మండల అధికారులు రవీంద్ర ప్రసాద్ విద్యుత్ అధికారులు ఏడి ఏ డి ఏ రమేష్ ఏఈ వెంకన్న పంచాయతీ సర్పంచులు ఉమా నరేష్ నాయక్ గుగులోతు కృష్ణవేణి వీరబాబు చొరవతో గత మూడు రోజులుగా 600 మీటర్ల మీద విద్యుత్ వైరు లాగి ట్రాన్స్ఫరం ఏర్పాటు చేయడంతో పాటు మరమ్మత్తులు శుక్రవారం పూర్తి చేశారు. దీంతో రెండు పంచాయతీలకు మంచినీటి సరఫరాను పునరుద్ధరించారు.



## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యపంట

## వ్యర్థాలను కాల్చవద్దు

## ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్

కారేపల్లి జూన్ 5 ప్రభాతవార్త

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని చెట్లను నాటి సంరక్షి ంచటం మన కర్తవ్యమని ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా సింగరేణి మండలం రావుజి తండ గ్రామ పంచాయితీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ బాలు నాయక్ అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శి కొండపల్లి అనిల్ కుమార్ పర్యవేక్షణలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూమానవ మనుగడకు, భూమిపై జీవరాశి ఆరోగ్యంగా జీవించడానికి స్వచ్ఛమైన గాలి, నీరు చాలా అవసరంఅన్నారు. పర్యావరణాన్ని పరిరక్షి ంచడం వల్లకాలుష్య నియంత్రణ: గాలి, నీరు, నేల కాలుష్యాన్ని తగ్గించడం ద్వారా ప్రాణాంతక వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుందన్నారు. వాతావరణ మార్పుల నివారణ: గ్లోబల్ వార్మింగ్, భూతాపం వంటి సమస్యలను అరికట్టవచ్చని తెలిపారు. వనరుల లభ్యత: భవిష్యత్తు తరాలకు అవసరమైన నీరు, ఖనిజాలు, ఇంధన వనరులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. అనంతరం గ్రామపంచాయతీ రికార్డులు పరిశీలించారు , రికార్డులు అప్డేట్ చేసుకొని, ఉంచాలని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, ఎంపీడీవో ఎం రవీంద్ర ప్రసాద్ , ఉపసర్పంచ్ సావిత్రి, వార్డ్ మెంబర్ బుల్లి,, బద్రు, గ్రామస్థాయి



## సీపీ ఎం సీనియర్ నాయకులు కొడెం లక్ష్మీనర్సు మృతి

### పార్టీ పతాకాన్ని కప్పి నివాళులర్పిస్తున్న నాయకులు

కారేపల్లి జూన్ 5 ప్రభాతవార్త :

సింగరేణి మండలం గాంధీనగర్ గ్రామానికి చెందిన సిపిఐ(ఎం)పార్టీ సీనియర్ నాయకులు కొడెం లక్షీ ్మ నర్సు(60) శుక్రవారం మృతి చెందారు. కొంత కాలంగా అనారోగ్యం తో బాధపడుతున్న లక్షి ్మనర్సు పరిస్థితి విషమించడంతో మృతి చెందారు. సిపిఎం చెందిన స్వర్గీయ ఏలూరు లక్షీ ్మనారాయణ నాయకత్వంలో లక్షి ్మనర్సు తన అన్న కొడెం అనంత రాములు తో కలిసి పూర్వ ఇల్లందు డివిజన్ లో సీపీఐ(ఎం)నిర్వహించే ప్రజా పోరాటంలో చురుకైన పాత్ర పోషించారు. మధిర మాజీ శాసనసభ్యులు అమరజీవి బోడెపుడి వెంకటేశ్వరరావు కారు డ్రైవర్ కామ్రేడ్ కొడెం లక్షీ ్మనర్సు సుదీర్ఘకాలం పనిచేశారు. లక్షి ్మనర్సు భార్య పద్మ గతంలో మృతి చెందింది. గాంధీనగర్ లో లక్షి ్మనర్సు మృతదేహంపై నాయకులు సిపిఐ (ఎం)పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులైన కుమార్తెలు స్వాతి, రాణి లకు సానుభూతిని తెలియజేశారు. నివాళ్లు అర్పించిన వారిలో సీపీఐ(ఎం)మండల కమిటీ సభ్యులు కేసగాని ఉపేందర్, సీనియర్ నాయకులు కరపటి వీరస్వామి, కేసగాని రామ్మూర్తి, ఈసం వెంకటేశ్వర్లు, కరపటి లక్ష ్మయ్య, గోవర్ధనగిరి దశరథ్, జాగటి నాగేశ్వరరావు, కొడెం బోస్, బాయమ్మ, నీలిమ,



## స్టేజి పినపాక గ్రామపంచాయతీలో రూ.10 లక్షల వ్యయంతో సైడ్ డ్రైనేజ్ పనులకు శంకుస్థాపన

### శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్

వైరా టౌన్ జూన్ 5 (ప్రభాతవార్త)

గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ, ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య సౌకర్యాలు కల్పించాలనే లక్ష ్యంతో రూ.10 లక్షల వ్యయంతో చేపట్టనున్న సైడ్ డ్రైనేజ్ నిర్మాణ పనులకు



ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధికి పునాది అని పేర్కొంటూ, ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తుమ్మల కృష్ణారావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సి రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు, ఆత్మ కమిటీ ఛైర్మన్ మట్టూరి వెంకటేశ్వరరావు, డాక్టర్స్ సెల్ అధ్యక్షులు డాక్టర్ కాపా మురళి కృష్ణ, సర్పంచుల సంఘం అధ్యక్షులు శీలం చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి పమ్మి అశోక్, పట్టణ కాంగ్రెస్ నాయకులు వీరంశెట్టి సీతారాములు, శ్రీరామనేని భాస్కర్, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, తెళ్ళూరి వీరయ్య, ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పాఠశాల,కళాశాలల సమీపాన మత్తు పదార్థాల విక్రయిస్తే కఠిన చర్యలు

### -ఎస్సై వంశీకృష్ణ

సంగెం, ప్రభాతవార్త :

పాఠశాల, కాలేజీల సమీపాన మత్తు పదార్థాలు విక్రయించినట్లు అయితే కఠిన చర్యలు తప్పవని సంగెం ఎస్సై వంశీకృష్ణ హెచ్చరించారు. సంగెం మండల పరిధిలోని నల్లబెల్లి గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాల అతి సమీపంలో గల పద్మాకిరాణా షాపు నిర్వహిస్తున్న క్రమంలో షాపు యజమాని గుట్కా, అంబర్, సిగరేట్లు, దొంగమాటున విక్రయిస్తున్నాడని, అతిగోప్యంగా సమాచారం అందుకున్న ఎస్సై వంశీకృష్ణ తమ సిబ్బందితో వెళ్ళి షాపును తనిఖీ చేయగా రూ.1310 విలువ గల గుట్కా, అంబర్, సిగరేట్లు, లభించినట్లు ఎస్సై తెలిపారు. వాటిని స్వాధీనం చేసుకుని, షాపు యజమానిని అదుపులోకి కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై వంశీకృష్ణ మాట్లాడుతూ .. మండలంలో పాఠశాలలు, కళాశాలల సమీపాన నిర్వహిస్తున్న యజమానులను హెచ్చరిక చేస్తూ ఎవరైనా మత్తు పదార్థాలు కానీ, గుట్కాలు, అంబర్, సిగరేట్లు వంటివి ముందు కిరాణా సరుకులు, షాపు లోపల మద్యం బాటిళ్లు విక్రయిస్తున్నట్లు సమాచారం ఉందని, అట్టి షాపు యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని, చట్టపరంగా వారిపై కేసు నమోదు చేసి జైలుకు పంపిస్తామని, అట్టి షాపులను సీజ్ చేస్తామని ఎస్సై వంశీకృష్ణ ఘాటుగా హెచ్చరిక చేశారు.

## ప్రతి ఒక్కరు చెట్లను నాటి పర్యావరణాన్ని సంరక్షించాలి

### -జిల్లా ఇంచార్జ్ జడ్జి సునిత

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:

భవిష్యత్ తరాలకు సురక్షితమైన పర్యావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరు చెట్లను నాటాలని ఇల్లా కోర్టు ఇంచార్జ్ జడ్జి ఎం.ఆర్ సునిత తెలిపారు. శుక్రవారం పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కోర్టు ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తుచేశారు. పర్యావరణ చైతన్యాన్ని సమాజంలోకి తీసుకేళ్లే ఉద్దేశంతో పారా లీగల్ వాలంటీర్లు, ఎన్‌సిసి విద్యార్థులకు మొక్కలను పంపిణీ చేశారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు. ప్లాస్టిక్ బ్యాగుల వాడకాన్ని నిషేదించాలని, వినియోగదారులు తమ సొంత చేతి బ్యాగులను వెంట తీసుకెళ్లాలన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ సెక్రటరీ సీనియర్ సివిల్ జడ్జి షాకెల్లి శాలిని మాట్లాడుతూ ప్లాస్టిక్ భూతం వలన భూగర్భ జలాలు విషతుల్యమవుతున్నాయన్నారు. పర్యావరనాన్ని కాపాడుకోవడానికి ప్లాస్టిక్ బాగ్యులను పూర్తిగా బహిష్కరించి ప్రతి ఒక్కరు జూట్ బ్యాగులను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ జడ్జి స్వాతిమురారి, అధనపు సివిల్ జడ్జి కృష్ణతేజ్, సత్యనారాయణ, నాగేశ్వర్‌రావు, శ్రీనివాస్, కోర్టు సిబ్బంది, అటవీశాఖ సిబ్బంది గౌస్ పాషా విద్యార్థులు పాల్గొన్నారు.

# ఐటీడీఏలో పండుగ వాతావరణం

**- జాతీయస్థాయి గుర్తింపు రావడంతో హర్షం**

**- పిఓ రాహుల్ కు వెల్లువెత్తిన ప్రశంసలపర్వం**

**- సమన్వయంతో కష్టేఫలి**

**- ఐటిడిఏ పిఓ బి. రాహుల్**





**భద్రాచలం, ప్రభాతవార్త :** ఐటీడీఏ యూనిట్ అధికారులు సిబ్బంది అందరం కలిసి మెలసి ఐకమత్యంగా ఉండి ఒక ప్రణాళిక ప్రకారం కష్టపడి పనిచేయడం వలన అనుకున్నది సాధించి ఐ టి డి ఏ కు జాతీయస్థాయిలో మంచి గుర్తింపు వచ్చేలా కృషి చేశామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శుక్రవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో భద్రాచలం ఐటిడిఏకు జాతీయస్థాయిలో గుర్తింపు రావడంతో పాటు న్యూఢిల్లీలో విజ్ఞాన భవనంలో జరిగిన కార్యక్రమంలో ఐదు లక్షల రూపాయల రివార్డు ప్రకటించి అందుకున్న సందర్భంగా మరియు 2024 నుండి 2026 వరకు సాధించిన సక్సెస్ మీట్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో మొత్తం 214 ఐటీడీఏ లు గిరిజన సంక్షేమానికి పాటుపడుతున్నాయని, ఈనెల మూడు నాడు క్షేత్రస్థాయి అధికారుల సమావేశం న్యూఢిల్లీలోని విజ్ఞాన భవనంలో జరిగినప్పుడు వివిధ రాష్ట్రాలు జిల్లాలు కలిపి 9 అవార్డులు ప్రకటించగా గిరిజన సంక్షేమానికి అహర్నిశలు పాటుపడుతున్న మన భద్రాచలం ఐటిడిఏకు జాతీయస్థాయిలో ఉత్తమ ఐటీడీఏ గా అవార్డు ప్రకటించడం జరిగిందని అన్నారు. ఈ అవార్డు రావడానికి ప్రత్యేకంగా ఐటీడీఏ యూనిట్ అధికారులు సిబ్బంది అందరూ పూర్తిస్థాయిలో సహకరించడం వలన ఐటీడీఏ పీవో గా బాధ్యతలు తీసుకున్న దగ్గర నుండి గిరిజన సంక్షేమానికి నా వంతు సేవలు అందించాలని దృక్పథంతో ముఖ్యంగా గిరిజన విద్యపై ప్రత్యేక దృష్టి సారించానని, అందుకు గిరిజన విద్యను పునాది నుండి విద్యార్థులను బలోపేతం చేయడానికి ఉద్దీపకం వర్క్ బుక్ ప్రవేశపెట్టడం జరిగిందని, మంచి ఫలితాలు వచ్చాయని అలాగే పదవ తరగతి అయిన తర్వాత గిరిజన విద్యార్థులు వారు అనుకున్నది సాధించడానికి వివిధ శాఖల అధికారులతో కెరీర్ గైడెన్స్ కార్యక్రమం రూపొందించడం జరిగిందని దాంట్లో కూడా మంచి ఫలితాలు వచ్చాయని అన్నారు. ఈ సంవత్సరం వినూత్న రీతిలో ఉద్దీపకం వర్క్ బుక్ తో పాటు కెరీర్ గైడెన్స్ కు సంబంధించిన అంశాలు ప్రాక్టికల్గా పిల్లల చేత చేయించడానికి ప్రణాళికల రూపొందిస్తున్నానని అన్నారు. అలాగే అధికారుల అందరి పర్యవేక్షణ వలన ఈ సంవత్సరం పదో తరగతి ఫలితాలు 93 శాతం సాధించడం జరిగిందని, గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు అంతరించిపోకుండా మ్యూజియం రూపకల్పన చేయడానికి నా యొక్క సొంత నిర్ణయాలు తీసుకొని గిరిజన సంస్కృతిని ప్రాచుర్యంలోకి తేవడానికి అహర్నిశలు కృషి చేశానని నాతోపాటు అందరూ అధికారులు, క్రింది స్థాయి సిబ్బంది సహకరించడం వలన మ్యూజియం సర్వ సుందరంగా తయారు చేయడం వలన రాష్ట్రస్థాయిలోనే కాక జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు వచ్చిందని అన్నారు. ఇంత గుర్తింపు రావడానికి మనమందరం ప్రణాళిక ప్రకారము పనిచేయడం వలన సాధ్యమైందని అన్నారు. భద్రగిరి మార్ట్ ఏర్పాటు చేయడానికి యూనిట్ అధికారుల సహాయ సహకారాల వలన అనుకున్న ఫలితాలు సాధించడమే కాక 70 మంది చిన్నతరహా పరిశ్రమలు నడుపుకునే మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించామని అన్నారు. అలాగే గిరిజనుల కోయ ఇలవేల్పుల చరిత్ర పుస్తకాన్ని తయారు చేయడానికి ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కోవలసి వచ్చిందని అయినా ఆదివాసి గిరిజనుల సహాయ సహకారాల వలన కోయ విలువేల్పుల చరిత్ర పుస్తకాన్ని కూడా రూపొందించడం జరిగిందని అన్నారు. గిరిజన సంక్షేమానికి మరియు గిరిజన విద్యార్థినీ విద్యార్థుల గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకు వివిధ రకాల గ్రూప్ శిక్షణ అందించడానికి ఐ టి సి నవభారత సంస్థలు సహకరించడంతో విద్యార్థినీ విద్యార్థులకు 25 లాప్టాప్ లు అందించడం జరిగిందని ఇంకా 15 లాప్టాప్ లు, సి ఎస్ ఆర్ నిధుల ద్వారా నాలుగు ఎస్ ఓ ఈ కళాశాలలకు కంప్యూటర్స్ సరఫరా కొరకు నివేదికల రూపొందించామని అన్నారు. ఈ సంవత్సరం ప్రత్యేకంగా విద్యతో పాటు వైద్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని, గిరిజనులకు వైద్యం పరంగా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల ఎక్విప్మెంట్ సమకూరుస్తామని అన్నారు. ఇంజనీరింగ్ శాఖ ద్వారా పాఠశాలల్లో మౌలిక వసతులు డైనింగ్ హాల్ బెంచీలు, గ్రీన్ బోర్డ్స్ ఉండేలా చర్యలు చేపడతామని, అత్యధిక శాతం క్రీడాకారులు ఉన్న భద్రాచలంలో మినీ స్టేడియం పర్మినెంట్గా నిర్మించడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని అన్నారు. ఇదే స్ఫూర్తితో అధికారులు సిబ్బంది అందరం కలిసికట్టుగా మన ఉద్యోగ ధర్మాన్ని సక్రమంగా నిర్వహించి గిరిజనులకు మన వంతు సహాయ సహకారాలు అందించి ఐటీడీఏకు జాతీయస్థాయిలో వచ్చిన గుర్తింపును చిరస్థాయిలో నిలిచిపోయేలా కృషి చేయాలని సిబ్బందికి సూచించారు. అనంతరం యూనిట్ అధికారులు సిబ్బంది అందరి సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన అనంతరం యూనిట్ అధికారులు సిబ్బంది పిఓను ఘనంగా సన్మానించి వికాస రథసారథి బిరుదు అంకితం చేస్తూ జ్ఞాపికను అందించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని చందన, ఆర్సిఓ గురుకులం అరుణకుమారి, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్, ఐటీసీ జిఎం చంగల్ రావు, ఎల్ టి ఆర్ డి టి మనిధర్ ,ఏవో సున్నం రాంబాబు, ఏపీవో పవర్ వేణు, ఏటీడీవో అశోక్ కుమార్, ఏ సీఎంవో రమేష్, ఏ డిఎంహెచ్వో సైదులు, జేడీఎం హరికృష్ణ, మేనేజర్ ఆదినారాయణ ఐటిడిఏ కార్యాలయంలోని వివిధ విభాగాలకు చెందిన అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# గురుకుల జూనియర్ కళాశాలలలో ప్రవేశమునకు స్పాట్ కౌన్సిలింగ్

**- ఐటీడీఏ పీవో బి.రాహుల్**

**భద్రాచలం ప్రభాతవార్త :** 2026-27 విద్యా సంవత్సరానికి గాను భద్రాద్రి కొత్తగూడెం మరియు ఖమ్మం జిల్లాలలోని గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరంలో సీట్ల భర్తీ కొరకు స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించునట్లు ఐటీడీఏ పీవో బి రాహుల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. యు ఆర్ జె సి దమ్మపేట, కిన్నెరసాని డ్యాం సైట్, గుండాల బాలురు అలాగే యు ఆర్ జె సి భద్రాచలం, సుదిమల్ల బాలికలకు ఎంపీసీ బైపీసీ గ్రూపులలో సీట్లు ఖాళీగా ఉన్నాయని ఆయన అన్నారు. కావున ఆసక్తి గల విధ్యార్థినీ విద్యార్థులు మరియు ఇటీవలే పదవ తరగతి (202627 విద్యా సంవత్సరం) పూర్తయిన భద్రాద్రి మరియు ఖమ్మం జిల్లాలకు చెందిన గిరిజన విద్యార్థినీ విద్యార్థులు తప్పకుండ తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో తేది: 15062026. న ఉదయం 9.00 గంటలకు బాలబాలికలకు స్పాట్ కౌన్సెల్లింగ్ గిరిజన గురుకుల పాఠశాల(బాలికలు), భద్రాచలం వద్ద బాలురకు మరియు గిరిజన గురుకుల కళాశాల (బాలికలు) వద్ద బాలికలకు స్పాట్ అడ్మిషన్ ప్రక్రియకు హాజరు కాగలరని మరియు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని ఆయన కోరారు.

# అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి చేయూత

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**



మండల పరిధిలోని మునలమడుగు గ్రామములో ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబానికి నరసాపురం గ్రామంలో ఉన్న ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రం చిన్న అరుణాచల క్షేత్ర ట్రస్ట్ వ్యవస్థాపకుడు శివనాగస్వామి ఆధ్వర్యంలో 5000 రూపాయలు విలువచేసే నిత్యవసర సరుకులను శుక్రవారం అందించారు ఈ సందర్భంగా అరుణ సేవ గణాలు బాధిత కుటుంబాన్ని ఓదార్చి తమ వంతు సహాయ సహకారాన్ని అందించారు ఆపదలో ఉన్న కుటుంబాన్ని చిన్న అరుణాచలం ట్రస్టు తరుపున ఆదుకునేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు శివనాగస్వామి తెలిపారు ఈ కార్యక్రమంలో అరుణ సేవా గణాలు దామెర్ల మాధవి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# బూర్గంపహాడ్‌లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

**- II మంది పట్టుబడ్డారు: 9 మందికి జరిమానా, ఇద్దరికి జైలు శిక్ష**

**- ఎస్ఐ మేడా ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రైవ్**

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** బూర్గంపహాడ్ పోలీస్ స్టేషన్ పరిధిలో



ఎస్ఐ మేడా ప్రసాద్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో 11 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పోలీసులకు పట్టుబడ్డారు. పట్టుబడిన 11 మందిని శుక్రవారం భద్రాచలం ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో జడ్జి శివ నాయక్ ముందు హాజరుపరిచారు. కేసును విచారించిన న్యాయమూర్తి 9 మందికి జరిమానా విధించగా, ఇద్దరు వ్యక్తులకు ఒక రోజు జైలు శిక్షతో పాటు వంద రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు. ఎస్ఐ మేడా ప్రసాద్ మాట్లాడుతూ ప్రజల భద్రత దృష్ట్యా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయి. మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరం. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి. పట్టుబడితే కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దు. మీ ప్రాణాలు, ఇతరుల ప్రాణాలు కాపాడండని హితవు పలికారు. ద్వి చక్రవాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని నెంబర్ ప్లేట్ లేని వాహనాలు నడిపితే సీజ్ చేస్తామని హెచ్చరించారు.

# నాటక రంగం పూర్వవైభవం దిశగా అడుగులు పడాలి

**- కళాకారులకు ప్రోత్సాహం కరువైంది**

**- మహోన్నత వ్యక్తి సివికే రావు**

**- 200ల సినిమాలపైన నటించా : సుబ్బరాయశర్మ**

**- చిన్న సినిమాలతోనే సినీ కార్మికుల మనుగడ : నటుడు గోపరాజు**



**చర్ల, జూన్ 5,( ప్రభాతవార్త ):** ప్రస్తుత కాలంలో నాటక రంగానికి కొంత ఆదరణ తగ్గింది కానీ పూర్తిగా కనుమరుగు కాలేదని కొన్ని చోట్లు ఇంకా ఆదరణ ఉందని సినీ రంగం కన్నా నాటకరంగమే గొప్పదని నాటకరంగాన్ని కళాకారులను బ్రతికించుకోవాల్సిన అవసరం మన అందరిపై ఉందని అందుకు తమ వంతు కృషిచేస్తున్నామని నాటక సినీరంగ ప్రముఖులు సుబ్బరాయశర్మ గోపరాజు అన్నారు. శుక్రవారం రైస్ పేటలోని శైలజా విహార్ లో ప్రముఖ రంగస్థల కళాకారులు రాజకీయ నాయకులు సంఘ సంస్కర్త కీ;శే సివికే రావు 98వ జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో వారు మాట్లాడారు. మొదటి సివికే రావుతో తమకు ఉన్న వ్యక్తిగత అనుభవాన్ని ప్రత్యేకంగా గుర్తుచేసుకున్నారు. అనంతరం తమ నాటక సినీ రంగ ప్రస్థానం గురించి వివరించారు. సుబ్బరాయశర్మ 1947 సంవత్సరంలో విజయవాడలో జన్మించానని 1968 గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన అనంతరం సూళ్లూరుపేటలోని అంతరిక్ష కేంద్రంలో కొంతకాలం పనిచేసానని అనంతరం ఆనాటి కొందరి మిత్రుల సహకారంతో ఆర్ టి సిలో ఎకౌంటెంట్ గా ఉద్యోగం పొందానని అప్పటి నుండి 1997 వరకు ఉద్యోగ భాధ్యతలు నిర్వహిస్తూ నాటకాలు వేస్తూ జీవితం కొనసాగించినట్లు తెలిపారు. 1997దూరదర్శన్ లో తొలిసారి బుల్లితెరకు పరిచయం అయ్యానని 82 మయూరి సినిమా ద్వారా చిత్రపరిశ్రమలోకి అడుగులు పడ్డాయని ఆనాటి నుండి నేటి వరకు సుమారు 200 సినిమాలలో నటించినట్లు తెలిపారు. ముఖ్యంగా యమలీల సినిమాతో తనుకు గుర్తింపు వచ్చిందని అన్నారు. ఆ సినిమాలో చిన్న డైలాగ్ తో 100 సినిమాలకు అవకాశం వచ్చిందని అన్నారు. ఎస్. వి కృష్ణా రెడ్డి దర్శకత్వం వహించిన అన్నీ సినిమాల్లో నటించానని మాతృదేవోభవ మాయలోడు బాహుబలి శ్రీరామదాసు వంటి సినిమాలు చేసానని వెల్లడించారు. చర్లలో నాటకరంగానికి ఆనాటి పెద్దలు ఎంతో కృషిచేసారని ఇక్కడకు అనేక సార్లు వచ్చి నాటకాలు వేసామని సివికే రావు తమను ప్రత్యేకంగా ఆహ్వానించే వారని ఆనాటి రోజులను గుర్తుచేసుకున్నారు. తమపై ఉన్న అభిమానంతో సివికే తనయులు సి. వి రమణ సి. హెచ్ ( హై కోర్టు ) అడ్వకేట్ సిహెచ్ సతీష్ సివికే జీవితకాల సాఫల్య అవార్డు పథకం మాకు ఇవ్వడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. నాటకరంగానికి పూర్వ వైభవాన్ని తీసుకు వచ్చేందుకు తన వంతు కృషిచేస్తానని అన్నారు. గోపరాజుసుబ్బరాయశర్మ గారి ప్రోత్సాహంతో నాటకరంగంలో జీజం పడిందని నాకు ఆయనే గురువు అని అన్నారు.. ఆంధ్ర లోని తెనాలి పక్కన కొలకలూరు గ్రామంలో జన్మించానని అన్నారు. కొంతకాలం విలేజ్ అసిస్టెంట్ ఉద్యోగం చేస్తూ1980 నుండి పూర్తిగా నాటకాల వైపు చూపు మళ్లిందని అన్నారు. 2020 వరకు 14 నుండి 15 సినిమాలు మాత్రమే నటించానని 2020 తర్వాత నుండి ఇప్పటి వరకు 70 సినిమాల్లో నటించినట్లు తెలిపారు. సినిమాలే కాకుండా వెబ్ సిరీస్ లో నటిస్తున్నానని ప్రస్తుతం మరో ఐదు సినిమాలు విడుదల కావాల్సి ఉందన్నారు. సివికే రావుతో మాకు ఎంతో అనుబంధం ఉందని ఆయన పేరిట అవార్డు అందుకోవడం గర్వకారణం అన్నారు.

# ఐ.టి.సి పి.ఎస్.పి.డి కర్మాగారంలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు



**సారపాక ప్రభాతవార్త:** 54వ ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఐ.టి.సి పి.ఎస్.పి.డి (భద్రాచలం యూనిట్) కర్మాగారంలో పర్యావరణ దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి వారి సహకారంతో జరిగిన ఈ కార్యక్రమంలో ఫ్యాక్టరీ కార్మికులు, మేనేజర్లు, గృహిణులు, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ వేడుకల్లో ఐటిసి యూనిట్ హెడ్ శైలేందర్ సింగ్, హెడ్ మాన్యుఫ్యాక్చరింగ్ కె. రాంబాబు, హెడ్ టెక్నికల్ జయంత్ కుమార్ దాస్, ఎన్విరాన్మెంట్ హెడ్ ప్రఫుల్ల కుమార్ సమంత సింగార్ తదితరులు పాల్గొని పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా ముందుగా ఐ.టి.సి ఫ్యాక్టరీ మెయిన్ గేటు నందు పర్యావరణ పరిరక్షణపై భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో కార్మికులు, మేనేజర్లు, కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన శైలేందర్ సింగ్ (యూనిట్ హెడ్), కె. రాంబాబు (హెడ్ మాన్యుఫ్యాక్చరింగ్), టి.ఎస్. భాస్కర్ (ఎస్.బి.యు1 హెడ్), జి.ఆర్.కె రెడ్డి ప్రసంగించారు. ప్రస్తుత కాలంలో పర్యావరణ పరిరక్షణ యొక్క ఆవశ్యకతను వివరిస్తూ, ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని కాపాడుకునేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు




మార్గాలపై అందరికీ విస్తృత అవగాహన కల్పించారు. అనంతరం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కర్మాగార సిబ్బంది, మహిళలు మరియు పిల్లలకు చిత్రలేఖనము (డ్రాయింగ్), వ్యాసరచన, నినాదాలు (స్లోగన్స్), మరియు క్విజ్ కాంపిటీషన్లను నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచి గెలుపొందిన కార్మికులకు, మేనేజర్లకు, కాంట్రాక్టు కార్మికులకు, గృహిణులకు మరియు పిల్లలకు కంపెనీ ఉన్నతాధికారుల చేతుల మీదుగా బహుమతులను ప్రదానం చేశారు. అదేవిధంగా కార్యక్రమం ముగింపులో భాగంగా ఫ్యాక్టరీ ప్రాంగణంలో విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా ఐ.టి.సి ప్రాంగణంలోని లాగ్ యార్డ్ నందు అధికారులు పలుచోట్ల మొక్కలను నాటారు.

# కోర్టు ఆవరణలో ఘనంగా పర్యావరణ దినోత్సవ వేడుకలు

## - మొక్కలు నాటిన మెజిస్ట్రేట్ శివ నాయక్

**భద్రాచలం టౌన్, ప్రభాతవార్త:** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా భద్రాచలం జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ మరియు అడిషనల్ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో శుక్రవారం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భద్రాచలం జెఎఫ్ సిఎం కోర్టు మేజిస్ట్రేట్ శివనాయక్, అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ దుర్గా భవాని విచ్చేసి, కోర్టు ప్రాంగణంలో మొక్కలను నాటారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, భావి తరాలకు స్వచ్ఛమైన గాలిని అందించడానికి మొక్కలు నాటడం ఎంతో అవసరమని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొడాలి శ్రీనివాసన్, ప్రధాన కార్యదర్శి పూసాల శ్రీనివాసాచారి జాయింట్ సెక్రెటరీ తాతాలలిత, లేడీస్ రిప్రజెంటేటివ్ ఎం తరుణి సీనియర్ న్యాయవాదులు పేరాల నాగరాజు, బండారు అరుణ్ చంద్, పామరాజు తిరుమలరావు, రామ తిరుపతి, దాట్ల సంధ్య, కొత్తపల్లి రాంబాబు, విజ్జగిరి రవితేజ పాల్గొని మొక్కలు నాటారు. వీరితో పాటు బార్ అసోసియేషన్ సభ్యులు మరియు ఇతర న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని, పర్యావరణ హితాన్ని కాంక్షి స్తూ మొక్కలు నాటారు. పర్యావరణాన్ని కాపాడడంలో న్యాయవాద సంఘం ఎల్లప్పుడూ ముందుంటుందని అసోసియేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు.



# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

## - ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గ్రామ సభలు నిర్వహణ

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా దుమ్ముగూడెం మండలంలోని పలు గ్రామ పంచాయతీ కార్యాలయాల ప్రాంగణంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ ల అధ్యక్షతన గ్రామ సభలు శుక్రవారం ఘనంగా నిర్వహించారుఈ సందర్భంగా పలువురు ప్రజా ప్రతినిధులు అధికారులు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి సంరక్షి ంచాలని పిలుపునిచ్చారు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పచ్చదనాన్ని పెంపొందించేందుకు అందరూ కృషి చేయాలని సూచించారుగ్రామ సభలో భాగంగా పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడంతో పాటు గ్రామ ప్రజలందరితో ప్రతిజ్ఞ చేయించారు గ్రామంలో పరిశుభ్రత ఘన వ్యర్థాల నిర్వహణ నీటి సంరక్షణ చెట్ల పెంపకం వంటి




అంశాలపై చర్చించారు ప్రజలతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు గ్రామాలను హరిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచులు కార్యదర్శులు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు .

# డ్రంక్ అండ్ డ్రైవ్

## - నలుగురికి ఒకరోజు జైలు, జరిమానా

## - పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ తిరుపతి

**భద్రాచలం క్రైమ్, ప్రభాతవార్త :** మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన నలుగురు వ్యక్తులకు భద్రాచలం కోర్టు ఒకరోజు జైలు శిక్షతో పాటు జరిమానా విధిస్తూ శుక్రవారం తీర్పునిచ్చింది. ఈ సందర్భంగా భద్రాచలం ట్రాఫిక్ ఎస్ఐ తిరుపతి మాట్లాడుతూ.. భద్రాచలం టౌన్, బూర్గంపాడు పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీసులు ఇటీవల నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో నలుగురు వ్యక్తులు మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారు. వీరిపై పోలీసులు కేసులు నమోదు చేసి, శుక్రవారం భద్రాచలం స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎం. రాందాస్ ముందు హాజరుపరిచారు. నేరం రుజువు కావడంతో మెజిస్ట్రేట్ రాందాస్ ముద్దాయిలు నలుగురికీ ఒక్కరోజు జైలు శిక్ష మరియు రూ. 100 చొప్పున జరిమానా విధిస్తూ తీర్పును ఖరారు చేశారు. జైలు శిక్ష పడిన వారిలో బూర్గంపాడు పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన ఇద్దరు, భద్రాచలం టౌన్ పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన ఇద్దరు ముద్దాయిలు ఉన్నట్లు అధికారులు తెలిపారు. కావున మద్యం మత్తులో వాహనాలు నడిపి తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను ప్రమాదంలో పడేస్తే చట్టపరంగా కఠిన శిక్షలు తప్పవని వాహనదారులను హెచ్చరించారు.

# పదోతరగతి విద్యార్థులుకు ప్రతిభ సత్కారం

## - ప్రశంసా పత్రాలు, మెమెంటోలను అందజేసిన ఎమ్మెల్యే ఆదినారాయణ

## - తొలి అడుగు ఫౌండేషన్, ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఐసిఐ క్లబ్ ఆధ్వర్యంలో సత్కార మహోత్సవం

**అన్నపురెడ్డిపల్లి, జూన్ 05 (ప్రభాతవార్త):** తొలి అడుగు ఫౌండేషన్. ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఐసిఐ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో అన్నపురెడ్డిపల్లిలో ప్రతిభ సత్కార మహోత్సవ కార్యక్రమాను శుక్రవారం నిర్వహించారు. అంకమ్మతల్లి దేవాలయ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అన్నపురెడ్డిపల్లి, ములకలపల్లి, చండ్రుగొండ మండలాల నుంచి పదోతరగతి బోర్డు 2025 26 పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన 40 మంది విద్యార్థులను అభినందించి.ప్రశంసా పత్రాలు, మెమెంటోలను ఎమ్మెల్యే ఆదినారాయణ అందజేశారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతి ఇచ్చారు. పరీక్షల విజయాన్ని తొలి మెట్టుగా భావించి. శ్రేష్టతభావంతో లక్ష ్యం దిశగా విద్యను అభ్యసించి. సమాజంలో గర్వించదగిన ఉన్నత స్థాయికి చేరుకోవాలని. ఎమ్మెల్యే జారే ఆకాంక్షించారు. విద్యతోనే సమాజాభివృద్ధి



సకారంమౌతోందని హితవుపలికారు. విద్యార్థుల విజయానికి ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో తొలి అడుగు ఫౌండేషన్ ప్రెసిడెంట్ గోపాల కృష్ణ, సౌజన్య, లాలయ్య, మహబూబ్ పాషా, సునీత, ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ నేషనల్ సెక్రటరీ మారోజు రమేష్, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ రాము గూడ, రీజియన్ ప్రెసిడెంట్ నవాబ్ పాషా, ఇంపాక్ట్ క్లబ్ ములకలపల్లి ప్రెసిడెంట్ కేదారేశ్వరరావు, కోఆర్డినేటర్స్ డివిఎస్ ప్రసాద్, సుప్రియ, నాగరాజు, ధనలక్ష్మి ్మ, నరసింహారావు, సోషలవెల్ఫేర్ ములకలపల్లి ప్రిన్సిపాల్ సునీత, చల్లపల్లి వెంకటేశ్వరావు, గోద్ద రాజు, , ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, నాయకులు తదితరులు ఉన్నారు.

# పర్యావరణ పరిరక్షణ మన రక్షణ

## - యోగా గురువు రామకృష్ణ



**పెనుబల్లి జూన్ 5 ప్రభాతవార్త :** జూన్ 5వ తారీఖున ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా యోగా గురువు రామకృష్ణ పెనుబల్లి మండలంలోని పెనుబల్లి ఆయుష్ విభాగంలో ఉన్నటువంటి యోగా హాలు నందు, అక్కడికి వచ్చినటువంటి యోగసాధకులుచే మొక్కలు నాటించి, పర్యావరణం రక్షణ నేటి సమాజానికి ఎంత అవసరమో వారి మాటలలో తెలిపారు.. యోగా గురువు రామకృష్ణ మాట్లాడుతూ మానవాళికి లభించిన విలువైన సంపద పర్యావరణం.. దానిని భావితరాలకు భద్రంగా అందించాల్సిన బాధ్యత మన అందరిదీ... పర్యావరణాన్ని పరిరక్షి ంచినట్లయితే మనల్ని మనం రక్షించుకున్నట్లే అని ఆయన అన్నారు. ప్లాస్టిక్ వాడకం తగ్గించి, నీటిని పొదుపుగా వినియోగించుకుంటూ, అత్యధిక సంఖ్యలో మొక్కలు నాటి, మనందరం పర్యావరణం పరిరక్షణకై పాటుపడాలని యోగ గురువు రామకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ విభాగాధిపతి డాక్టర్ శ్రీనివాస్ నాయక్, యోగ ఉపాధ్యాయురాలు విజయలక్ష్మి ్మ, శ్రీనివాస్ రెడ్డి, కుటుంబరావు, శ్రీనివాసరావు, అహ్మద్, గోపాలకృష్ణ, రిటైర్డ్ టీచర్ బాబురావు, విశాల, సుజాత మరియు అనేకమంది యోగసాధకులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ దినోత్సవం నాడే ఘోరం

## - ప్రభుత్వం నాటిన చెట్లను నరికివేత..

## - అటవీ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసిన మాజీ సర్పంచ్ కుంజా నాగమణి

**ములకలపల్లి, జూన్ 5 ప్రభాతవార్త :** ప్రపంచ పర్యావరణ దినోత్సవం రోజునే పర్యావరణానికి విఘాతం కలిగించే ఘటన ములకలపల్లి మండలంలోని ముత్యాలంపాడు గ్రామంలో చోటుచేసుకుంది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నాటిన విలువైన చెట్లను కొందరు వ్యక్తులు నరికివేయడంతో స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్తుల కథనం ప్రకారం, చెట్లను నరికివేస్తున్న సమయంలో గ్రామ మాజీ సర్పంచ్ కుంజా నాగమణితో పాటు పలువురు స్థానికులు వారిని అడ్డుకునేందుకు ప్రయత్నించారు. చెట్లను నరకవద్దని పలుమార్లు హెచ్చరించినప్పటికీ, సంబంధిత వ్యక్తులు పట్టించుకోకుండా చెట్లను నరికివేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. పర్యావరణ పరిరక్షణకు అంకితమైన ప్రపంచ పర్యావరణ దినోత్సవం రోజునే ప్రభుత్వ చెట్లను ధ్వంసం చేయడం బాధాకరమని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. పచ్చదనాన్ని పెంపొందించాల్సిన సమయంలో ఇలాంటి చర్యలు సమాజానికి తప్పుడు సంకేతాలు



పంపుతున్నాయని వారు పేర్కొన్నారు. ఈ ఘటనపై మాజీ సర్పంచ్ కుంజా నాగమణి ములకలపల్లి అటవీశాఖ అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసి, పర్యావరణానికి నష్టం కలిగించిన వ్యక్తులపై అటవీ చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. ఈ ఘటనపై అటవీశాఖ అధికారులు విచారణ చేపట్టి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని, చెట్ల సంరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని స్థానికులు పిలుపునిచ్చారు.

## 6వ బెటాలియన్ చాతకొండలో మొక్కలు నాటిన అధికారులు...

**లక్ష్మీదేవిపల్లి, జూన్ 5 ప్రభాతవార్త:**
ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నేడు బెటాలియన్ ప్రాంగణంలో మొక్కల నాటే కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి కమాండెంట్ పి.సి.వి.రమణ ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కను నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అధికారులు, పోలీసు సిబ్బంది అందరూ కలిసి పలు రకాల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ... పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించేందుకు మొక్కల పెంపకం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రతి వ్యక్తి కనీసం బెటాలియన్ ఆవరణలో పది మొక్కలు నాటి వాటిని సంరక్షి స్తే భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన మరియు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించగలమని అన్నారు.మొక్కలు మనకు ప్రాణవాయువును అందించడంతో పాటు ప్రకృతి సమతుల్యతను



కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. బెటాలియన్ పరిసరాలను మరింత పచ్చదనంతో తీర్చిదిద్దేందుకు నిరంతరం మొక్కల పెంపక కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ కమాండెంట్ లు హెచ్.అబ్దుల్ రషీద్, కె .శంకర్, ఆర్. ఐ లు జె.లెనిన్ బాబు, సిహెచ్.వి.శ్రీనివాస రెడ్డి, జి.వి.రామారావు, ఆర్.ఎస్. ఐ లు, బెటాలియన్ పోలీసు సిబ్బంది అందరూ పాల్గొని పర్యావరణ పరిరక్షణకు మేము ప్రతి ఒక్కరం పాటుపడతాము అని ప్రతిజ్ఞ చేశారు.

## పేద, బడుగు, బలహీన వర్గాల పక్షాన నిలిచే ఏకైక పార్టీ సిపిఐ

**- రాబోయే రోజుల్లో ఎర్రజెండా నీడన మరింత ఉధృతంగా ప్రజా ఉద్యమాలు**

**- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**

**కొత్తగూడెం టౌన్, జూన్ 5 ప్రభాతవార్త:**
ఎమ్మెల్యే కూనంనేని ప్రగతి, సిపిఐ ప్రజాపోరాటాలకు ఆకర్షితులై పేద, బడుగు, బలహీన వర్గాలు భారీగా పార్టీలో చేరుతున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. చుంచుపల్లి మండలం అంబేద్కర్ గ్రామపంచాయతీ పరిధిలోని అంబేద్కర్ నగర్ గ్రామానికి చెందిన 15 కుటుంబాల వారు శుక్రవారం కొత్తగూడెంలోని సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్ జరిగిన కార్యక్రమంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా చేరిన వారికి ఆయన ఎర్ర కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో పేద ప్రజల ఆశాజ్యోతిగా సిపిఐ నిలిచిందని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే ఏకైక పార్టీ ఎర్రజెండానే



అని స్పష్టం చేశారు. పార్టీలో చేరిన కొత్త సభ్యులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి సేవలందిస్తూ పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ నగర్ గ్రామాభివృద్ధికి, అక్కడ దశాబ్దాలుగా వేధిస్తున్న సమస్యల శాశ్వత పరిష్కారానికి తాము పూర్తిగా కట్టుబడి ఉన్నామని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే కూనంనేని నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుపుతున్నారని, ప్రజల పక్షాన నిలబడి పోరాడే కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని వివరించారు. పార్టీలో చేరిన వారిలో పోతురాజు శ్రీను, మధు, ఎం. పుల్లయ్య, ఇనుగంటి రాజు, మహేష్, సారయ్య, భాస్కర్, పరిశుద్ధ ఉన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, నాయకులు నీడలా సుధాకర్, మన్నెం వెంకన్న, జగదంబ, మేఘనాథ్, శంకర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత...

**- ఏరియాలో హై డెన్సిటీ మిక్సడ్ ప్లాంటేషన్ కార్యక్రమం**

**రుద్రంపూర్, జూన్ 5 ప్రభాతవార్త:**
ప్రపంచ పర్యావరణ దినోత్సవం 2026 సందర్భంగా కొత్తగూడెం ఏరియా జీఎం కార్యాలయం నందు పర్యావరణ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ అటవీ శాఖ కొత్తగూడెం ఏరియాలోని వి.కె. కోల్ మైన్‌లో హై డెన్సిటీ మిక్స్‌డ్ ప్లాంటేషన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, సింగరేణి సంస్థ డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్ వి సూర్య నారాయణ, డైరెక్టర్ (పీ పీ) కె వెంకటేశ్వర్లు, కొత్తగూడెం డిఎఫ్ఓ జి.కిస్టాగౌడ్, అడ్వైజరీ ఫారెస్ట్రీ మోహన్ చంద్రా పర్గెన్, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలేమ్ రాజు విచ్చేసి వికేసిఎంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ... పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. వాతావరణ మార్పులు, పెరుగుతున్న కాలుష్యం వంటి సవాళ్లను ఎదుర్కోవడానికి విస్తృత స్థాయిలో మొక్కలు నాటడం అవసరమని తెలిపారు. నేడు నాటిన మొక్కలను సంరక్షి ంచడం ద్వారా భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించగలమని అన్నారు. సింగరేణి సంస్థ పర్యావరణ పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ప్రతి సంవత్సరం పెద్ద ఎత్తున



హరితహారం కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని, గనుల ప్రాంతాలను పచ్చదనంతో నింపేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నదని డైరెక్టర్ (పీపీ) కె. వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రతిఒక్కరు తమ భాద్యతగా భావించి పర్యావరణాన్ని పరిరక్షి ంచినప్పుడే మన భావి తరాల వారు క్షేమంగా ఉండగలరని దానికి అందరూ సహకరించాలని ఆయన కోరారు .కార్యక్రమంలో వివిధ రకాల స్థానిక మరియు పర్యావరణానికి అనుకూలమైన మొక్కలను నాటి, వాటి సంరక్షణకు అధికారులు, ఉద్యోగులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదులతో పాటుగా కొత్తగూడెం ఏరియా ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రెటరీ వి. మల్లికార్జున్ రావు, ఐ.ఎన్.టి.యు.సి ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, ఉన్నతాధికారులు, అటవీశాక విభాగం, వికేసిఎం ఉద్యోగులు పాల్గొన్నారు.

## రామచంద్ర కళాశాలకు రాష్ట్రస్థాయిలో గుర్తింపు

**– "ఉత్తమ పర్యావరణ పనితీరు అవార్డు" అందుకున్న అధ్యాపకులు**

**లక్ష్మీదేవిపల్లి, జూన్ 5 ప్రభాతవార్త:**
రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్)కు "ఉత్తమ పర్యావరణ పనితీరు అవార్డు" ప్రదానం చేసారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్య కార్యదర్శి రవి అధ్యక్షత వహించగా, తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కళాశాల నుండి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పోలారపు పద్మ, కోఆర్డినేటర్ రమేష్, కొండ సురేఖ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. కళాశాలలో అమలు చేసిన జూట్ బ్యాగుల వినియోగం, సీడ్ బాల్స్ తయారీ, నేచర్ క్యాంపులు, ఆర్గానిక్ ఫుడ్ అవగాహన కార్యక్రమాలు, ఈకో బజార్, బెస్ట్ అవుట్ ఆఫ్ వేస్ట్ పోటీలు, మట్టి వినాయక విగ్రహాల తయారీ, వర్షపు నీటి సంరక్షణ




గుంతలు, వెర్మీ కంపోస్ట్ యూనిట్లు, ఈవేస్ట్ మేనేజ్‌మెంట్, సోలార్ స్ట్రీట్ లైట్లు,"ఏక్ పేడ్ మా కే నామ్" కార్యక్రమం, పర్యావరణ ర్యాలీలు, పోస్టర్ ప్రెజెంటేషన్లు, వ్యాసరచన మరియు క్విజ్ పోటీలు వంటి వినూత్న కార్యక్రమాలను గుర్తించి ఈ అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు మరియు సిబ్బంది ఆనందం వ్యక్తం చేశారు. పర్యావరణ పరిరక్షణ, హరితాభివృద్ధి మరియు సుస్థిర జీవన విధానాల ప్రోత్సాహంలో కళాశాల మరింత కృషి చేస్తుందని తెలిపారు. ఈ అవార్డు కళాశాల సాధించిన పర్యావరణ విజయాలకు గుర్తింపుగా నిలిచిందని ప్రిన్సిపాల్ తెలిపారు.




## పర్యావరణాన్ని కాపాడటం మనందరి బాధ్యత

**చుంచుపల్లి, జూన్ 5 ప్రభాతవార్త:**



మండల పరిధిలోని బాబుక్యాంప్ గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ నునావత్ కుమారి అధ్యక్షతన ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక గ్రామసభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్లాస్టిక్ రహిత దేశంగా, పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరు బాధ్యతగా ఉండాలని ఆమె కోరుతూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నీరజ, హౌసింగ్ ఏఈ, ఉప సర్పంచ్ పొలమూరి శ్రీనివాస్ పంచాయితీ కార్యదర్శి, వివిధ వార్డ్ మెంబర్స్, స్థానికులు పాల్గొన్నారు.

## పారా లీగల్ వాలంటీర్లుగా పనిచేసేందుకు దరఖాస్తుల ఆహ్వానం...

**కొత్తగూడెం లీగల్, జూన్ 5 ప్రభాతవార్త:** ప్రజలకు న్యాయపరమైన సలహాలతో పాటు వారికి తగు న్యాయం చేయాలి అనే ఆలోచన ఉన్న ఔత్సాహికులు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రేమలత, కార్యదర్శి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఎం. రాజేందర్ తెలిపారు. టీచర్స్, రిటైర్డ్ టీచర్స్, రిటైర్డ్ గవర్నమెంట్ సర్వెంట్స్, సీనియర్ సిటిజన్స్, ఎమ్మెస్ డబ్ల్యు స్టూడెంట్స్, అంగన్వాడి వర్కర్స్, డాక్టర్స్/ ఫిజీషియన్స్, లా స్టూడెంట్స్, సేవా దృక్పథం కలిగిన ఎన్జీవోస్, మైత్రి సంఘం సభ్యులు, డ్వాక్రా మహిళలు తదితరులు పారా లీగల్ వాలంటీర్లుగా పనిచేయుటకు సిద్ధంగా ఉన్నవారు ఈనెల 11వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు తమ సంస్థకు దరఖాస్తు చేసుకోవాలని, ఆసక్తి ఉన్నవారు తమ బయోడేటా, గుర్తింపు కార్డు, రెండు స్టాంపు సైజు ఫోటోలు, సంబంధిత పత్రాలను జిల్లా పోక్సో కోర్ట్ కాంప్లెక్స్, గ్రౌండ్ ఫ్లోర్ ఆవరణలో ఉన్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు అందజేయాలని తెలిపారు. పారా లీగల్ వాలంటీర్ల కనీస విద్యార్హత పదవ తరగతి గా పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకున్న దానిలో నుంచి వారికి శిక్షణ తరగతులు నిర్వహించిన అనంతరం అందులో 50 మందిని పారా లీగల్ వాలంటరీగా నియమిస్తారని తెలిపారు.

## బానిసత్వంతో బతకాల్సిన అవసరం లేదు

**– కామ్రేడ్ మడమీ భూద్ర సంతాప సభలో ఎన్డీ నేత గౌని పిలుపు**

**లక్ష్మీదేవిపల్లి, జూన్ 5 ప్రభాతవార్త:** మనం బానిసత్వంతో బతకాల్సిన అవసరం లేదని అమరుల పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ లక్ష్మీదేవి పల్లి మండల నాయకులు కామ్రేడ్ మడమీ భూద్ర ఐదవ సంతాప సభ కామ్రేడ్ రామ్మూర్తి అధ్యక్షతన మైలారం ఆదివాసి గుంపులో జరిగింది. ఈ సంతాప సభలో కామ్రేడ్ గౌని నాగేశ్వరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ... కామ్రేడ్ బుద్ర అతి చిన్న వయసులోనే పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితుడై ఆదివాసుల కోసం అనేక పోరాటాలు నిర్వహించాడని పివై ఎల్ యువజన సంఘం నుండి డిప్యూటీ దళ కమాండర్ వరకు ఎదిగినాడని వారన్నారు.పోడు భూముల సమస్యపై ఆదివాసీల హక్కులకై అనేక పోరాటాలు నిర్వహించారని చదువు రాకపోయినా పార్టీ నేర్పిన చదువుతూ ప్రజలను ప్రజల సమస్యలను చదివాడని రాజకీయ చైతన్యం ఏర్పరచుకొని ప్రజా వ్యతిరేక కార్యక్రమాలపై పోరాడని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు సంధ్య, మండల నాయకులు హిడమ, మంగ్య, పండు, గంగరాజు, శంకర్, గుమ్మడి మారన్న, కల్తీ సారయ్య, నర్సయ్య, రాధా, రామాక్క, బీమా తదితరులు పాల్గొన్నారు.



## కమ్యూనిస్టుల పురోగమనమే సమాజానికి రక్ష

### - అవకాశవాదులకు తెలంగాణలో స్థానం లేదు

### - సిపిఐ జనరల్ బాడీ సమావేశంలో కూనంనేని




**బోనకల్, ప్రభాతవార్త :** మారుతున్న సామాజిక, రాజకీయ, ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో సమాజానికి కమ్యూనిస్టులే రక్ష అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. భారతదేశం ఒక సంక్లిష్ట స్థితిని ఎదుర్కొంటుందని కార్పొరేట్ల వద్ద సంపద పోగుపడుతుందని హక్కులు హరించబడుతున్నాయని ఆయన తెలిపారు. భారత కమ్యూనిస్టు పార్టీ బోనకల్ మండల జనరల్ బాడీ సమావేశం శుక్రవారం బ్రాహ్మణపల్లి గ్రామంలో జరిగింది. గ్రామ ఉప సర్పంచ్ ఏలూరి రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ భారతదేశంలో కమ్యూనిస్టుల పురోగమనం తథ్యమన్నారు. మోడీ అవకాశవాద కార్పొరేట్ అనుకూల పాలన సాగిస్తున్నారని కూనంనేని తెలిపారు. మోడీ, అమిత్ షా లేదా ఇతర బిజెపి నాయకులు కాంగ్రెస్ కంటే కమ్యూనిస్టుల పైనే ఎక్కువగా దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన తెలిపారు. మత ఉన్మాదాన్ని రెచ్చగొట్టడం ద్వారా బిజెపి రాజకీయ లబ్ధి పొందుతుంది తప్ప బిజెపి పాలన పట్ల ప్రజల్లో సానుకూలత లేదన్నారు. ఏ ఒక్క హామీని మోడీ ప్రభుత్వం 12 ఏళ్ల కాలంలో నిలబెట్టుకోలేదన్నారు. నల్ల ధనం రప్పించడం, రెండు కోట్ల ఉద్యోగాలు, పేదల ఖాతాల్లో నగదు జమ ఇలా ఏ వాగ్దానాన్ని నిలబెట్టుకోక పోగా వ్యవసాయ, పారిశ్రామిక రంగాల పట్ల వివక్షాపూరిత ధోరణి అవలంబిస్తుందని కూనంనేని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలు కోసం సిపిఐ పోరాడుతుందన్నారు. రైతు రుణమాఫీ, మహిళలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అవకాశవాద రాజకీయాలకు తావులేదని ప్రాంతీయ విభేదాలను రెచ్చగొట్టడం ద్వారా లబ్ధి పొందాలనుకునే వారికి సిపిఐ తగు రీతిలో సమాధానం చెబుతుందని కూనంనేని హెచ్చరించారు. పవన్ కళ్యాణ్ కాదు కదా వాడి జేజమ్మ సైతం కమ్యూనిస్టులను అంతం చేయలేరని కూనంనేని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడతామని, స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ బలానికి అనుగుణంగా పోటీ చేయాలని ఆయన సూచించారు. చారిత్రిక నేపథ్యం కలిగిన గ్రామాలైన బ్రాహ్మణపల్లి, కలకోట, రావల్లి, రాయన్నపేట, మోటమర్రి తదితర గ్రామాల్లో సిపిఐకి ప్రాతినిధ్యం ఉండేలా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. సమావేశానికి ముందు సిపిఐ పతాకాన్ని తెలంగాణ సాయుధ పోరాట యోధుడు పారుపల్లి రాఘవయ్య ఆవిష్కరించారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు గాంధీ, ఎన్ఎఫ్ఐడబ్ల్యు అధ్యక్షురాలు బత్తినేని నీరజ, మండల కార్యదర్శి యంగల ఆనందరావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు తుము రోషన్ కుమార్, జక్కుల రామారావు, మండల నాయకులు పారుపల్లి నర్సింహారావు, నాగేశ్వరరావు, వంగల నర్సింహ, కొంగర కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటికలో తాత్కాలిక సౌకర్యాలు ఏర్పాటు చేయాలి

### - కమిషనర్‌కు బిఆర్ఎస్ నాయకుల వినతి



**మధిర జూన్ 5 ప్రభాతవార్త:** మధిర పట్టణంలోని హిందూ స్మశాన వాటికలో సమాధుల ఏర్పాటుకు తాత్కాలిక సౌకర్యాలను కల్పించాలని కోరుతూ బిఆర్ఎస్ నాయకులు శుక్రవారం మున్సిపల్ కమిషనర్ సామ్యూల్ పాల్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఆ పార్టీ ముఖ్య నాయకులు బిక్కి కృష్ణప్రసాద్, మొండితోక జయకర్ కనుమూరు వెంకటేశ్వరరావు కౌన్సిలర్ వైవి అప్పారావు లతో కూడిన నాయకుల బృందం కమిషనర్ను కలిసి స్మశాన వాటిక సమస్యలపై వివరించారు. స్మశాన వాటిఅభివృద్ధి పేరుతో శివాలయం వద్ద గత 100 సంవత్సరాల నుండి ఉన్నటువంటి స్మశాన వాటిక నందు తాత్కాలిక ఏర్పాట్లు చేయకుండా చనిపోయిన కుటుంబ సభ్యులను మనోవేద కు గురి చేస్తున్నారని ప్రధానంగా మున్సిపల్ పాలకవర్గం హిందూ సంప్రదాయాలను పరిగణలోకి తీసుకోకుండా అనుకూలమైన వారితో అఖిలపక్ష సమావేశాలను ఏర్పాటు చేసుకొని తీర్మానాలు చేశారని సందర్భంగా నాయకులు అధికార పార్టీ నాయకుల పై విమర్శలు చేశారు. అభివృద్ధి పేరుతో తాత్కాలిక సౌకర్యాలు కల్పించకుండా చనిపోయిన వారి పార్థివ దేహాలను దహనం చేసుకునే తాత్కాలిక ఏర్పాటు చేయకుండా ముందస్తు ప్రణాళిక లేకుండా దహన ప్రాంతం యొక్క కట్టడములను అడ్డగోలుగా తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. స్మశాన వాటిక నందు తాత్కాలికంగా దహనసంస్కారాలు చేసుకోవడానికి సౌకర్యాలు కల్పించాలని వారు కోరారు. తమతమ సాంప్రదాయాల కు అనుగుణంగా చనిపోయిన వారిని సమాధి చేస్తారు ప్రస్తుతం ఉన్న సమాధులను తొలగించి ఎక్కడ దూరంగా ఉన్న ప్రదేశానికి వెళ్ళమని చెప్పటం సరైన విధానం కాదని, ప్రస్తుతం స్మశాన వాటిక స్థలంలోనే ఒక పక్కకు సమాధులకు స్థలాన్ని కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ప్రజల సాంప్రదాయాలతో వారిమనోభావాలతో ఆడుకోవద్దని పై సౌకర్యాలు కల్పించాలని కమిషనర్ను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కౌన్సిలర్ వైవి అప్పారావు అరిగె శ్రీనివాసరావు వంకాయలపాటి నాగేశ్వరరావు రాఘవరావు, బోనగిరి నారాయణరావు చారుగుండ్ల నరసింహమూర్తి కోనజగదీష్ మిరియాల సీతారామయ్య పరిష శ్రీనివాసరావు అబ్దుల్కరేషి తదితరులు పాల్గొన్నారు.

## రహదారులకు రూ. 33.50 కోట్లు మంజూరు

### - డిప్యూటీ సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ శ్రేణులు



**మధిర జూన్ 5 ప్రభాతవార్త :** గ్రామీణ లింక్ రోడ్ల నిర్మాణానికి రూ.33.50 కోట్లు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క శుక్రవారం మంజూరు చేశారు. ఈ మేరకు స్థానిక క్యాంపు కార్యాలయంలో నిధుల విడుదలకు సంబంధించిన జీవో కాపీలను మండల పట్టణ అధ్యక్షులు పారుపల్లి విజయకుమార్ తలుపు వెంకటేశ్వర్లు చైర్పర్సన్ సామినేని సుజాత తదితరులు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధిర మండల పరిధిలోని ఇల్లందులపాడు నుండి మహాదేవపురం వరకు రహదారి(బిటీ) నిర్మాణం పనులకు గాను రూ.30కోట్లు, అలాగే మార్టూరు పేట మాటూరుపేట గ్రామం నుండి సైదెలిపురం వరకు రహదారి విస్తరణ అభివృద్ధి పనులకు గాను రూ.3.50 కోట్ల రూపాయలను మంజూరు చేయడం జరిగిందని వారు తెలిపారు. మధిర పట్టణం తో పాటు నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలలోని గ్రామీణ ప్రాంతాల అంతర్గత రహదారుల విస్తరణ అభివృద్ధి ద్వారా ఈ ప్రాంతం లో వ్యవసాయ ఉత్పత్తుల క్రయవిక్రయాలకు మెరుగైన రహదారుల నిర్మాణం వలన విద్య వైద్య రవాణా సౌకర్యాలు మెరుగుపరచడంతోపాటు రాష్ట్రీయ జాతీయ రహదారులకు అనుసంధానం చేస్తూ కొనసాగుతున్న రహదారుల విస్తరణ పనుల వలన నియోజకవర్గ ప్రజానీకానికి మేలు జరగనున్నదని వారు పేర్కొన్నారు. అన్ని రంగాలలో మౌలిక సదుపాయాల కల్పనకు డిప్యూటీ సీఎం ప్రణాళికాయుక్తంగా చేస్తున్న నిధులు విడుదల తో అన్ని వర్గాల ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు కర్నాటి రామారావు తూమాటి నవీన్ రెడ్డి సంపసాల రామకృష్ణ బాణావత్ రమణ నాయక్ సామినేని రామనాథం చావా సత్యం సూర్యదేవర కోటేశ్వరరావు బోడెపుడి గోపి చావా శివాజీ వాసిరెడ్డి నాగేశ్వరరావు సూర్యదేవర శ్రీనివాసరావు కోట డేవిడ్ తాళ్లూరి రాధా కుమార్ నెల్లూరు రవి చావలి రామరాజు ఆదూరి శ్రీను పాల్గొన్నారు.

## ఉచిత కుటుంబ సలహా కేంద్రం ప్రారంభం

**బోనకల్, ప్రభాతవార్త :.** మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఉచిత కుటుంబ సలహా కేంద్రాన్ని శుక్రవారం తాసిల్దార్ సుధాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ కలహాల కు సంబంధించి ఈ కేంద్రంలో కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కౌన్సిలింగ్ కేంద్రం ఐసిడిఎస్, మండల అభివృద్ధి శాఖ, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని తెలిపారు. వారానికి మూడు రోజులపాటు కౌన్సిలింగ్ నిర్వహణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు కేంద్రం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమాదేవి. సర్పంచ్ బానోతు జ్యోతి ఉప సర్పంచ్ బానోతు కొండ ఏపిఎం కొట్టె వెంకటేశ్వర్లు మహిళా సమైక్య సభ్యులు పాల్గొన్నారు.




## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

### - జడ్జి నిస్కా పాత్రుడు

**మధిర జూన్ 5 ప్రభాతవార్త :**



పర్యావరణ పరిరక్షణ సమాజంలోని ప్రతి ఒక్క పౌరుని బాధ్యత అని మధిర అదనపు సివిల్ జడ్జి నిష్కా పాత్రుడు అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం కోర్టు ఆవరణలో కోర్టు సిబ్బంది న్యాయవాదులు అటవీశాఖ సిబ్బంది అధికారుల సమక్షంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పర్యావరణాన్ని రక్షి ంచడం మన అందరి కర్తవ్యమని తెలిపారు. పెరుగుతున్న కాలుష్యం, అడవుల నాశనం, వాతావరణ మార్పులు వంటి సమస్యలు భవిష్యత్ తరాలకు పెద్ద ప్రమాదంగా మారుతున్నాయని ఉన్నారు. ప్రతి వ్యక్తి కనీసం ఒక మొక్కను నాటి దాన్ని సంరక్షి స్తేనే పచ్చదనం పెరిగి ఆరోగ్యకరమైన జీవనానికి దోహదపడుతుందని జడ్జి సూచించారు. కోర్టు ప్రాంగణంలో మొక్కలు నాటడం ద్వారా పచ్చదనం పెంపొందించడమే కాకుండా పర్యావరణంపై చైతన్యం కలిగించడమే ఈ కార్యక్రమ లక్ష ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు చావలి రామరాజు, సీనియర్ న్యాయవాదులు వాసంశెట్టి కోటేశ్వరరావు, దిరిశల జగన్ మోహనరావు, కోర్టు సిబ్బంది, న్యాయవాదులు మరియు స్థానికులు పాల్గొని మొక్కలు నాటారు.

## కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా బొగ్గుల శ్రీనివాసరెడ్డి ప్రమాణ స్వీకారం

**ఎర్రుపాలెం, జూన్ 5, ప్రభాతవార్త:**



డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ చేతుల మీదుగా బొగ్గుల శ్రీనివాసరెడ్డికి కాంగ్రెస్ మండల అధ్యక్ష పదవి నియామక పత్రం శుక్రవారం అందజేశారు. అనంతరం ఆయన మండల అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మాజీ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షుడు బొందయ్య, ఏఎంసి బండారు నరసింహారావులు మాట్లాడుతూ....కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను గ్రామ గ్రామానికి తీసుకెళ్లడంలో మండల అధ్యక్షుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి పార్టీపై మరింత విశ్వాసం పెంచేలా పనిచేయాలని సూచించారు. మండల అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన బొగ్గుల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు, జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ నాయకత్వం తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అంకితభావంతో పనిచేస్తానన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత : జిల్లా కలెక్టర్ అంకిత్

**కొత్తగూడెం, జూన్ 5 ప్రభాతవార్త:** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని అటవీ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం చుంచుపల్లి మండలం రుద్రంపూర్ వి. కే. సి. ఏం ప్రాంతంలో మొక్కల నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్ ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు మొక్కల పెంపకం అత్యంత అవసరమని అన్నారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని సూచించారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలంటే పచ్చదనాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటి సంరక్షణపై కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, జిల్లా అటవీ అధికారి కృష్ణ గౌడ్ తదితరులు కలెక్టర్‌తో కలిసి మొక్కలు నాటారు.



పర్యావరణ పరిరక్షణకు అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## పరిశ్రమల అభివృద్ధికి మార్గదర్శకులుగా వ్యవహరించాలి..

### - అధికారులకు సూచనలు చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్




**కొత్తగూడెం, జూన్ 5 ప్రభాతవార్త:** జిల్లాలో పరిశ్రమల అభివృద్ధి, పెట్టుబడుల ప్రోత్సాహం, ఉపాధి అవకాశాల పెంపు లక్ష్యంగా జిల్లా పరిశ్రమల ప్రమోషన్ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ అంకిత్ శుక్రవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించారు. జిల్లాలో పరిశ్రమల స్థాపన, ప్రభుత్వ ప్రోత్సాహక పథకాల అమలు, ఉపాధి కల్పన కార్యక్రమాల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ... జిల్లాలో పరిశ్రమల అభివృద్ధికి అధికారులు మార్గదర్శకులుగా వ్యవహరించాలని సూచించారు. యువ పారిశ్రామికవేత్తలకు అవసరమైన సలహాలు, సహాయ సహకారాలు అందించి కొత్త పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహం కల్పించాలని అన్నారు. పరిశ్రమల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడంతో పాటు ప్రభుత్వ సబ్సిడీలు, ప్రోత్సాహక పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాల అభివృద్ధి కోసం ఐటీసీ, పాలిటెక్నిక్ మరియు ఇతర సాంకేతిక విద్యా కోర్సులపై విద్యార్థులకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో నూతన కోర్సుల వివరాలతో కూడిన కరపత్రాలను అందుబాటులో ఉంచి విద్యార్థులను ప్రోత్సహించాలని అన్నారు. సమావేశంలో భాగంగా టీజీఐపాస్ (టీజీ పాస్) ద్వారా పరిశ్రమల స్థాపనకు అందిన దరఖాస్తులపై సమీక్ష నిర్వహించారు. మొత్తం 50 దరఖాస్తులు అందగా, వాటిలో 39 పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేసినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఒక దరఖాస్తు తిరస్కరించగా, మిగిలిన దరఖాస్తులు వివిధ దశల్లో పరిశీలనలో ఉన్నట్లు తెలిపారు. పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తల సేవా రంగ సంస్థలకు పెట్టుబడి రాయితీ పథకం అమలు, దరఖాస్తుల స్థితిగతులపై కూడా చర్చించారు. క్లస్టర్ అభివృద్ధి, స్థానిక వనరుల ఆధారిత పరిశ్రమల స్థాపనకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు. జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉద్యోగ మేళాల పురోగతిపై కూడా సమీక్ష నిర్వహించారు. యువతకు మరింత ఉపాధి అవకాశాలు కల్పించేలా ఉద్యోగ మేళాలను విస్తృతంగా నిర్వహించాలని ఆదేశించారు. పరిశ్రమల సంఖ్యను పెంచి జిల్లాను పారిశ్రామికంగా మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ అంకిత్ పిలుపునిచ్చారు. సమావేశంలో డేవిడ్ రాజు ఏపీఓ జనరల్, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ మధుసూదన్ రెడ్డి, ఎల్ డి ఎం రామిరెడ్డి, మెప్మా పీడీ రాజేష్, జిల్లా క్రీడా శాఖ అధికారి పరంధామ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కోర్టు డ్యూటీ అధికారుల పాత్ర కీలకం...

### - బాధితులకు న్యాయం జరిగేలా సమగ్రంగా కేసులను పర్యవేక్షించాలి

### - సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు




**కొత్తగూడెం క్రైమ్, జూన్ 5 ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న స్టేషన్ హౌస్ ఆఫీసర్లు, కోర్టు డ్యూటీ అధికారులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... కోర్టు డ్యూటీ అధికారులకు కేసుల పట్ల పూర్తి అవగాహన స్టేషన్ హౌస్ ఆఫీసర్లు కల్పించాలని సూచనలు చేశారు. బాధితులకు న్యాయం జరిగే విధంగా సమగ్రంగా కేసులను పర్యవేక్షించాలని ఆదేశాలను జారీ చేశారు. సమ్మన్స్, వారెంట్ల జారీలో జాప్యం లేకుండా సకాలంలో సాక్షులకు, నిందితులకు అందజేయాలని సూచించారు. కోర్టులో విచారణ నడిచే సమయంలో సాక్షులు తప్పనిసరిగా హాజరయ్యేలా చూసుకోవాలని, సాక్షులకు కేసు వివరాల పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. కేసులకు సంబంధించిన సీజ్ చేసిన ప్రాపర్టీని ఎప్పటికప్పుడు కోర్టులో హాజరు పరచాలి అని సూచనలు చేశారు. కేసుల పురోగతిని ఎప్పటికప్పుడు తమ అధికారులకు తెలియజేస్తూ బాధ్యతాయుతంగా పని చేయాలని సూచించారు. న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ, నేరస్తులకు శిక్ష పడే విధంగా కేసుల పరిష్కారంలో కృషి చేస్తూ బాధితులకు న్యాయం చేకూర్చడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు, కోర్టు లైజనింగ్ ఆఫీసర్, కోర్టు డ్యూటీ అధికారులు పాల్గొన్నారు.

## జేబీసీసీఐ కమిటీని తక్షణమే ఏర్పాటు చేయాలి

### - బీఎంఎస్ జాతీయ నాయకులు కొత్తకాపు లక్ష్మారెడ్డి



**కొత్తగూడెం, జూన్ 5 ప్రభాతవార్త:** కోల్ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో శుక్రవారం కోల్‌కతాలో నిర్వహించిన అపెక్స్ జాయింట్ కన్సల్టేటివ్ కమిటీ సమావేశంలో భారతీయ మజ్దూర్ సంఘ్ బీఎంఎస్ జాతీయ నాయకుడు కొత్తకాపు లక్ష్మారెడ్డి పాల్గొని పలు కీలక కార్మిక అంశాలను యాజమాన్యం దృష్టికి బలంగా తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు కొత్త లేబర్ కోడ్స్ అమలు విషయంలో కోల్ ఇండియా యాజమాన్యం ప్రదర్శిస్తున్న అత్యవసర ధోరణిని ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. కార్మికుల హక్కులు, సంక్షేమం, ఉద్యోగ భద్రతకు సంబంధించిన అంశాలపై పూర్తి స్థాయి చర్చలు, సంప్రదింపులు జరగకుండానే లేబర్ కోడ్స్‌ను తొందరపాటుగా అమలు చేయడం సమంజసం కాదని స్పష్టం చేశారు. ఈ అంశంపై సమావేశంలో పాల్గొన్న మిగతా మూడు జాతీయ కార్మిక సంఘాల ప్రతినిధులు కూడా ఏకగ్రీవంగా తమ మద్దతును ప్రకటించి, ఒకే స్వరంతో యాజమాన్యం వైఖరిని వ్యతిరేకించారు. అదేవిధంగా, దేశంలోని ఇతర ప్రభుత్వ రంగ సంస్థలు లేబర్ కోడ్స్ అమలులో ఇంత తొందరపడటం లేదని, కోల్ ఇండియా కూడా కార్మిక సంఘాలతో విస్తృత స్థాయి చర్చలు జరిపిన తరువాత మాత్రమే తదుపరి చర్యలు చేపట్టాలని సూచించారు. కార్మికుల వేతన సవరణ (వేజ్ రివిజన్) ప్రక్రియ ఆలస్యం కాకుండా ఉండేందుకు, ముందుగా జాయింట్ బైపార్టైట్ కమిటీ ఫర్ కోల్ ఇండస్ట్రీ ను తక్షణమే ఏర్పాటు చేయాలని యాజమాన్యాన్ని బలంగా కోరారు. జేబీసీసీఐ ఏర్పాటు ద్వారానే తదుపరి వేతన ఒప్పంద చర్చలు వేగవంతమై, కార్మికులకు న్యాయం జరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. సమావేశంలో లేబర్ కోడ్స్‌కు సంబంధించిన వివిధ అంశాలపై యాజమాన్యం, అపెక్స్ జేసీసీ సభ్యుల మధ్య సుదీర్ఘ చర్చలు జరిగాయని, ఈ విషయమై భవిష్యత్తులో కూడా చర్చలు కొనసాగనున్నట్లు తెలియజేయబడింది. కార్మికుల హక్కులు, సంక్షేమం మరియు పరిశ్రమ అభివృద్ధి పరస్పర సహకారంతోనే సాధ్యమని, కార్మికుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని యాజమాన్యం నిర్ణయాలు తీసుకోవాలని బీఎంఎస్ పక్షాన కొత్తకాపు లక్ష్మారెడ్డి విజ్ఞప్తి చేశారు.

## ధరల పెరుగుదలపై రాజీలేని పోరాటం చేద్దాం

### - ప్రజా వ్యతిరేక విధానాలపై గళమెత్తుదాం

### - జూన్ 10 కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయండి

### - సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా

**కొత్తగూడెం, జూన్ 5 ప్రభాతవార్త:** నిత్యావసర సరుకుల ధరల పెరుగుదలపై రాజీలేని పోరాటం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పిలుపునిచ్చారు. చుంచుపల్లి మండల విస్తృత కౌన్సిల్ సమావేశం శుక్రవారం బాబుక్యాంపు కార్యాలయం ఖిరజబ్ అలీ భవన్‌ఖిలో జరిగింది. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేశారు. నిత్యావసరాల ధరల భారంతో సామాన్య ప్రజలు బ్రతికే పరిస్థితి లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై జూన్ 10న జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట జరిగే ధర్నాను భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. పార్టీ విస్తరణకు, స్థానిక ప్రజా సమస్యల పరిష్కారానికి నాయకులు, కార్యకర్తలు నిరంతరం కృషి చేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి, జి వీరాస్వామి, జిల్లా సమితి సభ్యులు వంగ వెంకట్, పొలమూరి శ్రీనివాస్, రాంచందర్, తోట రాజు తదితరులు పాల్గొన్నారు.



## పర్యావరణ పరిరక్షణే భావితరాల భద్రత

### - జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. ప్రేమలత



**కొత్తగూడెం లీగల్, జూన్ 5 ప్రభాతవార్త:** జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు ప్రాంగణంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. ప్రేమలత మొక్కను నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని, ప్రకృతిని కాపాడడం ద్వారా భావితరాలకు సురక్షితమైన భవిష్యత్తును అందించవచ్చని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించే బాధ్యతను స్వీకరించాలని పిలుపునిచ్చారు. అనంతరం న్యాయమూర్తి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. జిల్లా కోర్టు ప్రాంగణం నుండి పోస్ట్ ఆఫీస్ సెంటర్ వరకు పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పాల్గొన్నవారు పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన నినాదాలతో ప్రజలను చైతన్యపరిచారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీసు శాఖ అధికారులు, అటవీ శాఖ అధికారులు, ఎన్జీవోలు, పారలీగల్ వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన జర్నలిస్టులు అందరికీ అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలి

**- టీజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ**

**- ఇంచార్జ్ డిపిఆర్ఓకు జర్నలిస్టుల బృందం వినతి**

**ఖమ్మం జూన్ 5, ప్రభాతవార్త:** ఖమ్మం జిల్లాలో అర్హులైన



జర్నలిస్టులందరికీ తక్షణమే అక్రిడేషన్ కార్డులు అందివ్వాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టి జె ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని కోరుతూ శుక్రవారం కలెక్టరేట్లోని డి పి ఆర్ ఓ కార్యాలయంలో ఇన్చార్జి డి పి ఆర్ ఓ ఆయుబ్ ఖాన్ ను టి యు డబ్ల్యు జే ( టి జె ఎఫ్) జర్నలిస్టుల బృందం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టి యు డబ్ల్యు జె ( టి జె ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లు మాట్లాడుతూ... గత అనేక సంవత్సరాలుగా జర్నలిజం రంగాన్ని నమ్ముకుని వర్కింగ్ జర్నలిస్టులుగా పనిచేస్తున్నారని, ప్రధానంగా చిన్న, మధ్య తరగతి పత్రికలకు సంబంధించిన జర్నలిస్టులకు ప్రధాన పత్రికలో పనిచేస్తున్న జర్నలిస్టులతో పాటుగా అందరికీ ఒకేసారి అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని కోరారు. తప్పుదు



ఫిర్యాదులు చేసే వారి పట్ల అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చిన్న, మధ్య తరగతి, డెస్క్, ఎలక్ట్రానిక్ మీడియా, కేబుల్, శాటిలైట్ వివిధ విభాగాలలో పనిచేస్తున్న అర్హత కలిగిన జర్నలిస్టుల అందరికీ అక్రిడేషన్ కార్డులు సకాలంలో ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అక్రిడేషన్ కమిటీ మెజార్టీ సభ్యుల తీర్మానం మేరకు తక్షణమే అక్రిడేషన్ కార్డులు ఒకేసారి విడుదల చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వనం నాగయ్య, నగర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు యాలమందల జగదీష్, నగర ప్రధాన కార్యదర్శి అమరవు కోటేశ్వరరావు, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కోశాధికారి బిక్కి గోపి ఉపాధ్యక్షులు, ముత్యాల కోటేశ్వరరావు, పానకాలరావు, రేపాక యాదగిరి, పులి శ్రీను, ప్రభాకర్ రెడ్డి, వర్కింగ్ సెక్రెటరీ ఎస్. వెంకటేశ్వర రెడ్డి, సహాయ మూల జీవన్ రెడ్డి, మురళి, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, అప్పారావు, ఉల్లోజు రమేష్, నల్లమోతు శ్రీనివాస్, సంతోష్, యాదగిరి, నాగేశ్వర్ ,రవీందర్, పెంటి వెంకటేశ్వర్లు, ఉత్కంఠం శ్రీనివాస్ , పాశం వెంకటేశ్వర్లు, కళ్యాణ్ , సాయి, లింగయ్య, గౌరీ శంకర్ ,రాంబాబు, శ్రీనివాస్, సీతారాములు, సంజీవరెడ్డి, నరసయ్య, రామ్ ఎస్ వి రెడ్డి, రవి, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




## సీనియర్ జర్నలిస్ట్ కూరాకుల గోపికి డబ్ల్యూజేఐ, టీజేఏ నేతల నివాళి

**ఖమ్మం టౌన్,ప్రభాతవార్త:**



ఇటీవల మృతి చెందిన సీనియర్ జర్నలిస్ట్, జనంసాక్షి దిన పత్రిక ఖమ్మం జిల్లా బ్యూరో ఇంచార్జి కూరకుల గోపికి వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ), తెలంగాణ జర్నలిస్ట్స్ అసోసియేషన్ (టీజేఏ)నేతలు ఘనంగా నివాళులర్పించారు. శుక్రవారం రఘునాథ పాలెం మండలంలోని గోపి స్వగ్రామం పాపట పల్లి వెళ్ళిన డబ్ల్యూజేఐ రాష్ట్ర కార్యదర్శి నారా సుబ్రమణ్యేశ్వర రావు, (ఎన్.ఎస్.రావు) ఖమ్మం జిల్లా కన్వీనర్ గంటెల ఆనంద్, టీజేఏ జిల్లా అధ్యక్షులు నాగ స్వామి, డబ్ల్యూజేఐ ఖమ్మం అసెంబ్లీ నియోజక వర్గ కన్వీనర్ కె. కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా నాయకులు కట్టేకోల చిన నరసయ్య, మోడెపల్లి కిరణ్, గోగుల నారాయణ రావు, జాబిశెట్టి కుటుంబ రావు, ఏనిగండ్ల శ్రీనివాస రావు, బొద్దుపల్లి రవీందర్, గోపి మిత్రుడు పసుపులేటి ఉపేందర్ తదితరులు ఆయన చిత్ర పటానికి పూలు వేసి నివాళులర్పించారు. గోపి ఆత్మకు శాంతి కలగాలని కోరుకున్నారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ల నేతలు గోపీతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఆయన అకాల మరణం జర్నలిస్టు సమాజానికి తీరని లోటని పేర్కొన్నారు.

# జర్నలిస్టు పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలి

**- జిల్లా విద్యాశాఖ అధికారులకు టీజేఎఫ్ జర్నలిస్టుల బృందం వినతి**

**ఖమ్మం విద్యా విభాగం జూన్ 5, ప్రభాతవార్త:** ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న జర్నలిస్టు పిల్లలకు ప్రవేట్ విద్యాసంస్థలలో 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లు డి ఈ ఓ, డిఐఈ ఓ జిల్లా విద్యాశాఖ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఖమ్మం జిల్లాలో పనిచేస్తున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, డిజిటల్, వెబ్, కేబుల్, డెస్క్, ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్ ల తో పాటు వివిధ విభాగాలలో వర్కింగ్ జర్నలిస్టులుగా పనిచేస్తున్న జర్నలిస్టు పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని కోరుతూ



శుక్రవారం జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైన్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కార్యాలయం సూపరిటెంట్ నాగజ్యోతి లకు వారి కార్యాలయాలలో శుక్రవారం వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా టి యు డబ్ల్యు జె (టిజెఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి మాట్లాడుతూ... ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడే జర్నలిస్టులు ఇటు ప్రభుత్వానికి అటు ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులు నిత్యం సమాజ శ్రేయస్సు కోసం పరితపిస్తూ ఉంటారని, వారి పిల్లలకు ప్రవేట్, ఎయిడెడ్, పాఠశాలలు కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న జర్నలిస్టు పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని డిమాండ్ చేశారు. గత అనేక సంవత్సరాలుగా జర్నలిస్టు పిల్లలకు ఈ అవకాశాన్ని కల్పిస్తూ సర్క్యులర్ జారి చేసే వారిని దీని ఫలితంగా అనేక మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరిందని, 2026 27 విద్యా సంవత్సరానికి కూడా ఇటు డిఇఓ, అటు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు స్పందించి సర్క్యులర్లను విడుదల చేసి జర్నలిస్టు పిల్లలను ఆదుకోవాలని



కోరారు. ఈ కార్యక్రమంలో టిజెఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వనం నాగయ్య, నగర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు యాలమందల జగదీష్, నగర ప్రధాన కార్యదర్శి అమరవు కోటేశ్వరరావు, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కోశాధికారి బిక్కి గోపి ఉపాధ్యక్షులు, ముత్యాల కోటేశ్వరరావు, పానకాలరావు, రేపాక యాదగిరి, పులి శ్రీను, ప్రభాకర్ రెడ్డి, వర్కింగ్ సెక్రెటరీ ఎస్. వెంకటేశ్వర రెడ్డి, సహాయ మూల జీవన్ రెడ్డి, మురళి, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, అప్పారావు, ఉల్లోజు రమేష్, నల్లమోతు శ్రీనివాస్, సంతోష్, యాదగిరి, నాగేశ్వర్ ,రవీందర్, పెంటి వెంకటేశ్వర్లు, ఉత్కంఠం శ్రీనివాస్ , పాశం వెంకటేశ్వర్లు, కళ్యాణ్ , సాయి, లింగయ్య, గౌరీ శంకర్ ,రాంబాబు, శ్రీనివాస్, సీతారాములు, సంజీవరెడ్డి, నరసయ్య, రామ్ ఎస్ వి రెడ్డి, రవి, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## విత్తనాల షాపుల్లో టాస్క్ ఫోర్స్, వ్యవసాయ అధికారుల ఉమ్మడి తనిఖీలు

**- జిల్లా కేంద్రంలో సోదాలు**

**- నకిలీ విత్తనాలమ్మితే కఠిన చర్యలు**

**ప్రభాతవార్త గాంధీ చౌక్ జూన్ 5:** రైతులకు నకిలీ, అనుమతులు లేని



విత్తనములను అంటగడితే కఠిన చర్యలు తప్పవని విత్తన టాస్క్ ఫోర్స్ అధికారులు హెచ్చరించారు. శుక్రవారం నాడు ఖమ్మం జిల్లా కేంద్రంలో విత్తన దుకాణాలను, ట్రాన్స్ పోర్ట్ ఆఫీసులలో సోదాలు నిర్వహించి ఖమ్మంలోని ఉషశ్రీ మార్కెటింగ్ ఏజెన్సీస్, లక్ష్మీ ట్రేడింగ్ కంపెనీ, పివిఆర్ ఏజెన్సీలలో విత్తనాల షాపులలో తనిఖీలు నిర్వహించడం జరిగింది. విత్తన ప్యాకెట్లు, ఇన్వాయిసు ధ్రువపత్రాలను స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. రైతులకు విత్తన అమ్మకాలు జరుగుతున్న తరుణంలో నాణ్యమైన మంచి దిగుబడినిచ్చే వంగడాలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. నిషేధిత హెచ్ టి పత్తి (బి టి 3) విత్తనాలు అమ్మిన, కొన్న నేరం కింద పరిగణిస్తారని తెలియజేశారు. జిల్లాలో విత్తన సీజన్ ముగిసే వరకు ఈ విధంగానే దాడులు చేస్తామని, ప్రతి విత్తన దుకాణంలో లైసెన్సులు, కాగితాలను, కంపెనీల వివరాలను బోర్డులలో రాసి ఉంచాలని లేనియెడల అవసరమైన చోట దాడులు చేసి కేసులు పెడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం వ్యవసాయ అధికారి కొంగర వెంకటేశ్వరరావు, అర్బన్ ఏ వో కిషోర్ బాబు, సిఐ వి ఉదయ్ కుమార్, మూడో పట్టణ ఎస్సై రవి తదితరులు పాల్గొన్నారు.

# సీడార్ వ్యాలీలో మొక్కలు నాటిన విద్యార్థులు

**ఖమ్మం విద్యా విభాగం జూన్ 5, ప్రభాతవార్త:**

సీడార్ వ్యాలీ ఇంటర్నేషనల్ స్కూల్లో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఖమ్మంలోని సీడార్ వ్యాలీ ఇంటర్నేషనల్ స్కూల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించే ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ప్రకృతి సంరక్షణ యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులు, ఉపాధ్యాయులు సిబ్బందికి తెలియజేయడంతో పాటు, పర్యావరణ పరిరక్షణ పట్ల బాధ్యతాయుతమైన దృక్పథాన్ని పెంపొందించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యంగా నిలిచింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ సాఫ్ట్వేర్ నిపుణుడు, అర్బన్ గార్డెనర్, జీవ వైవిధ్య పరిరక్షణ కార్యకర్త శ్రీనివాస్ కొనిదాన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి వ్యక్తి యొక్క సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. చెట్ల పెంపకం, నీటి సంరక్షణ, ప్లాస్టిక్ వినియోగ నియంత్రణ వంటి చిన్నచిన్న చర్యలు కూడా పర్యావరణ పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు. పాఠశాల కరస్పాండెంట్ రవిమారుత్ , డైరెక్టర్ ఆర్. పార్వతి రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ ఉదయశ్రీ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి



ప్రసంగించారు. భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన, సుస్థిరమైన పర్యావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ ప్రకృతి పరిరక్షణలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థులు తమ తల్లి పేరుతో ఉన్న మొక్కలను సంరక్షిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాఠశాల సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**- మానవాళి మనుగడకు పచ్చని చెట్లే మూలాధారం**

**- పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత**

**- ప్లాస్టిక్ లేని సమాజాన్ని నిర్మిద్దాం**

**- మొండికుంట సర్పంచ్ మర్రి సంధ్య**



**అశ్వాపురం, ప్రభాతవార్త జూన్ 05:**
మొండికుంట గ్రామపంచాయతీ కార్యాలయం నందు సర్పంచ్ మర్రి సంధ్య గారి అధ్యక్షతన ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం గ్రామస్థులతో పర్యావరణం అవశ్యకత అంశంపై గ్రామసభ నిర్వహించారు. మానవాళి మనుగడకు పచ్చని చెట్లే మూలాధార మని, రాబోయే తరాలకు మనమిచ్చే ఆస్తి ఈ పచ్చని ప్రకృతి అని, ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి సంరక్షి ంచాలని, సమాజాన్ని పెనుభూతమై పీడిస్తున్న ప్లాస్టిక్ కు సమూలంగా ఏరి వేయాలని, ప్లాస్టిక్ లేని సమాజాన్ని నిర్మిద్దామని, ప్రజలకు పిలుపునిచ్చారు. గ్రామసభ అనంతరం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రజలకు పర్యావరణం పై అవగాహన నిమిత్తం ర్యాలీ నిర్వహించుకొని ప్లాస్టిక్ నిర్మూలన ధ్యేయంగా ప్రజలకు అవగాహన కల్పించడం మరియు గ్రామపంచాయతీ ఆవరణలో, డంపింగ్ షెడ్ నందు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపిడిఓ ముత్యాలరావు ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చలమల్ల శివకుమార్, వార్డు మెంబర్ గాదె మల్లిఖార్జున్, అంగన్వాడీ టీచర్స్, ఏఎన్ఎం లు, ఆశా వర్కర్స్, వివోఏలు, రేషన్ డీలర్ ఈశ్వర్, ఫీల్డ్ అసిస్టెంట్ భాస్కర్, గ్రామపంచాయతీ కార్యదర్శి సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ తెలంగాణా ప్రతి ఒక్కరి బాధ్యత

**- ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు పాటించాలి**

**- తుర్రవారిగూడెం సర్పంచ్ కుంజా జాన్**



**అశ్వాపురం, ప్రభాతవార్త, జూన్ 05:**
స్వచ్ఛ తెలంగాణా ప్రతీ పౌరుడి బాధ్యత అని, గ్రామాలు స్వచ్ఛతగా ఉంటేనే రాష్ట్రం స్వచ్ఛత లో అగ్రగామి గా నిలుస్తుందని, ప్రజలందరూ ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు పాటించాలని తుర్రవారిగూడెం సర్పంచ్ కుంజా జాన్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రకృతి ని రక్షి ంచుకోవడం ప్రతి పౌరుని బాధ్యత అనే నినాదంతో శుక్రవారం తుర్రవారిగూడెం గ్రామంలో పర్యావరణ సంరక్షణ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుంజ జాన్, ఉపసర్పంచ్ హర్ష నాయక్ పాల్గొని, గ్రామంలో మొక్కలు నాటారు. పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారానే భావితరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించగలమని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం, గ్రామస్తులు, యువకులు కలిసి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ప్లాస్టిక్ నివారణ, చెట్లను నరకకూడదనే అంశాలపై నినాదాలు చేశారు. కార్యక్రమం ముగింపులో పర్యావరణాన్ని కాపాడుకుంటామని అందరూ కలిసి ప్రకృతి ప్రార్థన (ప్రతిజ్ఞ) చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి అనూష గారు, వార్డు సభ్యులు, ఆశాలు అంగన్వాడి టీచర్లు, గ్రామ పెద్దలు మరియు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈ నెల 7న సింగరేణి పరిరక్షణ సదస్సు

**- మణుగూరు ఏరియాలో కాంగ్రెస్ హటావో సింగరేణి బచావో సదస్సు**

**- గోడ పత్రికను ఆవిష్కరించిన టీబీజీకేఎస్ నాయకులు**



**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 5:**
ఈ నెల 07 వ తేదీన జరిగే కాంగ్రెస్ హటావో సింగరేణి బచావో సదస్సు గోడ పత్రిక ను టి బి జి కె ఎస్ స్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ వి.ప్రభాకర రావు, మణుగూరు ఏరియా బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు శుక్రవారం స్థానిక ఆ యూనియన్ కార్యాలయం లో ఆవిష్కరించి మాట్లాడారు. టి బి జి కె యస్ గౌరవ అధ్యక్షులు కొప్పుల ఈశ్వర్ దిశ నిర్దేశం, టి బి జి కె యస్ రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి నాయకత్వంలో సింగరేణి పరిరక్షణ పేరిట దశల వారి పోరాటాలకు శ్రీకారం చుట్టడం జరిగిందని అందులో భాగంగా ఈ నెల 07 వ తేదీన సాయంత్రం 04 గంటలకు గోదావరి ఖని శ్రీమయి కన్వేషన్ హాల్ నందు పెద్ద ఎత్తున సింగరేణి పరిరక్షణ కోసం సదస్సు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు... ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బి ఆర్ యస్ పార్టీ అసెంబ్లీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీష్ రావు హాజరు కానున్నారని ఆయన తో పాటు విశిష్ట అతిథిగా మాజీ మంత్రి, టి బి జి కె యస్ గౌరవ అధ్యక్షులు కొప్పుల ఈశ్వర్ ఆసిఫాబాద్ శాసన సభ్యులు కోవా లక్ష్మీ ్మ, చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపిల్లి దివాకర రావు, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకుంటి చందర్, మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు హాజరు అవుతున్నారని సభా అధ్యక్షులుగా టి బి జి కె యస్ రాష్ట్ర అధ్యక్షులు, మిర్యాల రాజిరెడ్డి వ్యవహరించనున్నారని వారు తెలిపారు. సింగరేణి కార్మికులపై కాంగ్రెస్ కుట్రలు, తప్పుడు బొగ్గు నిల్వలు, సింగరేణి పై ఆర్థిక భారం మెడికల్ బోర్డు రద్దు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వ కుట్రలు, కేసీఆర్ పాలన లో ఇచ్చిన డిపెండెంట్ ఉద్యోగాలపై విజిలెన్స్ వేధింపులు, 54 వేల కోట్ల రాష్ట్ర ప్రభుత్వ బొగ్గు బకాయిలు, మారు పేర్లు, విజిలెన్స్ కేసుల పరిష్కారం, గైర్హాజర్ కార్మికుల అక్రమ డిస్మిస్ లు తదితర అంశాలపై సదస్సులో ప్రస్తావించనున్నారని సంస్థ ప్రగతి కార్మిక సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం టి బి జి కె యస్ చేసే పోరాటాలకు కార్మిక వర్గం అండగా నిలవాలని వారు వారు తెలిపారు.. ఈ కార్యక్రమంలో నాయకులు బంగారి పవన్ కుమార్, ఇజ్రాయిల్, మస్తాన్, బొద్దుల ప్రవీణ్ కుమార్, ఐ శంకర్, సివిల్. మోహన్ రావు, టంగుటూరి శ్రీనివాస్, బి బాలాజీ, డి సక్రు, ఏ శ్రీనివాస్, ఇసాక్, డి వెంకట్, థామస్ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగల్లో అక్షరాస్యత పెంపునకే "గో టు విలేజ్"

**- ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జీ ములకలపల్లి రవి మాదిగ**



**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 5:**
మాదిగ సామాజిక వర్గంలో డ్రాప్ అవుట్స్ ని తగ్గించి, విద్యా అవకాశాలను పెంపొందించడం కోసం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వచ్చేనెల 5 వరకు "గో టు విలేజ్" (పల్లెలకు పోదాం) ప్రోగ్రాం చేపట్టినట్లు ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జీ ములకలపల్లి రవి మాదిగ తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల విస్తృత స్థాయి సమావేశం బిసి సంక్షేమ భవన్ లో శుక్రవారం పినపాక నియోజకవర్గం ఇంచార్జి కొమ్ము హుస్సేన్ మాదిగ అధ్యక్షతన, మణుగూరు మండల అధ్యక్షుడు పోడుతూరి కళ్యాణ్ మాదిగ సమన్వయంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిన సర్వే నివేదిక ప్రకారం అక్షరాస్యతలో తీవ్రంగా వెనుకబడిన కులంగా మాదిగలు ఉన్నారని, అందుకే మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు గ్రామగ్రామాన చైతన్య సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 30 ఏళ్ల పోరాట ఫలాలను అందిపుచ్చుకొని విద్యా, ఉద్యోగాల్లో ముందుకు రావాలన్నారు. అలాగే జులై 7న జరిగే ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి గ్రామంలో నూతన జెండా గద్దెలను నిర్మించి, మాదిగ జాతి పండుగగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోయ జగన్నాథం మాదిగ, దేపంగి రమణయ్య మాదిగ, యిసంపల్లి కృష్ణ మాదిగ, బోయిళ్ళ వెంకటేశ్వర్లు మాదిగ, చాపలమడుగు వెంకటేశ్వర్లు, బొమ్మెరా వెంకన్న, రావులపల్లి ఈశ్వరయ్య, తెలురి నాగయ్య, దంసాలిపూరి కిరణ్, బొప్పి భాగ్యలక్షి ్మ పాల్గొన్నారు.




# సర్టిఫికెట్ల జారీలో పారదర్శకతకు పెద్దపీట

**- ప్రజలకు ఇబ్బందులు లేకుండా రెవిన్యూ సేవలు**

**- పాత్రికేయుల సమావేశంలో తహశీల్దార్ సూర్య ప్రకాష్**

**అశ్వాపురం, ప్రభాతవార్త, జూన్ 05:** ప్రజలకు రెవెన్యూ సేవలను మరింత వేగవంతంగా, పారదర్శకంగా అందించడమే తమ ప్రధాన లక్ష ్యమని అశ్వాపురం తహశీల్దార్ సూర్యప్రకాశ్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సర్టిఫికెట్ల కోసం ప్రజలు కార్యాలయం చుట్టూ పదేపదే తిరగాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. సర్టిఫికెట్ల జారీ ప్రక్రియ పూర్తిగా నిబంధనల మేరకు జరుగుతుందని, దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం అర్హులైన వారికి సకాలంలో సర్టిఫికెట్లు అందజేస్తున్నామని తెలిపారు. దరఖాస్తుదారులకు ఏవైనా సమస్యలు, సందేహాలు ఎదురైతే మధ్యవర్తులను ఆశ్రయించకుండా నేరుగా తనను లేదా కార్యాలయ సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా సేవలు అందించేందుకు రెవెన్యూ శాఖ కట్టుబడి ఉందని పేర్కొన్న ఆయన, ప్రభుత్వ సేవలపై అవగాహన పెంచుకోవడంతో పాటు అధికారులతో సమన్వయం చేసుకుంటే పనులు త్వరగా పూర్తవుతాయని అన్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ ద్వారా అందిస్తున్న వివిధ సేవలు, దరఖాస్తుల పరిష్కార విధానం, ప్రజలకు అందుబాటులో ఉన్న సౌకర్యాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ లీలావతి, యూడీసీ, జీపీఓలు, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరు ఐటీఐలో నేషనల్ అప్రెంటిస్ మేళా

**- ప్రభుత్వం ఐటీఐ ప్రిన్సిపాల్ డి. వెంకటేశ్వరరావు**

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 5:** ఈనెల 8వ తేదీన మణుగూరు ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ఖినేషనల్ అప్రెంటిస్ మేళాఖి నిర్వహించనున్నట్లు ఐటీఐ ప్రిన్సిపాల్ డి. వెంకటేశ్వరరావు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఐటీఐ పూర్తి చేసిన అభ్యర్థులకు భవిష్యత్తులో అప్రెంటిస్ సర్టిఫికేట్ ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ మేళాకు హైదరాబాద్‌లోని పలు ప్రముఖ కంపెనీల ప్రతినిధులు హాజరై, అర్హులైన అభ్యర్థులను అప్రెంటిస్‌షిప్ కోసం ఎంపిక చేస్తారని వివరించారు. ఐటీఐలో అన్ని ట్రేడ్‌లు పూర్తి చేసిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఇతర పూర్తి వివరాల కోసం 7981521746, 9989637594 ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు.

# స్కాలర్‌షిప్‌కు ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని ఎంపిక

**పినపాక, ప్రభాతవార్త, జూన్ 5.**
మండల కేంద్రంలో పినపాక లో గల జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన



విద్యార్థి కోణా ప్రతీకా చౌదరి జాతీయ ఆదాయ ఆధారిత ప్రతిభా ఉపకార వేతన పథకం స్కాలర్‌షిప్‌కు ఎంపిక అయింది. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామిరెడ్డితో పాటు ఉపాధ్యాయులు అభినందించారు. ప్రభుత్వ పాఠశాల నుంచి ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌కు ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణమన్నారు. విద్యార్థి 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ప్రతి సంవత్సరం 12,000 రూపాయల చొప్పున స్కాలర్‌షిప్ పొందేందుకు అర్హత సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు రామిరెడ్డి తెలిపారు. విద్యార్థిని సాధించిన ఈ విజయానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షి ంచారు. ఈ విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తుందని పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు.

# పచ్చని భూమే భావితరాలకు వరం

**- పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత**

**- ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి స్వరూప కాటం**

ఇల్లందు, జూన్ 5, ప్రభాతవార్త:






"మొక్కలతోనే మానవాళికి మనుగడ సాధ్యం.. ప్రకృతిని కాపాడితేనే భవిష్యత్తు తరాలకు జీవన భద్రత" అని ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి స్వరూప కాటం స్పష్టం చేశారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఇల్లందు కోర్టు ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జూన్ 5న జరిగే ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని కేవలం మొక్కలు నాటే కార్యక్రమంగా కాకుండా, ప్రకృతి పరిరక్షణకు పునరంకితం అయ్యే రోజుగా భావించాలని సూచించారు. మానవ పర్యావరణ పరిరక్షణ కోసం ఐక్యరాజ్యసమితి 1972 జూన్ 5 నుంచి 16 వరకు ప్రత్యేక సమావేశాలు నిర్వహించిందని, అనంతరం యునైటెడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీ ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని అధికారికంగా ప్రకటించిందన్నారు. 1973 నుంచి ఈ దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 51(ఏ)(జీ) ప్రకారం అడవులు, నదులు, సరస్సులు, వన్యప్రాణులను సంరక్షించడం ప్రతి పౌరుడి ప్రాథమిక బాధ్యత అని గుర్తు చేశారు. అలాగే ఆర్టికల్ 21 ప్రకారం ప్రతి వ్యక్తికి కలుషిత రహిత గాలి, స్వచ్ఛమైన నీరు పొందే హక్కు ఉందని, దీనిని సుప్రీంకోర్టు పలు తీర్పుల్లో స్పష్టం చేసిందన్నారు. ప్రస్తుతం ప్రపంచాన్ని వేధిస్తున్న గ్లోబల్ వార్మింగ్, అకాల వర్షాలు, తీవ్రమైన ఎండలు వంటి ప్రకృతి వైపరీత్యాలకు మానవ నిరక్ష్యమే కారణమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, నీటిని వృథా చేయకుండా సంరక్షించడం, చెట్లను నరకకుండా కాపాడుకోవడం వంటి చిన్న చిన్న మార్పులు ప్రతి ఇంటి నుంచే ప్రారంభం కావాలని పిలుపునిచ్చారు. కోర్టులు చట్టాలను అమలు చేస్తాయి.. కానీ ప్రకృతిని కాపాడేది సమాజమే" అని పేర్కొంటూ, భావితరాలకు పచ్చని పర్యావరణాన్ని అందించడం అందరి సామూహిక బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ టి. ఇందిరా, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, పోలీస్, ఫారెస్ట్, ఎక్సైజ్ శాఖల అధికారులు, కోర్టు సిబ్బంది, కోర్టు గుమస్తాలు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

టేకులపల్లి, ప్రభాతవార్త:

టేకులపల్లి మండల కోయగూడెం ఓసి లో సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి ఆదేశాల మేరకు ప్రపంచ పర్యావరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ కృష్ణయ్య పాల్గొని మాట్లాడుతూ మన చుట్టూ పర్యావరణాన్ని కాపాడుకొని చెట్లను విరివిగా నాటాలని కే ఓ సి ప్రభావిత ప్రాంతాలలో భారీ మొక్కలను నాటాలని అన్నారు ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రీనివాస్ సెక్యూరిటీ అధికారి అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# నాటిన ప్రతి మొక్కను కాపాడాలి

ఇల్లందు అర్బన్, జూన్ 5, ప్రభాతవార్త:

నాటిన ప్రతి మొక్కను కాపాడాలనిఇల్లందు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రామలింగేశ్వరరావు అన్నారు. శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మొక్కలను నాటారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ మొక్కను నాటి మానవ ప్రాణాలను కాపాడాలన్నారు. కాలుష్య నివారణకు మొక్కలు నాటడమే ప్రధాన మార్గమని, ప్రతి ఒక్కరు మొక్కలను నాటాలని కోరారు. మొక్కలను మనం సంరక్షిస్తే మనలను మొక్కలు కాపాడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ తొర్తి జాన్, ఆఫీసర్ కాలం ప్రసాద్ బాబు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది భూపాల్, చైతన్య, మంజుల తదితరులు పాల్గొన్నారు.




# ములకలపల్లి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక..

**- అధ్యక్షుడిగా ముదిగొండ శ్రీనివాసరావు ఎంపిక**

**ములకలపల్లి, జూన్ 5 ప్రభాతవార్త** : ములకలపల్లి మండల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. క్లబ్ అధ్యక్షుడిగా సీనియర్ జర్నలిస్టు ముదిగొండ శ్రీనివాసరావు ఎంపిక కాగా, గౌరవ అధ్యక్షుడిగా అయితా శేషగిరిరావు, ప్రధాన కార్యదర్శిగా గద్దం ఉదయ్, కోశాధికారిగా షేక్ బషీర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముదిగొండ శ్రీనివాసరావు మాట్లాడుతూ మండలంలోని జర్నలిస్టుల సంక్షేమం, ప్రెస్ క్లబ్ అభివృద్ధి, విలేకరుల ఐక్యత కోసం సమిష్టిగా కృషి చేస్తామని తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించి, ప్రెస్ క్లబ్‌ను మరింత బలోపేతం చేసే దిశగా పనిచేస్తామని పేర్కొన్నారు. అలాగే కార్యవర్గ సభ్యులుగా పువ్వాల శ్రీనివాసరావు, బందారి శివప్రసాద్, బజ్జూరి ఈశ్వర్‌రావు, మడివి రాంబాబు, అడపా సురేష్, బుక్క సాగర్, గరికె యాదగిరి, రామాచారి, రాజేంద్ర, సునీల్, సుభాష్ లు ఉన్నారు. నూతన కార్యవర్గ ఎన్నిక సందర్భంగా మండలంలోని ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సామాజిక సంస్థల ప్రతినిధులు, జర్నలిస్టులు మరియు స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ నూతనంగా ఎన్నికైన సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.



# నాలుగు పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ తరగతులు...

**- మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం...**

లక్ష్మీదేవిపల్లి, జూన్ 5 ప్రభాతవార్త:ప్రభుత్వం నూతనంగా చేపట్టిన ప్రీప్రైమరీ తరగతులను ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రారంభిస్తోంది. అందులో భాగంగా మండలంలోని నాలుగు ప్రాథమిక పాఠశాలల్లో ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రారంభించనున్న ప్రీ ప్రైమరీ తరగతుల కోసం టీచర్, ఆయా పోస్టులకు అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. హమాలి కాలనీ, ప్రశాంత్ నగర్, హేమచంద్రపురం, అనిశెట్టిపల్లి లోని ప్రాథమిక పాఠశాలలో ఈ ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభించనున్నామని, స్థానిక మహిళా అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని, ప్రీ ప్రైమరీ టీచర్ కోసం ఇంటర్ పాస్ అయిన వారు, ఆయాలుగా పని చేసేందుకు ఏడవ తరగతి ఉత్తీర్ణులైన మహిళా అభ్యర్థులు మాత్రమే అర్హులని, 18 నుండి 44 సంవత్సరాల లోపు వయస్సు ఉన్నవారు ఈనెల 8వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు చాతకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ఎంఈఓ కార్యాలయంలో దరఖాస్తులను సమర్పించాలని సూచించారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# పచ్చని పర్యావరణమే భావితరాలకు వరం

**- ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి**

**- మున్సిపల్ చైర్‌పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్**

ఇల్లందు, జూన్ 5, ప్రభాతవార్త:



పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఇల్లందు మున్సిపల్ చైర్‌పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం మున్సిపల్ ఫిల్టర్ బెడ్ ప్రాంగణంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని సూచించారు. మొక్కలు మనకు ప్రాణవాయువును అందించడమే కాకుండా ప్రకృతి సమతుల్యతను కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ప్రస్తుత కాలంలో పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పులు మానవాళికి ముప్పుగా మారుతున్నాయని, దీనిని ఎదుర్కోవాలంటే పచ్చదనాన్ని పెంపొందించడమే మార్గమని తెలిపారు. ప్రతి ఇంటి వద్ద కనీసం ఒక మొక్కను నాటి దానిని పరిరక్షిస్తే సమాజానికి మేలు జరుగుతుందని చెప్పారు. పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత ముఖ్యమని, ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రజలు సహకరించి పచ్చని ఇల్లందు నిర్మాణానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్. సందీప్, ఏఈ నవీన్, ఫిల్టర్ బెడ్ ఇంచార్జ్ ఫయాజ్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్

టేకులపల్లి, ప్రభాతవార్త:



టేకులపల్లి మండల తహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ అంకిత్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు టేకులపల్లి తహసిల్దార్ వీరభద్రం తో కలిసి కార్యాలయంలోని దరఖాస్తులను తనిఖీ చేసి త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉండాలని మండల గిర్దవర్ జిపిఎస్ అధికారులను వచ్చిన దరఖాస్తులను తురతగతిన పరిష్కరించాలని సూచించారు కార్యాలయానికి వచ్చే ప్రజలతో సేవాభావంతో పనిచేయాలని లేని పక్షాన చర్యలు తప్పని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నాయిబ్రాహ్మణుల పట్ల ప్రభుత్వ అనుకూల వైఖరికి హర్షం

**జూలూరుపాడు, ప్రభాతవార్త, జూన్ 5:** నాయి బ్రాహ్మణులను, సామాజిక వర్గాన్ని అగౌరవపరిచే పదాల వాడకంపై రాష్ట్ర ప్రభుత్వం నిషేధం విధించి, ఆనుకూల వైఖరి తీసుకోవడం పట్ల నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు కడియాల సత్యనారాయణ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులను కులం పేరుతో దూషించే వారిపై కఠిన చర్యలు తీసుకునేలా జీవో జారీ చేయడంలో చొరవ చూపిన రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సామాజిక వర్గాల ఆత్మగౌరవాన్ని కాపాడే నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వానికి కూడా ధన్యవాదాలు తెలియజేశారు. నాయి బ్రాహ్మణుల కుల వృత్తిని ఇతరులు కబ్జా చేయకుండా ప్రభుత్వం చర్యలు తీసుకొని నాయి బ్రాహ్మణులకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

# పార్టీ బలోపేతానికి సోషల్ మీడియా కోఆర్డినేటర్‌లు కృషిచేయాలి



**దమ్మపేట, జూన్ 5 (ప్రభాతవార్త):** కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయడానికి సోషల్‌మీడియా కోఆర్డినేటర్‌లు క షిచేయాలని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. శుక్రవారం సోషల్ మీడియా ప్రతినిధులతో మండలంలోని పట్వారిగూడెంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ క్రమంలో నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గానికి సంబంధించిన రోజువారీ స్థానిక అంశాలు ప్రజా సమస్యలు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి పనులను ప్రజలకు సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా చేరవేయాలని సూచించారు. వాట్సాప్ నెట్‌వర్క్‌ను మరింత బలోపేతం చేయడంలో భాగంగా మండలాల వారీగా బూత్ స్థాయిలో కమ్యూనికేషన్ గ్రూపులను ఏర్పాటు చేసి ప్రతిరోజూ పార్టీ సమాచారాన్ని క్రమబద్ధంగా ప్రజలకు చేరవేయాలని సూచించారు. ప్రతి సందేశం వాస్తవాల ఆధారంగా ఉండాలని విశ్వసనీయతకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. తప్పుడు ప్రచారాలు దుష్ప్రచారాలను వెంటనే గుర్తించి వాస్తవ నిర్ధారణ చేసి ప్రజలకు సరైన సమాచారం అందించాలని నాయకులు సూచించారు. ముఖ్యమైన అంశాలపై వెంటనే ఉన్నత స్థాయి నాయకత్వానికి సమాచారం అందించే విధానాన్ని పాటించాలని తెలిపారు. రాబోయే 30 రోజులలో అశ్వారావుపేట నియోజకవర్గ సోషల్ మీడియా నెట్‌వర్క్‌ను విస్తరించడం మండల, బూత్ స్థాయి బృందాలను మరింత బలోపేతం చేయడం సోషల్ మీడియా ఫాలోవర్ల సంఖ్య, ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడం ప్రతిరోజూ కంటెంట్ పోస్టింగ్ నివేదిక సమర్పణను కచ్చితంగా అమలు చేయాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, నాయకులు సుంకవల్లి వీరభద్రరావు, సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ నవీన్, ఐదు మండలాల అధ్యక్షులు, మహిళాఅధ్యక్షులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హామీల అమలులో పూర్తిగా విఫలమైన రాష్ట్ర ప్రభుత్వం

### సిపిఎం శిక్షణా తరగతుల్లో జాన్ వెస్లీ



**అశ్వారావుపేట రూరల్, జూన్ 5 (ప్రభాతవార్త):** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీల అమలులో పూర్తిగా విఫలమైందని, ప్రజ సమస్యలు క్షేత్రస్థాయిలో పేరుకుపోతున్నాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ విమర్శించారు. అశ్వారావుపేటలో గత మూడు రోజులుగా జరుగుతున్న జిల్లా రాజకీయ శిక్షణ తరగతు చివరి రోజు శుక్రవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలుకు ప్రభుత్వం తగిన బడ్జెట్ కేటాయింపులు చేయకపోవడంతో అవన్నీ నీటిమీద రాతలుగా మారాయని విమర్శించారు. ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు తదితర సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక రాజకీయ జోక్యంతో సాగుతుండటంతో అసలైన నిరుపేదలకు అన్యాయం జరుగుతోందన్నారు. విద్యారంగాన్ని ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని పేర్కొంటూ, కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా ప్రభుత్వవిద్యాసంస్థల సమస్యలపై ఉద్యమాలు చేపట్టాలని పార్టీ శ్రేణులకు సూచించారు. పోడు సాగుదారులపై ఫారెస్ట్, పోలీసు అధికారుల వేధింపులు నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ హక్కుల పరిరక్షణ, దేశ సంపద రక్షణ కోసం బీజేపీ ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ డాక్టర్ మిడియం బాబూరావు, జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య,నర్వా రెడ్డి, బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

## ఊట్లపల్లిలో పర్యావరణ దినోత్సవ గ్రామ సభ



**అశ్వారావుపేట అర్బన్, జూన్ 5 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని ఊట్లపల్లి గ్రామ పంచాయతీలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ, సహజ వనరుల సంరక్షణ, పరిశుభ్రమైన గ్రామాల నిర్మాణం యొక్క ప్రాముఖ్యతపై గ్రామస్తులకు ఎంపిడిఓ అవగాహన కల్పించారు. అదే విధంగా ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు 2026 ప్రకారం ఇంటి వద్దనే చెత్తను తడి, పొడి వ్యర్థాలుగా వేరు చేయడం, వాటి సరైన నిర్వహణ విధానాలపై ప్రత్యక్ష ప్రదర్శన నిర్వహించి వివరించారు. గ్రామస్తులు పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములై మొక్కలు నాటడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, చెత్తను నిర్దేశిత ప్రదేశాల్లో మాత్రమే వేయడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## దమ్మపేటలో నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**దమ్మపేట, జూన్ 5 (ప్రభాతవార్త):** దమ్మపేట పరిసర ప్రాంతాల్లో నేడు అనగా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ అధికారులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. 33కెవి మందలపల్లి లైన్‌లో మరమ్మత్తుల కారణంగా మందలపల్లి, దమ్మపేట పట్టణం, అమృతాపురం, గాంధీనగరం, రంగువారిగూడెం, ముష్టిబండ, వడ్లగూడెం ప్రాంతాల్లో ఉదయం 8.30 నుండి మధ్యాహ్నం 4 గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## మొక్కలు నాటడం అత్యంత ఆవశ్యకం



**దమ్మపేట రూరల్ జూన్ 5 ప్రభాతవార్త** :పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని సర్పంచ్ పగడాల రామా దేవి రాంబాబు పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం పంచాయతీ కార్యాలయ ఆవరణలో అంగనవాడి టీచర్లు, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలిని, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడానికి మొక్కలు నాటడం అత్యంత ఆవశ్యకం అన్నారు. మనిషి తమ జీవితంలో కనీసం ఒక మొక్క నాటడం దానిని సంరక్షించడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటడం వల్ల చెట్లు గాలిలోని కార్బన్ ఆక్సైడ్ ను పీల్చుకొని, ప్రాణవాయువును (ఆక్సిజన్) విడుదల చేస్తాయన్నారు. చెట్లు నీడ ఇవ్వటమే కాకుండా భూతాపాన్ని తగ్గించి వాతావరణాన్ని చల్లబరుస్తాయని, కీటకాలు ఇతర జీవులకు చెట్లు ఆవాసాన్ని కల్పిస్తాయన్నారు. చెట్లు నాటడం మానవ మనుగడకు అవసరం అన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు పారిశుద్ధ్య ,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**కోర్టు ఆవరణలో....**

ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా కోర్టు ఆవరణలో జడ్జ్ భవాని మొక్కలు నాటారు. ఆమె మాట్లాడుతూ మొక్కల వల్ల మానవాళికి ఎంతో మేలు జరుగుతుందని ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణకై కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో దమ్మపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గొంది మురళీమోహన్, న్యాయవాదులు మారం సతీష్ కుమార్, నల్లపు ఉదయ్ కుమార్, కాలం సంధ్యారాణి, గోళ్ళ భవాని కృష్ణ యాదవ్, టి.అరుణ కుమారి తదితరులు పాల్గొన్నారు.




## నూతన గృహప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె



**దమ్మపేట, జూన్ 5 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని మొండివర్రె గ్రామంలో మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు మచ్చల పార్వతీ నరేంద్ర నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ వేడుక శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ వేడుకకు స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ ముఖ్యఅతిథిగా హాజరై గ హాన్ని రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. నూతన గృహంలోకి అడుగుపెట్టిన మచ్చల పార్వతినరేంద్ర దంపతులకు, వారి కుటుంసభ్యులకు ఎమ్మెల్యే శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని వివాహిత ఆత్మహత్య

**దమ్మపేట రూరల్ జూన్ 5 ప్రభాతవార్త** :వివాహిత ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని తొట్టిపంపు పరిధిలోని హనుమంతు గుంపు లో చోటుచేసుకుంది. ఎస్సై రాజేష్ కుమార్ తెలిపిన వివరాలు ప్రకారం తొట్టి పంపు గ్రామ పరిధిలోని హనుమంతు గుంపుకు చెందిన వాడే తిరుపతమ్మ (32) భర్త త్రాగుడుకు బానిసై కుటుంబాన్ని పట్టించుకోవడంలేదని భర్త వెంకటేష్ తో గొడవపడి 4 తేదీ రాత్రి సుమారు 10 గంటలకు సమయంలో తన ఇంట్లోనే ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నదని ఎస్సై తెలిపారు. మృతురాలికి వివాహం జరిగి 15 సంవత్సరాలు అయిందని ఇద్దరు పిల్లలు ఉన్నారని తెలిపారు. మృతురాలి అన్న మీడియం రాజులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## మెరిట్ స్కాలర్‌షిప్‌కు ఇద్దరు విద్యార్థుల ఎంపిక



**అశ్వారావుపేట రూరల్, జూన్ 5 (ప్రభాతవార్త):** కేంద్ర ప్రభుత్వం అందించే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన జాతీయస్థాయి మీన్స్ కం మెరిట్ స్కాలర్ షిప్ కు స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపిక అయ్యారు. పాఠశాలలో 8వ తరగతి పూర్తి చేసిన ఆకుల వీరేన్ గంగా దుర్గ, బొల్లి మణిచందర్ రాజు లు జాతీయ స్థాయిలో నిర్వహించిన ప్రవేశ పరీక్షలో అత్యధిక మార్కులు సాధించి ఈ స్కాలర్ షిప్ కు ఎంపిక అయ్యారు. ఈ మేరకు కేంద్ర విద్యాశాఖ శుక్రవారం తుది జాబితాను విడుదల చేసింది. ఈ ఇద్దరు విద్యార్థులకు 9వ తరగతి నుండి పి.జి స్థాయి వరకు కేంద్ర ప్రభుత్వం నుండి సంవత్సరానికి రూ.12 వేల రూపాయల ఉపకార వేతనం లభించనున్నది. ఇద్దరు విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హరిత, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## బడిబాట అవగాహన ర్యాలీ

**దమ్మపేట రూరల్ జూన్ 5 ప్రభాతవార్త**



ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని మండల పరిధిలో నాచారం గ్రామంలో ఎంఈఓ జగపతి ఆధ్వర్యంలో నిర్వహించారు. నాచారం గ్రామంలోని హై స్కూల్ స్థాయి విద్యార్థులను పిల్లలను గుర్తించి ప్రభుత్వ పాఠశాలలో లభ్యమవుతున్న వివిధ వసతులను పిల్లలకు వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించి అడ్మిషన్స్ రాయించారు. అలాగే గ్రామంలో ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాచారం గ్రామ సర్పంచ్ చీకటి రమాదేవి, గ్రామ ఉపసర్పంచ్, గ్రామ పెద్దలు, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కబ్జా కోరల గుప్పిట్లో ప్రభుత్వ భూములు...?

**కోట్ల విలువచేసే భూములు జాడ మాయం...!**

**రెవెన్యూ అధికారులు పర్యవేక్షణ లోపం..?**

**కొణిజర్ల మండలంలో అన్యాక్రాంతమోతున్న ప్రభుత్వ భూములు..!**

**రక్షణ కల్పించాలని ఏళ్ళ తరబడి వినతుల వెల్లువ ..**

**కలెక్టర్,రెవిన్యూ యంత్రాంగం ద్రుష్టి సారించాలని ప్రజలు వేడుకోలు..**

*కొణిజర్ల జూన్ 05 ప్రభాత వార్త:*

రాజుల సొమ్ము రాళ్ళ పాలైన్నట్లు, కంచే చేనుని మేసినట్లు అనే సామెతను బోలి..కోట్ల రూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూములపై..సంబందిత రెవిన్యూ,ప్రభుత్వఉన్నతాధికారులు పర్యవేక్షణ కొరవడడంతో..వాటిని సంవత్సరాలు తరబడి ఎక్కడికక్కడ కబ్జాదారులు ప్రభుత్వ భూములపై కన్నువేసి తమ గుప్పిట్లోకి తీసుకొని యమ దర్జాగా అనుబవిస్తున్నారు.. ఐనా వాటిని వెలికి తీయడంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన రెవెన్యూ ఉన్నతాధికారులు చోద్యం చూస్తున్నట్లు వ్యవహరిస్తుండడంతో, విఫలమైనారని ప్రజలు విమర్శిస్తున్నారు.వీటిని కాపాడాలని గతంలో ఆయా స్థానిక గ్రామాల ప్రజలు, సంబందిత రెవిన్యూ అధికారులకు పదుల సంఖ్యలో వినతులు సమర్పించినా కూడా.. వాటి జాడ కనుక్కోవడంలో ఒక్క అడుగు కూడా ముందుకు పడకపోవడం వెనుక స్థానిక అధికారుల నిరక్ష య్ ధోరణినికి చిరునామాగా మారడంతో .. నేటికీ ఎక్కడి..దొంగలు..అక్కడే గప్ చూప్ అన్నట్లు కొణిజర్ల మండల పరిధిలో కబ్జాకి గురై అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూముల వివరాలే నిలువెత్తు నిదర్శనంగా కనబడుతున్న దుస్థితిపై ప్రభాత వార్త ప్రత్యేక కథనం.. వివరాల్లోకి వెళ్తే కొణిజర్ల మండల పరిధిలో పెద్దగోపతి రెవిన్యూలో సర్వే నెంబర్ 319/1లో12:28 ఎకరాలు, మునగాల రెవిన్యూ పరిధిలో గల చిన్నమునగాలలో సర్వే నెంబర్ 191లో 1:32 ఎకరాలు,176లో 2:24 ఎకరాల ప్రభుత్వ భూమితో పాటు, ఆ గ్రామంలో ప్రభుత్వం పేదలకోసం ఇచ్చిన ఇంటి జాగ ప్లాట్లు కూడా అక్రమంగా లాక్కున్న ధైన్యం, అలానే అంజనాపురం రెవిన్యూ పరిధిలో గల కంటోన్మెంట్ 57లో 8 ఎకరాలు.. ఇలా చెప్పుకుంటూ పోతే చెరువులు, కుంటలు, పేదోళ్ల భూములను సైతం దౌర్జన్యంగా..కోట్ల రూపాయల విలువచేసే ప్రభుత్వ భూములను కొందరు యమ దర్జాగా ఆక్రమించుకొని సాగు చేసుకుంటూ అందిన కాడికి దోచుకుంటున్న ధైన్యంగా మారింది.. కాగా ఇట్టి భూములకు సంబందించిన వివరాలు లెక్క రికార్డుల్లో మాత్రం ప్రభుత్వభూమి,ఆయా బాధితులు పేరుతో పక్కాగా ఉన్నది. కానీ తీరా ఫిల్డ్ మీదకెళ్ళి చూస్తే మాత్రం ఎక్కడా ఒక్క సెంటు ప్రభుత్వ భూమి కూడా కనబడని దుస్థితి. తీరా చూస్తే మండలానికి చెందిన కొందరు కబ్జా కోరులు ప్రభుత్వ, పేదల భూమిని అందిన కాడికి దౌర్జన్యంగా ఆక్రమించుకొని సాగు చేసుకుంటూ సుస్తిగా వన్ను చేసుకుంటున్నారనే వాస్తవాన్ని..ఆయా గ్రామాల ప్రజలు బహిరంగానే విమర్శిస్తుంన్నారు. ఇదిలా ఉండగా వీటికికోసం కొందరు ప్రబుద్దులు ఏకంగా పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వాలని భూ భారతిలో దరఖాస్తు చేసుకొని,సంబందిత అధికారులచుట్టూ ప్రదక్షి ణలు చేస్తున్నారనే విమర్శ లేకపోలేదు.ఇలా కోట్ల రూపాయలు విలువ చేసే భూములను లాక్కున్న కబ్జా దారుల జాడ పట్టేందుకు.. తక్షణమే రెవిన్యూ అధికారులు స్పందించి కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను గుర్తించి, సర్వే చేపట్టి స్వాధీనం చేసుకొని పరిరక్షణ చేపట్టాలని ఏళ్ళు తరబడి స్థానిక గ్రామాల ప్రజలు రెవిన్యూ అధికారులకు పదుల సంఖ్యలో వినతి పత్రాలు సమర్పిస్తున్నా కూడా అట్టి సమస్యపై కన్నెత్తి చూడకపోవడంతో.. నేటికీ కబ్జా కోరల గుప్పిట్లోనే ప్రభుత్వభూమి మగ్గుతుందన్న వాస్తవాన్ని ఆయా గ్రామాల ప్రజలు బహిరంగానే చెప్తున్నారు. కావున ఇట్టి ప్రభుత్వ భూ కబ్జా విషయమై జిల్లా కలెక్టర్, సంబందిత రెవిన్యూ అధికారులు తక్షణమే ద్రుష్టి సారించి, అన్యాక్రాంతమోతున్న ప్రభుత్వ భూములకు పరిరక్షణ చెర్యాలు చేపట్టి, ప్రజోపయోగానికి పాటు పడాలని మండల ప్రజలు కోరుతున్నారు.




# బయటపడిన పుష్ప" (డ్వాక్రా) గ్రూప్ లక్ష రుణం

**సభ్యుల తిరుగుబాటుతో బయటపడిన వైనం**

**గ్రూప్ సభ్యుల తీర్మాన పుస్తకములో పేజీలు గల్లంతు**

**అధికారులకు ఫిర్యాదు చేయనున్న సభ్యులు**

*కారేపల్లి, జూన్ 5 ప్రభాతవార్త*

మహిళా సమాఖ్యల గ్రూపు సభ్యులు ఆర్థికంగా బలోపేతం అయ్యే క్రమంలో వాళ్లకు కుటుంబాలకు వడ్డీ లేని రుణాలు ప్రభుత్వం బ్యాంకుల ద్వారా సమకూరుస్తూ చేస్తున్న కృషికి గుర్తింపు లేకుండా పోతుంది. సంఘ సభ్యుల్లో ఎవరికైనా వ్యక్తిగత రుణాలు మంజూరు చేస్తే సంబంధిత గ్రూప్ సభ్యుల ఆమోదంతోనే సభ్యురాలికి రుణం ఇవ్వనున్నారు. కొందరు గ్రూప్ సభ్యుల అనాలోచిత కారణంగా సభ్యుల అనుమతి లేకుండానే తీర్మానాలు సృష్టించి బ్యాంకుల ద్వారా రుణం మంజూరై వాటిని తీసుకునే క్రమంలో గ్రూప్ సభ్యులు ఆమోదం ఉండాలని బ్యాంక్ మేనేజర్ తెలపడంతో లక్ష రూపాయల రుణం విషయమై వెలుగులోకి వచ్చిన వైనం. అయితే సభ్యులు తీర్మానం చేసిన పుస్తకంలో 7,8 పేజీలు లేకుండా ఉండటం పలు అనుమానాలకు తావిస్తుంది.సింగరేణి మండలం గంగారం తండా గ్రామంలో పుష్ప డ్వాక్రా మహిళా సంఘం పది సంవత్సరాల క్రితం ఏర్పాటయింది. వారు ఇటీవల బ్యాంకు ద్వారా నాలుగు లక్షల రూపాయలకు పైగా సౌకర్యం పొంది ప్రతి నెల గ్రూప్ సభ్యులు బ్యాంకుకు చెల్లిస్తున్నారు. అయితే ఇటీవల గ్రూపుకు సంబంధించి రెండవ లీడర్ సభ్యుల అనుమతి లేకుండానే వారి సంతకాలతో తీర్మానం చేసి రూ. లక్ష రుణాన్ని మంజూరు చేయించారు. మంజూరైన రుణాన్ని తీసుకునే క్రమంలో బ్యాంకు మేనేజర్ తప్పనిసరిగా గ్రూప్ సభ్యులను తీసుకురావాలని తెలపడంతో సంబంధిత సభ్యులు నిరాకరించడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. దీనికి సంబంధించి శుక్రవారం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మొదటి లీడర్ మాట్లాడుతూ దాదాపు పదేళ్లుగా 'పుష్ప' పేరుతో పది మంది సభ్యులతో సంఘాన్ని నిర్వహిస్తూ రుణాలు తీసుకుని క్రమం తప్పకుండా వాయిదాలు చెల్లిస్తున్నామని తెలిపారు.అయితే ఇటీవల గ్రూప్ సభ్యుల అనుమతి లేకుండానే సెకండ్ లీడర్ నకిలీ సంతకాలతో తీర్మానాలు రూపొందించి,బుక్ కీపర్ సహకారంతో రూ.లక్ష రుణాన్ని మంజూరు చేయించుకున్నారని ఆరోపించారు.రుణం మంజూరైన అనంతరం బ్యాంకు అధికారులు సభ్యులందరూ హాజరు కావాలని సూచించడంతో విషయం వెలుగులోకి వచ్చిందన్నారు.తొలుత ఫస్ట్ లీడర్‌ను తీసుకెళ్లి వ్యవహారాన్ని సర్దుబాటు చేసుకునేందుకు ప్రయత్నించినప్పటికీ, ఆమె సభ్యులందరికీ సమాచారం ఇవ్వడంతో అసలు విషయం బయటపడిందని తెలిపారు.ఈ విషయమై సెకండ్ లీడర్‌ను ప్రశ్నించగా, ఏపీఎం సూచనల మేరకే రుణం తీసుకున్నాను.నేను తప్పు చేయలేదు' అని చెప్పినట్లు సభ్యులు ఆరోపించారు.అంతేకాకుండా సంఘ తీర్మానాల పుస్తకంలోని 7, 8వ పేజీలు కనిపించకుండా పోవడం మరిన్ని అనుమానాలకు తావిస్తోందన్నారు. తమ అనుమతి లేకుండా సంతకాలు తీర్మానాలు చేయడం ఏమిటన్నారు ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ విషయమై ఏపీఎంతోపాటు ఇతర అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు ఈ విషయంపై మండల ఏ.పీ.ఎం పిడమర్తి వెంకటేశ్వర్లు వివరణ కోరగా మైక్రో సూక్ష్మ ప్రణాళిక లో భాగంగా ఆ గ్రామంలో రెండు గ్రూపులకు లక్ష రూపాయల వంతున రుణం మంజూరు చేసామన్నారు అయితే దీనికి సంబంధించి సభ్యుల ఆరోపణలపై విచారణ నిర్వహించి బాధ్యులైన వ్యక్తులపై తీసుకుంటామన్నారు.



# మానవాళికి లభించిన విలువైన సంపద పర్యావరణం

**భావితరాలకు దానిని భద్రంగా అందించాల్సిన బాధ్యత అందరిదీ**

**ప్రపంచ పర్యావరణ దినోత్సవం లో కామేపల్లి ఏవో తారా దేవి పిలుపు**

*కామేపల్లి, జూన్ 5 ప్రభాతవార్త:*

మానవాళికి లభించిన విలువైన సంపద పర్యావరణం అని దానిని భావితరాలకు భద్రంగా అందించాల్సిన బాధ్యత అందరిదని మండల వ్యవసాయ అధికారి బి.తారా దేవి అన్నారు.ప్రపంచ పర్యావ రణ దినోత్సవం సందర్భంగా కామేపల్లి మండలం కొమ్మినేపల్లి రైతు వేదిక వద్ద శుక్రవారం వ్యవసాయ శాఖ సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు.నాటిన మొక్కల కు నీళ్ల పోశారు.అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షి ంచాలని కోరారు. భూతాపాన్ని తగ్గించుకునేందుకు మొక్క లు నాటాల్సిన అవసరం ఎంతైనా ఉంద న్నారు.పర్యావరణాన్ని రక్షి ంచి పుడమి తల్లిని కాపాడుకుందాం అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు భాస్కర్, దీపక్ రెడ్డి, రైతులుపాల్గొన్నారు.




# చిన్నారి మోహన్ రుద్రాక్ష ను పరామర్శించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్

**నిరక్ష్యంగా వ్యవహరించిన వైద్యులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కీ ఫోన్ చేసిన ఎమ్మెల్యే**

**పుణ్య పురంలో ఇందిరమ్మ ఇల్లు అవుట్ సోర్సింగ్ ఉద్యోగానికి సిఫార్స్**

*వైరా టౌన్ జూన్ 5 (ప్రభాతవార్త)*

వైరా మండలం పుణ్యపురం గ్రామానికి చెందిన రేణుక కు ఇద్దరు కవల పిల్లలు.అందులో ఒకరు మోహన్ రుద్రాక్ష అనే చిన్నారి ఖమ్మంలోని ప్రభుత్వ వైద్యులు నిరక్ష్యాన్లికి గురై చెయ్యి తీసేయడం జరిగిన విషయాన్ని తెలుసుకున్న వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, కొత్తగూడెంలోని రైటర్ బస్తీ గొల్లగూడెంలో ఉంటున్న రేణుక కుమారుడు రుద్రాక్ష మోహన్ ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.



అనంతరం ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఖమ్మం జిల్లా కలెక్టర్ తో ఫోన్ చేసి మోహన్ రుద్రాక్ష పట్ల వైద్య సేవలు అందించడంలో నిరక్ష య్లం వహించిన వైద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.అదేవిధంగా చిన్నారి మోహన్ రుద్రాక్ష కు కావలసిన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా చిన్నారి వైద్య ఖర్చులకోసం అయ్యే మొత్తం ఖర్చులను తానే భరిస్తానని, పుణ్యపురంలో రేణుకకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడంతో పాటు ఔట్సో ర్సి ంగ్ విభాగంలో ఆమెకు ఉద్యోగం ఇచ్చే విధంగా చూడాలని కలెక్టర్ కోరారు. చిన్నారికి ఆర్టిఫిషియల్ చెయ్యి అమర్చేందుకు కృషి ఏర్పాటు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, పుణ్య పురం కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంగళ కృష్ణయ్య, టిడిపి నాయకులు గద్దె శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నాగరబోయిన కృష్ణయ్య, గ్రామ ఉపసర్పంచ్ బట్టు. రాఘవయ్య, ఒకదాని నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లకు ప్రతి నెల 1న వేతనాలు చెల్లించాలి

**ప్రీ ప్రైమరీ, పీఎం శ్రీ కేంద్రాలను రద్దుచేసి అంగన్వాడీలకు అప్పగించాలి**

**ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలి**

**అన్ని సంక్షేమ పథకాలను అంగన్వాడీల కు వర్తింపజేయాలి**

**నూతన సిడిపిఓ కు విన్నవించిన దుగ్గి పాపారాణి**

*కామేపల్లి, జూన్ 5 ప్రభాతవార్త:*

అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లకు ప్రతి నెల 1వ,తేదీన వేతనాలను చెల్లించాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ ) నాయకురాలు దుగ్గి పాపారాణి కోరారు.శుక్రవారం కామేపల్లి ఐసిడిఎస్ నూతన సిడిపిఓ కె.ఉమా ను యూనియన్ ప్రతినిధులు కలిసి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా సీడీపీఓ ను శాలువా కపి సత్కరించారు.అనంతరం పాపారాణి మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన ప్రీ ప్రైమరీ, పీఎం శ్రీ కేంద్రాలను రద్దుచేసి అంగన్వాడీలకు అప్పగించాలని కోరారు.ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని అన్నారు.అన్ని సంక్షేమ పథకా లను అంగన్వాడీలకు వర్తింపజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రతినిధులు స్వరూప, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణకు మొక్కలే ఆధారం...

## - సింగరేణి జిఎం శ్రీనివాస్...





**సత్తుపల్లి జూన్ 5 ప్రభాతవార్త:**

సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్ ఆదేశానుసారం సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం నందు ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్నిపురస్కరించుకొని పర్యావరణ పరిరక్షణ వేడుకలనుశుక్రవారంఅత్యంత ఘనంగా నిర్వహించారు. సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్, జే వి ఆర్ ప్రాజెక్ట్ కార్యాలయంలో ప్రాజెక్టు అధికారి ఎన్వీఆర్ ప్రహ్లాద్, కిష్టారం ప్రాజెక్టు కార్యాలయంలో ప్రాజెక్టు అధికారి సునీల్ వర్మ, జే వి ఆర్ సి హెచ్ పి లో డిజిఎం సోమశేఖర్ లు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటటమే ఆధారమని అన్నారు. జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ సమక్షంలో ఏరియా అధికారులు, వివిధ గనుల ప్రాజెక్ట్ అధికారులు, విభాగాల అధిపతులు (హెచ్ఓడీలు), కార్మిక సంఘాల నాయకులు ఉద్యోగులందరూ కలిసి పర్యావరణాన్నికాపాడుతామని, కాలుష్య నివారణకు అంకితభావంతో కృషి చేస్తామని, భవిష్యత్తు తరాలకు పచ్చని, స్వచ్ఛమైన వాతావరణాన్ని అందిస్తామని ప్రతిజ్ఞ చేశారు. కేవలం మొక్కలు నాటడమే కాకుండా, నాటిన ప్రతి మొక్కను బాధ్యతగా సంరక్షి ంచడమే నిజమైన పర్యావరణ పరిరక్షణ అని జిఎం పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్తో పాటు ఏరియా ఇంజనీర్ కే. సోమశేఖర రావు , సివిల్ ఎస్ఈ రవి కుమార్, కిష్టారం ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏ ఎల్ ఎస్ వి సునీల్ వర్మ , ఏరియా ఎన్విరాన్మెంటల్ ఆఫీసర్ సత్యనారాయణ ,వెల్ఫేర్ ఆఫీసర్ డి. కావ్య , ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ బి. కోటేశ్వరరావు , ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ ఎస్. సుధాకర్ , వివిధ విభాగాల అధికారులు, సూపర్వైజర్లు కార్యాలయ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# చిత్రకారుడు పిచ్చయ్యకు విజయవాడలో సత్కారం...

**సత్తుపల్లి జూన్ 5 ప్రభాతవార్త:**



సత్తుపల్లి ప్రాంత ప్రముఖ చిత్రకారుడు, సృజన సాహితీ సమాఖ్య సభ్యుడు పల్లం పిచ్చయ్యను శుక్రవారం విజయవాడలో సత్కరించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సిద్దార్ధ కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్,ఆంధ్రప్రదేశ్ క్రియేటివిటీ కల్చర్ కమీషన్ తదితర సంస్థలు జాతీయస్థాయి ఆర్ట్స్ ఎగ్జిబిషన్ తోపాటు చిత్రలేఖన పోటీలు ఖిమన ప్రకృతిని మనమే కాపాడుకుందాంఖి అనే నినాదంతో నిర్వహించారు. ఇందులో ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి రెండు వందల మంది చిత్రకారులు పాల్గొనగా సత్తుపల్లి నుండి పల్లం పిచ్చయ్య హాజరయి పర్యావరణ నేపథ్యంలో చిత్రాన్ని గీసారు. అనంతరం సిద్దార్ధ కళాశాల ప్రిన్సిపాల్ ఆచంటసునీత,వ్యవస్థాపకులు పి.రమేష్, పిచ్చయ్యను సత్కరించారు. ఈ సందర్భంగా సృజన సాహితీ సమాఖ్య నిర్వాహకులు గట్టే వాసు,రామకృష్ణ, ఆడమ్స్, పి.నాగేశ్వరరావు, అయ్యదేవర శేషగిరిరావు, మాదిరాజుమాలతి, మధుసూదన రాజు పిచ్చయ్యకు అభినందనలు తెలియచేసారు.

# రైతులకి విత్తనాలను ఎరువులు పురుగుమందులు ఉచితంగా ఇవ్వాలి...

## - కల్తీ విత్తనాలు, కల్తీ వ్యాపారస్తులను అరికట్టాలి...

## - ఏఐయూకెఎస్ ఆధ్వర్యంలో ప్రదర్శన ధర్నా..




**సత్తుపల్లి జూన్ 5 ప్రభాతవార్త:**

ఖరీఫ్ సీజన్లో రైతాంగానికి అవసరమైన విత్తనాలను ఎరువులను ప్రభుత్వం ఉచితంగా ఇవ్వాలని కల్తీ విత్తనాలు, వ్యాపారస్తులను అరికట్టాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్ ) సత్తుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించి మండల తాహశీల్దార్ కుందూరు లక్షి ్మ కి శుక్రవారంవినతిపత్రం ఇచ్చారు. ఈసందర్భంగా అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏఐ యు కె స్ )జిల్లా ఉపాధ్యక్షలు బిరెల్లి లాజర్, సహాయ కార్యదర్శి పాశం అప్పారావు మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం భారతదేశ ఆర్థిక వ్యవస్థ నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ ను మోడీ ప్రాణ గొప్పలు చెప్పుకుంటూ ప్రజల పైన పెనుబారాలు మోపుతున్నదని వారు అన్నారు. వ్యవసాయ ఉత్పత్తి కరాల ధరలో నిరంతరం పెరుగుతూనే ఉన్నాయని గ్రామీణ ప్రజల భూమి లేని వారికి భూమి ఇండ్లు లేని వారికి ఇల్లు ఉద్యోగ ఉపాధి ఇవ్వాలని ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలో చిన్న సన్న కారు, మధ్యతరగతి రైతులందరికీ పూర్తి రుణమాఫీ చేయాలని వారు అన్నారు. రైతంగానికి అవసరమైన అన్ని రకాల విత్తనాలు ఎరువులు పురుగుమందులు ఉచితంగా ఇవ్వాలని, పాత రుణాలు రద్దుచేసి కొత్తగా వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని వ్యవసాయానికి అవసరమైన సగం సబ్సిడీపై ఇవ్వాలని కనీస మద్దతు ధరలు నిర్ణయించి పంటలను ప్రభుత్వం కొనుగోలు చేయాలని విత్తనాలు పురుగుమందులను అరికట్టాలని కల్తీ విత్తన వ్యాపారులతో చట్టపరంగా చర్యలు తీసుకోవాలని అకాల వర్షాల కారణంగా నష్టపోయిన గంటలకు ప్రభుత్వ నష్టపరిహారం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐ యు కె ఎస్ డివిజన్ అధ్యక్షులు ఒగ్గు నాగిరెడ్డి, ఏ ఐ పి కె ఎం స్ జిల్లా అధ్యక్షులు గంటా శ్రీనివాస్ రావు, టీ యు సి ఐ జిల్లా కోశాధికారి అమర్లపూడి శరత్ ఏ ఐ యు కె స్ మండల కార్యదర్శి కోర్స వెంకటేష్, మండల నాయకులు నాగప్రసాద్, రాజు, సున్నం కృష్ణ, నేకొండ అలివేలు, హనుమంత్, శ్రీనివాస్, దుర్గ, పాల్గొన్నారు.

# డబల్ బెడ్ రూమ్ వాసులకు డ్రైనేజీ సమస్య..

## - నిలువ ఉన్న నీరుని పరిశీలించిన కాంగ్రెస్ నేత డాక్టర్ మట్ట, కమిషనర్...



**సత్తుపల్లి జూన్ 5 ప్రభాతవార్త :**

సత్తుపల్లి మున్సిపాలిటీ శివారు జేవియర్ పార్కు సమీపంలో నివాసముంటున్న డబల్ బెడ్ రూమ్ కాలనీకి చెందిన ప్రజలు డ్రైనేజీ సమస్య తో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత ప్రభుత్వంలోడబుల్ బెడ్ రూములు కట్టించి ఇచ్చినారు తప్ప వారికి సరైనటువంటి డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయకుండా ఉండేటప్పటికీ వాడుకున్న నీరు బయటికి వెళ్లే పరిస్థితి లేక నా నా అవస్థలు పడుతున్నారు. ఈ విషయం ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద దృష్టికి కాలనీవాసులు తీసుకెళ్లటం తో శుక్రవారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయకుమార్, మున్సిపల్ కమిషనర్ కే నరసింహ, రెవిన్యూ అధికారులు కలిసి డబల్ బెడ్ రూమ్ ప్రాంతంలో డ్రైనేజీ వ్యవస్థ నీళ్లు నిలువ ఉండటాన్ని పరిశీలించారు. ప్రస్తుతం మున్సిపాలిటీ వారు ఇటీవల 26 లక్షల రూపాయలు తో డ్రైనేజీ నిర్మించినప్పటికీ ఆ డ్రైనేజీలో నీరు దిగువకి పోవడానికి వరి పొలాలుఉండటం వల్ల నీళ్లు ఎటు వెళ్ళకనిలిచిపోయాయి. ఈ నీళ్లు దిగువ ప్రాంతానికి వెళ్లడానికి గతంలో ఈ వరి పొలాల కెళ్ళి సపరేటుగాదారి ఉండేది. రైతులు క్రమేపీ ఈ దారి లేకుండా చేయడంతో నీళ్లు ఎటు వెళ్లడానికి వీలు లేకుండాఅయిపోయింది. పూర్వం ఈ పొలాల్లో ఉన్న దారిని తిరిగి ఏర్పాటు చేయడానికి రెవెన్యూ అధికారులు రికార్డు ప్రకారంపరిశీలించి రైతులతో చర్చించి పరిష్కరించేలా చేస్తామని డాక్టర్ దయానంద్ విజయకుమార్ బెడ్ రూమ్ కాలనీవాసులకు హామీ ఇచ్చారు. డాక్టర్ వెంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాదే చెన్నారావు, కాంగ్రెస్ నాయకులు కొత్తూరు ప్రభాకర్ రావు, మిస్డ్ కాలేజీ అధినేత చలసానిసాంబశివరావు, కూచంపూడిశ్రీనివాసరావు, (సిరిజువెలర్స్) మహమ్మద్ కమల్ పాషా, గ్రామ పాలన అధికారి వెంగళరావు, సర్వేయర్ తిరుపతిరావు, ఉన్నారు.




# మొక్కలు నాటండి పర్యావరణాన్ని పరిరక్షించండి...

## - జేవియర్ పార్కులో మొక్కలు నాటిన ఎమ్మెల్యే...

**సత్తుపల్లి జూన్ 5 ప్రభాతవార్త:**



మొక్కలు నాటండి పర్యావరణాన్ని పరిరక్షి ంచండి అని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సత్తుపల్లి పట్టణంలోని జేవియర్ పార్కులో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్, మున్సిపల్ ఛైర్ పర్సన్ మహమ్మద్ రెహనా కమల్ పాష, కమిషనర్ కే నరసింహ, వివిధ రకాలమొక్కలను నాటారు. వివిధ రకాల మొక్కలు నాటడం వల్ల కాలుష్యాన్ని నివారించటంతో పాటు భావితరాల వారికి నేటి మొక్కలే పర్యావరణాన్ని పరిరక్షి స్తాయని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలోకౌన్సిలర్ తోట సుజలారాణి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు,గాది చెన్నారావు, మొరిశెట్టి సాంబశివరావు, షేక్ షరీఫ్, పలువురు హాజరైన వారిలో ఉన్నారు.

# పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణాలు పరిశీలించిన ఎమ్మెల్యే....

**సత్తుపల్లి జూన్ 5 ప్రభాతవార్త :**

సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోనివేంసూరు మండలం కల్లూరుగూడెం గ్రామంలో రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల



నాగేశ్వరరావు కృషి పట్టుదలతో 100 కోట్ల రూపాయల అంచనాతో నూతనంగానిర్మితమవుతున్న ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులను నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయుకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ లు శుక్రవారం పరిశీలించారు. ఈ ఫ్యాక్టరీ లో సివిల్, మెకానికల్, పనులు దాదాపు 80 శాతంపైగా పూర్తి అయి ఉన్నాయి. మిగతా పనులు రెండు నెలలలోపూర్తి చేసి ఫ్యాక్టరీ ఆగస్టు నెలలో రైతులకు పూర్తిగా వినియోగంలోకి వస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయిదయానందు లకు ఫ్యాక్టరీ ఇంచార్జ్ పవన్ కుమార్ వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూరైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ ఇక్కడ అందుబాటులోకి రావడం ద్వారా వేంసూరు మండలంలోని ఆయిల్ ఫామ్ రైతులకు రవాణా భారం తగ్గి, మరింత సౌకర్యవంతంగా ఉంటుంది అని వారు తెలిపారు. అనంతరం కల్లూరు గూడెం లోని వ్యవసాయ మార్కెట్ కమిటీ గోడౌను లోని నిల్వలను పరిశీలించారు.. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, వేంసూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పుచ్చకాయలసోమిరెడ్డి,వేంసూరు మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఆయిల్ ఫామ్ రైతులు పాల్గొన్నారు..

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

**నేలకొండపల్లి, జూన్ 5 ప్రభాతవార్త:**



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భవిత కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులకు అందిస్తున్న సౌకర్యాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపల్లి ఎంపీడీవో మర్రి యర్రయ్య వెల్లడించారు. శుక్రవారం రాజేశ్వరపురం గ్రామం నందు బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారుల చదువు, సౌకర్యాల ప్రాముఖ్యత పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో యం.యర్రయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో దివ్యాంగ చిన్నారులను చేర్పించడం వలన కలిగే ప్రయోజనాలను ఆయన వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో భవిత కేంద్రాల్లో దివ్యాంగులకు అనేక సౌకర్యాలు ప్రత్యేక ఉపాధ్యాయులచే సహిత విద్యా విధానంలో బోధన ఉంటుందని పేర్కొన్నారు. స్థానిక ఎంఈఓ బాలిన చలపతిరావు మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రతి దివ్యాంగ విద్యార్థి ప్రభుత్వ పాఠశాలల్లో, భవిత కేంద్రాల్లో తప్పనిసరిగా నమోదయి ఉండాలని చెప్పారు. అనంతరం, గ్రామం లోని పూర్వ ప్రాథమిక పాఠశాలను వారు తనిఖీ చేసి ఉపాధ్యాయులకు పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంఈఓ బాలిన చలపతిరావు, ఉపాధ్యాయులు మాణిక్యరావు, కృష్ణారావు, నరేష్, ఐఈర్పీలు సాంబశివరావు, శ్రీనివాసరావు, ప్రీ ప్రైమరీ పాఠశాల ఉపాధ్యాయులు, దివ్యాంగ చిన్నారులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలి

**నేలకొండపల్లి, జూన్ 5 ప్రభాతవార్త:**



ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నకిరికంటి వీరభద్రం వెల్లడించారు. పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపు మేరకు అమ్మ పేరుతో ఒక మొక్క నాటే కార్యక్రమం లో భాగంగా శుక్రవారం నేలకొండపల్లి నందు మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు నకిరికంటి వీరభద్రం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రుద్రప్రదీప్ మొక్కలు నాటారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను బిజెపి శ్రేణులు గ్రామాల్లో విస్తృతంగా ప్రజలకు వివరించి చైతన్యం చేయాలని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షేక్. పరీవుద్దీన్, నేలకొండపల్లి మండల బిజెపి ప్రధాన కార్యదర్శి బాజా రామకృష్ణ, మండల ఉపాధ్యక్షులు పురాణం దివాకర్, నాయకులు కొండా హర్షవర్ధన్, కందరబోయిన వెంకటరమణ, సూరేపల్లి జ్ఞానరత్నం, కందరబోయిన గోపి, పిట్టల సూరిబాబు, పుట్టా సత్యనారాయణ, దేశబోయిన వేణుబాబు, సురేష్, బానోత్ శ్రీనివాస్, షేక్ మొయినుద్దీన్, పోతనబోయిన శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

# మహిళ సంఘాల భవనాలు శరవేగంగా పూర్తి చేయాలి

**నేలకొండపల్లి, జూన్ 5 ప్రభాతవార్త:**



మహిళ సంఘాల భవనాలు శరవేగంగా పూర్తి చేయాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య వెల్లడించారు. శుక్రవారం రాజేశ్వరపురం గ్రామం నందు మహిళ సంఘం భవనం నిర్మాణంకు ఆయన శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో యం. యర్రయ్య మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెడుతున్నట్లు చెప్పారు. నూతనంగా నిర్మించనున్న మహిళ సంఘ భవనాలు సమస్యల పరిష్కార వేదికలుగా నిలవాలని ఆయన చెప్పారు. మండలం లోని భవన నిర్మాణాలు సకాలంలో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు. భవన నిర్మాణాలలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆయన అధికారులను ఆదేశించారు. అనంతరం, గ్రామంలో బడిబాట ర్యాలీలో పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన చెప్పారు. ప్రతి దివ్యాంగ విద్యార్థి భవిత కేంద్రాలలో తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బి.చలపతిరావు, రాజేశ్వరపురం గ్రామ సర్పంచ్ దండా రంగయ్య, ఉప సర్పంచ్ రాసాల నవీన్, పీఆర్.ఏఈ ప్రసాద్, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

**నేలకొండపల్లి, జూన్ 5 ప్రభాతవార్త:**



పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి కొత్తగూడెం పర్యావరణ ఇంజనీర్ రవీంద్ర వెల్లడించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి కొత్తగూడెం పర్యావరణ ఇంజనీర్ రవీంద్ర ఆధ్వర్యంలో శుక్రవారం అమ్మగూడెం గ్రామం వద్ద గల మధుకాన్ షుగర్ అండ్ పవర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ సంస్థ నందు ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణం అనే అంశంపై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంజనీర్ రవీంద్ర మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, పర్యావరణ కాలుష్యం, మానవ ఆరోగ్యంపై దాని ప్రభావం, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులకు దారితీసే ప్రమాదాల గురించి వివరంగా అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, పర్యావరణ హిత ప్రత్యామ్నాయాలను ఉపయోగించాలని ఆయన ప్రజలకు సూచించారు. అనంతరం, మధుకాన్ షుగర్ అండ్ పవర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ సంస్థ ఆవరణ నందు మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. మధుకాన్ సంస్థ ఉద్యోగులు, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి సిబ్బంది, గ్రామ ప్రజలు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మధుకాన్ షుగర్ అండ్ పవర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ సంస్థ ఏవీపీ వై. కోటయ్య, ఇతర అధికారులు, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి సిబ్బంది, అమ్మగూడెం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎస్సై రాజేష్ ను కలిసిన ఆటో యూనియన్ సభ్యులు

**దమ్మపేట రూరల్ జూన్ 5 ప్రభాతవార్త :**

నూతనంగా బాధ్యతలు చేపట్టిన దమ్మపేట ఎస్సై రాజేష్ కుమార్ ను దమ్మపేట ఆటో యూనియన్ సభ్యులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. సందర్భంగా ఆటో యూనియన్ సభ్యులకు ఎస్ఐ రాజేష్ కుమార్ ప్రతి సభ్యుడు డ్రైవింగ్ లైసెన్స్, ఆటోలకు ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని , మద్యం సేవించి ఆటో నడపవద్దని తెలియజేశారు. ఆటో యూనియన్ సభ్యులు పోలీస్ వారికి అవసరమైన సమయాలలో తమ వంతు సహాయం అందిస్తామని తెలియజేశారు.




## గుడిసె రహిత గ్రామాలే ప్రభుత్వ లక్ష్యం



**నేలకొండపల్లి, జూన్ 5 ప్రభాతవార్త:**

గుడిసె రహిత గ్రామాలను నిర్మించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడించారు. శుక్రవారం కోనాయిగూడెం గ్రామం నందు నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశం కార్యక్రమంను ఆయన ప్రారంభించారు. వెన్నపూసల మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో ఏ గ్రామంలో కూడ ఒక్క ఇల్లు ఇవ్వకపోవటంతో ప్రజలు సొంతిళ్లు లేక ఇబ్బందులు పడ్డారని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత ఇందిరమ్మ ఇళ్లను శరవేగంగా నిర్మిస్తున్నారని అన్నారు. అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లును రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంజూరు చేయిస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఇంటింటికి వెళ్లి విస్తృతంగా ప్రచారం చేయాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కోనాయిగూడెం గ్రామ మాజీ సర్పంచ్ పెంటమళ్ల పుల్లమ్మ, గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పాకనాటి కన్నారెడ్డి, ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి రాజేష్, నాయకులు ఆనం వెంకటరెడ్డి, కొమ్మినేని విజయ్ బాబు, మందడి నాగశ్రీను, తోట చలపతి, సైదులు, నరసింహారావు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ కు గురై మేక మృతి

**నేలకొండపల్లి, జూన్ 5 ప్రభాతవార్త:**

ఆచార్లగూడెం గ్రామంలో శుక్రవారం విద్యుత్ షాక్ కు గురై మేక మృతి చెందింది. ఈ ప్రమాదం నుంచి గొర్రెలకాపరి రెప్పపాటులో తప్పించుకున్నాడు. బాధితుడు మార్తి వెంకటనరసయ్య కథనం ప్రకారం ఆచార్లగూడెం గ్రామంకు చెందిన మార్తి వెంకటనర్సయ్య అనే గొర్రెల కాపరి రోజు మాదిరి గానే గొర్రెల మందను శుక్రవారం మేతకు తీసుకెళ్లాడు. గ్రామ శివారులో పంట పొలంలో విద్యుత్ తీగ పడి ఉంది. అది గమనించని గొర్రెల మందతో కాపరి వెంకటనర్సయ్య అటు వైపుగా వెళ్లారు. అందులో ఓ మేకకు విద్యుత్ వైరు తగలటంతో అక్కడికక్కడే మృతి చెందింది. రెప్పపాటులో వెంకట నర్సయ్య విద్యుత్ తీగ ను తాకకుండా వెనుతిరగటంతో పాటు, మిగతా గొర్రెల మందను అటు వైపు రాకుండా తరిమేశారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. బాధిత గొర్రెల కాపరి రూ.15 వేల వరకు నష్టం వాటిల్లిందని వాపోయారు. విద్యుత్ తీగ తెగి పంట పొలాలలో పడి ఉన్నప్పటికీ సంబంధిత విద్యుత్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించటంతో విద్యుత్ ప్రమాదాలు నిత్యకృత్యమవుతున్నాయి. విద్యుత్ శాఖ అధికారులు బాధిత వెంకటనరసయ్యకు నష్టపరిహారం ఇవ్వాలని కోరారు.

## ప్రతి ఒక్కరు మొక్కలు నాటండి

**నేలకొండపల్లి జూన్ 5 ప్రభాతవార్త:**

ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని ధమ్మ పద బుద్ధవిహార్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బంతే సద్దా రాక్కిత వెల్లడించారు. శుక్రవారం బౌద్ధ క్షేత్రం ఆవరణ నందు గ్రీన్ వే ఎన్విరాన్మెంటల్ సొసైటీ ఆధ్వర్యములో పర్యావరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బౌద్ధ క్షేత్రం ఆవరణలో మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ వల్ల కలిగే ప్రయోజనాలను ఆయన వివరించి చెప్పారు. ఈ కార్యక్రమములో నేలకొండపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి, గ్రీన్ వే ఎన్విరాన్మెంటల్ సొసైటీ అధ్యక్షులు రవికుమార్, 7వ వార్డు మెంబెర్ లింగం యలమంద, గ్రామ పెద్దలు కాసాని నాగేశ్వరావు, బౌద్ధ ఉపాసకులు ఈదయ్య, కళ్యాణ్, బౌద్ధ క్షేత్రం వాచ్ మెన్ స్టాలిన్, వర్కర్ సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

# దోపిడీ లోగిళ్లు.. బుక్ స్టాళ్లు..!

**ప్రైవేట్ పాఠ్యపుస్తకాల పేరిట తల్లిదండ్రుల జేబులకు చిల్లు**

**నో బిల్లులు... అధిక ధరలకు విక్రయాలు**

**పాఠశాలల కమిషన్ల మాయాజాలం-**

**బుక్ స్టాళ్ల తో కుమ్మక్కై రూ. కోట్ల దందా**

**గిరిజన ప్రాంత తల్లిదండ్రులే ప్రధాన బలి పశువులు అధికారులు ఈ దందాను నియంత్రించాలని తల్లిదండ్రుల వేడుకోలు**




ఇల్లందు, జూన్ 5, ప్రభాతవార్త: విద్యార్థులకు విద్యను అందించాల్సిన వ్యవస్థలో కొందరు ప్రైవేట్ పాఠశాలలు, బుక్ స్టాళ్ల నిర్వాహకులు కలిసి పాఠ్యపుస్తకాలను ఆదాయ వనరుగా మార్చుకున్నారనే ఆరోపణలు రోజురోజుకూ బలపడుతున్నాయి. ఒకవైపు ప్రైవేట్ పాఠశాలల అధిక ఫీజులతో ఇప్పటికే ఆర్థిక భారం మోస్తున్న తల్లిదండ్రులకు, మరోవైపు పాఠ్యపుస్తకాల కొనుగోలు అదనపు భారంగా మారింది. అసలు ధరతో పోలిస్తే అనేక రెట్లు అధికంగా వసూలు చేస్తూ బుక్ స్టాళ్లు దోపిడీకి పాల్పడుతున్నాయని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**రూ. వందలలో విలువ లేని పుస్తకాలకు రూ. వేలల్లో వసూళ్లు**

ప్రైవేట్ పాఠశాలలకు సంబంధించిన పాఠ్యపుస్తకాల విక్రయంలో ఎలాంటి నియంత్రణ లేకపోవడంతో బుక్ స్టాళ్ల యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా ధరలు నిర్ణయిస్తున్నాయి. ముద్రణ వ్యయం, అసలు ధరను మించి అనేక రెట్లు అధికంగా విక్రయిస్తూ విద్యార్థుల అవసరాన్ని వ్యాపారంగా మార్చుకున్నాయి. రూ. వందలలో లోపు తయారయ్యే పుస్తకాలను రూ.6000 నుంచి రూ.7000 వరకు విక్రయిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక్కో విద్యార్థి పుస్తకాల సెట్‌కు వేల రూపాయలు ఖర్చు చేయాల్సిన పరిస్థితి నెలకొంది.

**కమిషన్ల కోసం పాఠశాలలతో కుమ్మక్కు**

ప్రైవేట్ పాఠశాలలు, బుక్ స్టాళ్ల మధ్య కమిషన్ల వ్యవహారం బహిరంగ రహస్యంగా మారిందని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఒక్కో విద్యార్థి కొనుగోలు చేసే పుస్తకాలపై 30 నుంచి 40 శాతం వరకు కమిషన్ పాఠశాలలకు చెల్లిస్తున్నట్లు సమాచారం. దీనివల్ల పాఠశాలలు తల్లిదండ్రులను ఒక నిర్దిష్ట బుక్ స్టాల్‌కే వెళ్లాలని సూచిస్తున్నాయి. బయట ఎక్కడైనా తక్కువ ధరకు లభించినా కొనుగోలు చేయనివ్వకుండా ఒత్తిడి తెస్తున్న ఘటనలు కూడా ఉన్నాయని తెలుస్తుంది.

**ముందుగానే రేట్ల నిర్ణయం!**

దందాకు పక్కా ప్రణాళిపాఠశాలలకు ఇవ్వాల్సిన కమిషన్లను దృష్టిలో పెట్టుకుని బుక్ స్టాళ్ల నిర్వాహకులు పాఠ్యపుస్తకాలను ముద్రించే సంస్థలతో ముందుగానే చర్చలు జరిపి ధరలు ఖరారు చేస్తున్నట్లు సమాచారం. ఎంత కమిషన్ ఇవ్వాలి... ఎంత లాభం సంపాదించాలి అనే లెక్కలతోనే ధరలు నిర్ణయిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో అసలు పుస్తకం విలువ కంటే అనేక రెట్లు అధికంగా ధరలు పెరిగిపోతున్నాయి.

**గిరిజన ప్రాంత తల్లిదండ్రులపై అదనపు భారం?**

ఇల్లందు పరిసర ప్రాంతాలు ఎక్కువగా గిరిజన, కార్మిక కుటుంబాలతో నిండి ఉన్నాయి. రోజువారీ కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగించే తల్లిదండ్రులు పిల్లల చదువుల కోసం అప్పులు చేసి అయినా డబ్బులు సమకూరుస్తున్నారు. అలాంటి వారి పరిస్థితిని ఆసరాగా చేసుకుని కొందరు బుక్ స్టాళ్లు భారీగా దోపిడీ చేస్తున్నాయని విమర్శలు వస్తున్నాయి. పిల్లల భవిష్యత్తు కోసం ఏదైనా చేయాలనే తల్లిదండ్రుల బలహీనతను వ్యాపారులు అవకాశంగా మలుచుకుంటున్నారనే అభిప్రాయం వ్యక్తమవుతుంది.

**పాఠ్యపుస్తకాలకు బిల్లులు ఇవ్వని వైనం?**

ప్రభుత్వం ప్రతి కొనుగోలుకు బిల్లు తీసుకోవాలని పదేపదే ప్రచారం చేస్తున్నప్పటికీ, పలు బుక్ స్టాళ్లు మాత్రం పాఠ్యపుస్తకాల కొనుగోళ్లకు సరైన బిల్లులు ఇవ్వడం లేదని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. కొందరు వ్యాపారులు తెల్ల కాగితంపై మొత్తం రాసి ఇస్తుండగా, మరికొందరు కేవలం నోట్‌బుక్స్‌కు మాత్రమే బిల్లు ఇచ్చి పాఠ్యపుస్తకాల వివరాలను బిల్లులో చూపించడం లేదని తెలుస్తుంది. దీనివల్ల అసలు విక్రయాల వివరాలు ప్రభుత్వ రికార్డుల్లో నమోదు కాకుండా పోతున్నాయి.

**ఇల్లందు లో వెలుగుచూసిన ఘటనలు ఎన్నో**

ఇటీవల ఇల్లందు పట్టణంలోని ఒక బుక్ స్టాల్‌లో మొదటి తరగతి విద్యార్థికి సంబంధించిన పుస్తకాలను కొనుగోలు చేసిన ఓ తండ్రి బిల్లు కోరగా, జీఎస్టీ బిల్లు ఇవ్వకుండా తెల్ల కాగితంపై మొత్తాన్ని రాసి ఇచ్చినట్లు సమాచారం. ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశమైంది. ఒకే స్టాల్‌లో ఈ పరిస్థితి ఉంటే మిగతా బుక్ స్టాళ్లలో పరిస్థితి ఎలా ఉంటుందోనని తల్లిదండ్రులు సూటిగా ప్రశ్నిస్తున్నారు.

**జీరో దందాతో ప్రభుత్వ ఖజానాకు గండి!**

కొనుగోలు చేసిన బుక్స్, నోట్స్ లకు సంబందించిన బిల్లులు ఇవ్వకుండా పుస్తకాల విక్రయాలు నిర్వహించడం వల్ల ప్రభుత్వానికి రావాల్సిన పన్ను ఆదాయం భారీగా నష్టపోతున్నట్లు తెలుస్తుంది. ఈ విషయంపై జీఎస్టీ, ఆదాయపు పన్ను శాఖల దృష్టికి ఈ వ్యవహారం వెళ్లినా ఇప్పటి వరకు పెద్దగా చర్యలు తీసుకోలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. విద్యా సంవత్సరం ప్రారంభ సమయంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తే రూ. కోట్ల రూపాయల అక్రమ లావాదేవీలు బయటపడే అవకాశం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

**అధికారుల మోనం ఎందుకో?**

పట్టణంలో బుక్ స్టాళ్ల వద్ద రోజూ వందలాది మంది తల్లిదండ్రులు పుస్తకాల కోసం క్యూల్లో నిలబడుతున్నా, సంబంధిత శాఖల అధికారులు మాత్రం తనిఖీలు నిర్వహించకపోవడం పలు అనుమానాలకు తావిస్తుంది. ధరల నియంత్రణ, బిల్లుల జారీ, పన్నుల చెల్లింపులపై పర్యవేక్షణ లేకపోవడం వల్లే ఈ దందా యథేచ్ఛగా సాగుతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు.

**తల్లిదండ్రుల ప్రజల డిమాండ్**

పాఠ్యపుస్తకాల ధరలపై ప్రభుత్వం ప్రత్యేక నియంత్రణ వ్యవస్థను తీసుకురావాలని, ప్రతి పుస్తకంపై గరిష్ట చిల్లర ధర (ఎంఆర్‌పీ) స్పష్టంగా ముద్రించాలని, బిల్లులు ఇవ్వని బుక్ స్టాళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే ప్రైవేట్ పాఠశాలలు నిర్దిష్ట బుక్ స్టాళ్లను సూచించకుండా నిబంధనలు అమలు చేయాలని కోరుతున్నారు."విద్యార్థుల భవిష్యత్తుతో వ్యాపారం ఆపాలని, విద్యను దోపిడీ సాధనంగా మార్చొద్దని తల్లిదండ్రులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. అదేవిదంగా పుస్తకాల దందాతో అమాయక తల్లిదండ్రుల జేబులకు చిల్లు పెడుతున్న బుక్స్ స్టాల్స్ నిర్వాహకులపై జిల్లా అధికారులు నిఘా పెట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.

---

# ప్రభుత్వంపై కాంట్రాక్టర్లు ఫైర్..

**బిల్లుల కోసం 18న చలో హైదరాబాద్..**

**బిల్లుల కోసం ఆగుతున్న రాక గుత్తేదారుల గుండెలు..**

**ఉపాధి లేక కార్మికుల కుటుంబాలు అవస్థలు..**

**సమస్య తీవ్రత తెలిపేందుకే చలో హైదరాబాద్**

**రాష్ట్రవ్యాప్తంగా రూ 20 వేల కోట్ల పెండింగ్ బకాయిలు**

**విలేకరుల సమావేశంలో బి ఏ ఐ రాష్ట్ర నేతలు, కాంట్రాక్టర్లు**






ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా వందలాదిమంది గుత్తేదారులకు ప్రభుత్వం నుండి రావాల్సిన వేలకోట్ల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 18 న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా నాయకులు కాంట్రాక్టర్లు తెలిపారు. శుక్రవారం ఖమ్మం జిల్లా ఎదులాపురంమున్సిపాలిటీ పరిధిలోని ఓ ప్రైవేటు కన్వెన్షన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు బి ఏ ఐ ఆల్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ డివిఎన్ రెడ్డి రాష్ట్ర చైర్మన్ శ్రీనివాసరావు సెక్రెటరీ పవన్ కోశాధికారి సంతోష్ రెడ్డి, కిసాన్ శ్రీనివాసరావు ఖమ్మం జిల్లా సెంటర్ చైర్మన్ కిషోర్ లు స్థానిక ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంట్రాక్టర్లతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు గత కొద్ది సంవత్సరాలుగా వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన కాంట్రాక్టర్లు బిల్లులు రాక అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు కొద్ది మంది గుత్తేదారులకు మాత్రమే బిల్లులు అందుతున్నాయని ఆది నుంచి నిర్మాణ పనులు చేసిన వారికి తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు దీంతో గతంలో వందల కోట్లు కలిగిన కాంట్రాక్టర్లు నేడు 10 20 కోట్ల టర్నవర్కే పరిమితమవుతున్నారన్నారు తద్వారా వారిని నమ్ముకున్న అనేకమంది స్కిల్ నాన్ స్కిల్ కార్మికులు వారి కుటుంబాలు వీధిన పడుతున్నాయని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు ఈ సంక్షోభం ద్వారా ఇప్పటికే అనేక మంది గుండెపోటుతో మరణించగా మరికొంతమంది ఆత్మహత్యలకు సైతం పాల్పడటం జరిగిందన్నారు తాము ప్రభుత్వానికి వ్యతిరేకం కాదని చేసిన పనులకు ఫస్ట్ క్లారిటీ చొప్పున పెండింగ్ బిల్లుల చెల్లింపు విధానం అమలు చేయాలన్నారు గతంలో మాదిరిగా కాకుండా హిస్టారికన బిల్లుల చెల్లింపు చేస్తున్నారని ఈ విషయాన్ని తెలుసుకునేందుకు సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేసుకున్నప్పటికీ ప్రభుత్వ నుంచి సమాచారం రావడం లేదన్నారు చెల్లింపు విధానాలను వెబ్సైట్ ద్వారా చూడకుండా సదర్ సైట్లను సైతం క్లోజ్ చేయడం బాధాకరమన్నారు నేటి వరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టర్లకు సుమారు 20వేల కోట్లు చెల్లించాల్సి ఉందన్నారు దీంతో గతంలో ఎన్నడూ లేని విధంగా కాంట్రాక్టర్లు బిల్లుల కోసం బిక్షగాండ్లుగా సచివాలయం చుట్టూ తిరుగుతున్న పట్టించుకునే నాధుడే కరువయ్యాడు అన్నారు విధిలేని పరిస్థితిలో చరిత్రలో ఎన్నడూ లేని విధంగా బిల్లుల చెల్లింపుకై ఈనెల 18న చలో హైదరాబాద్కు పిలుపునివ్వడం జరిగిందన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం తమ వైఖరి మార్చుకొని కాంట్రాక్టర్ల ఇబ్బందులను పరిగణలకు తీసుకొని పెండింగ్ బిల్లులను చెల్లించాలని వారు డిమాండ్ చేశారు ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి చలో హైదరాబాద్ కార్యక్రమానికి పెద్ద ఎత్తున బిల్డర్స్ అసోసియేషన్ వివిధ శాఖలకు చెందిన గుప్తేదారులు వారి సిబ్బంది కదిలి రావాలని పిలుపునిచ్చారు చలో హైదరాబాద్ కార్యక్రమం అనంతరం ప్రభుత్వాన్ని సానుకూల స్పందన రాని ఎడల దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో గుత్తేదారులు గరికపాటి వెంకటేశ్వరరావు రామకృష్ణ సింహారెడ్డి తో పాటు పలువురు ఉమ్మడి జిల్లాకు చెందిన గుత్తేదారులు తదితరులు పాల్గొన్నారు

# రైతులకు అవగాహన కల్పించిన కళాజాత బృందం

**కూసుమంచి, జూన్ 5(ప్రభాతవార్త )**

: కూసుమంచి మండలంలోని కూసుమంచి గ్రామంలో పంట అవశేషాలు తగలబెట్టడం ద్వారా కలిగే అనర్థాలను కళాజాత కళాకారులు అవగాహన కల్పించడం జరిగిందని వ్యవసాయ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సతీష్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ పంట అవశేషాలను తగలబెట్టడం ద్వారా కలిగే అనర్థాలు, వాటిని ఏ విధంగా భూమిలో కలియదున్నాలి అనే అంశంపై రైతులకు వివరించారు. అనంతరం నిషేధిత హెచ్ టీ పత్తి సాగు, విత్తనాల కొనుగోలులో తీసుకోవలసిన జాగ్రత్తలు, విచక్షణా రహితంగా ఎరువులను వాడటం వలన కలిగే అనర్థాలు , నానో ఎరువుల వినియోగం , నకిలీ విత్తనాలపై



అవగాహన కల్పించడం జరిగింది. గ్రామాలలో ఎవరైనా అపరిచిత వ్యక్తులు కానీ, మరెవరైనా వ్యక్తులు గాని విత్తనాలను అనుమతి లేకుండా విక్రయిస్తున్నట్లయితే వ్యవసాయ శాఖ వారికి వెంటనే సమాచారం అందించాలని తెలియజేశారు . అనంతరం మండల వ్యవసాయ అధికారి రామదుగు వాణి మాట్లాడుతూ ఈ వానాకాలం ఎల్ నినో ప్రభావం వల్ల వర్షాలు తక్కువగా పడే అవకాశం ఉందని కావున రైతులు వరికి బదులు అపరాలు, పప్పు దినుసులు సాగు చేసుకోవడం శ్రేయస్కరమని సూచించారు. జనము, జీలుగ వంటి పచ్చి రొట్ట ఎరువులు కూసుమంచి, జకేపల్లి, చేగొమ్మ సొసైటీలలో ఆగ్రో రైతుసేవ కేంద్రాలలో రైతులకు 50శాతం సబ్సిడీలో అందుబాటులో ఉన్నాయని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం తురకగూడెం గ్రామంలో రైతుల అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి జానీ, రైతులు పాల్గొన్నారు.

# ఎస్సై రాజేష్ ను కలిసిన ఆటో యూనియన్ సభ్యులు




**దమ్మపేట రూరల్ జూన్ 5 ప్రభాతవార్త :**

నూతనంగా బాధ్యతలు చేపట్టిన దమ్మపేట ఎస్సై రాజేష్ కుమార్ ను దమ్మపేట ఆటో యూనియన్ సభ్యులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ా ఆటో యూనియన్ సభ్యులకు ఎస్ఐ రాజేష్ కుమార్ ప్రతి సభ్యుడు డ్రైవింగ్ లైసెన్స్, ఆటోలకు ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని , మద్యం సేవించి ఆటో నడపవద్దని తెలియజేశారు. ఆటో యూనియన్ సభ్యులు పోలీస్ వారికి అవసరమైన సమయాలలో తమ వంతు సహాయం అందిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో గట్ల కుమారస్వామి, సంకు రమేష్, ప్రసాద్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత

**కూసుమంచి, జూన్ 5 (ప్రభాతవార్త ) :**

పర్యావరణం పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని బిజెపి జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి అన్నారు. జూన్ 5 తేదీ ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు శుక్రవారం కూసుమంచి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ లోహిత తో కలిసి మొక్కలు నాటడం జరిగినది. పర్యావరణం పరిరక్షణ మన అందరి బాధ్యత దీనితో పాటు



పర్యావరణాన్ని రక్షించుకోవడం భావితరాలకు ఒక వరం లాంటిది కావున ప్రతి ఒక్కరు కూడా ఒక మొక్కను నాటి పర్యావరణాన్ని రక్షించుకుందాంఅని పిలుపు ఇచ్చారు. ప్రకృతిని కాపాడడం అంటే భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన జీవనాన్ని అందించటమే. ఈ కార్యక్రమంలో స్థానిక 5 వార్డు సభ్యులు మంద నవ్య చంద్రశేఖర్ గౌడ్, ఆసుపత్రి సిబ్బంది దామళ్ళ అనిల్, కోటి, మంద చంద్రశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ పాఠశాలకు ఇనుప ర్యాంక్ అందజేత..



**. ప్రభాత వార్త ఖమ్మం రూరల్**

మండలంలోని తెల్దారుపల్లి గ్రామానికి చెందిన వేగినాటి లిఖిత్ పుట్టిన రోజు సందర్భంగా లిఖిత్ తండ్రి వేగినాటి నరేష్ తెల్దారుపల్లి గ్రామంలోని గిరిజన కాలనీ వద్ద గల అంగన్వాడీ సెంటర్ కు ఇనుప ర్యాక్ శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా లిఖిత్ పుట్టినరోజు వేడుకలను అంగన్వాడీ కేంద్రంలో జరుపుకున్నారు. అంగన్వాడీ పిల్లలకు ఉచితంగా పలకలు, బిస్కెట్స్ అందజేశారు. నరేష్ మాట్లాడుతూ...పిల్లలకు చిన్నతనం నుంచే నాణ్యమైన విద్య అందించి జీవితంలో ఉన్నత శిఖరాల అధిరో హించేలా బాటలు వేయాలని అంగన్వాడీ సెంటర్ నిర్వాహకులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వేగినాటి లక్ష్మీ నరసయ్య, మర్రి సన్మతి రావు, సిరికొండ నగేష్, గజ్జి పట్టాభి, జలగం వెంకట్రావు, గొడ్డేటి లింగయ్య, భూక్య శ్రీను, భూక్య రవి, అంగన్వాడీ టీచర్ ధనలక్ష్మి, ఆయా భూక్య వనిత పాల్గొన్నారు.

# ఇటుక బట్టీ వద్ద బాలిక మృతి

**రాజాపేట జూన్ 5 ప్రభాతవార్త**

ఒడిశా రాష్ట్రానికి చెందిన ధనమంతి , కాగేశ్వర్ దంపతులు ఉపాధి నిమిత్తం ఐదు నెలల క్రితం బేగంపేటకు వచ్చి ఇటుక బట్టీలో కూలీ పనులు చేస్తున్నారు. వీరి కుమార్తె బసంతి మాజి (4) గురువారం రాత్రి కుటుంబ సభ్యులతో కలిసి ఇటుక బట్టీ వద్ద నిద్రిస్తున్న సమయంలో అకస్మాత్తుగా కడుపునొప్పితో బాధపడుతూ వాంతులు చేసుకుంది. తల్లిదండ్రులు వెంటనే బాలికను రాజాపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అనంతరం భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం బాలిక మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

# చేపల పెంపకంతో ఆర్థిక వృద్ధి సాధించాలి

**.కూసుమంచి, జూన్ 5(ప్రభాతవార్త ) :**

చేపల పెంపకంతో ఆర్థిక వృద్ధి సాధించాలని శాస్త్రవేత్తలు శిక్షణలో ఉన్న రైతులకు సూచించారు. మత్స్య కారులకు జరుగుతున్న జలాశయాలలో చేపల పెంపకం యాజమాన్య పద్ధతులు అంశంపై మూడు రోజుల నైపుణ్యా భివృద్ధి శిక్షణా కార్యక్రమం 2వ రోజు విజయవంతంగా ముగిసింది. ఆదిలాబాద్, పెద్దపల్లి, ములుగు, మహబూబాబాద్, సూర్యాపేట, నల్గొండ వరంగల్ ఖమ్మం జిల్లాల నుంచి 25 మంది మత్స్యకారులు హాజరైనారు. బి. రవీందర్ మత్స్య శాస్త్రవేత్త పాలేరు గారు నీటి నాణ్యత ప్రమాణాలు యాజమాన్యం అను అంశం పై మాట్లాడుతూ నీటి నాణ్యత ప్రమాణాలు ముఖ్యంగా రెండు రకాలుగా ఉంటాయని అవి




భౌతిక రసాయనిక ప్రమాణాలు, వీటిని కావలసిన మోతాదులో ఉంచుకున్నట్లయితే మన చేపల చెరువులకు ఎలాంటి రోగాలు రాకుండా జాగ్రత్త పడవచ్చని తెలిపారు. నీటి నాణ్యత ప్రమాణాలను వివిధ రకాల రసాయనాలు వాడి ఏ విధంగా నిర్వహించాలో క్లుప్తంగా మన తెలంగాణ మత్స్యకారులకు వివరించారు. అదేవిధంగా క్షేత్రస్థాయిలో పంజరాలలో చేపల పెంపకం యూనిట్ మరియు దడీలలో చేపల పెంపకం యూనిట్ ను చూపించి క్షేత్రస్థాయిలో వాటి గురించి వివరించారు. సిగ నాగరాజు యంగ్ ప్రొఫెషనల్, మత్స్య పరిశోధన స్థానం పాలేరు మాట్లాడుతూ..చెరువులలో చేపలకు సర్వసాధారణంగా వ్యాప్తి చెందే వ్యాధుల గురించి మరియు వాటి నివారణ మార్గాల గురించి తెలంగాణ మత్స్య రైతులకు క్లుప్తంగా వివరించారు. బానోతు దివ్య, యంగ్ ప్రొఫెషనల్, మత్స్య పరిశోధన స్థానం పాలేరు వారు మాట్లాడుతూ.... నాస్ఫాడ్ రిపోర్ట్ ఫిష్ డిసీజ్ యాప్ విశిష్టతను తెలుపుతూ ఆ యాప్ వల్ల కలిగే ప్రయోజనాల గురించి తెలియజేశారు. యాప్ ని డౌన్లోడ్ చేపించి చేపల వ్యాధులను ఎలా నివారించాలో క్లుప్తంగా వివరించడం జరిగింది.

# మంత్రి పొంగులేటి మాట నిలబెట్టుకోవాలి..

**కూసుమంచి, జూన్ 5 (ప్రభాతవార్త ) :**

రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని చెప్పిన రాష్ట్ర రెవెన్యూ ,గృహ నిర్మాణాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాలేరు నియోజకవర్గంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి మాట నిలుపుకోవాలని సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని పద్మా రెడ్డి భవనంలో సిపిఎం సీనియర్ నాయకులు శీలం గురుమూర్తి అధ్యక్షతన జరిగిన ఆ పార్టీ మండల కమిటీ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రతి పేదవాడికి, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముందుగా పాలేరు నియోజకవర్గంలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి మాట నిలబెట్టుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్లను కాంగ్రెస్ పార్టీకి చెందిన వారికే ఇండ్లు కేటాయిస్తూ... అర్హులను పక్కన పెడుతున్నారని, మొదటి




విడత ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో మొత్తం అవినీతిమయం, డబ్బులు ఇచ్చిన వారికి, లేదా కాంగ్రెస్ పార్టీ వారికి అర్హత లేకున్నా ఇందిరమ్మ ఇండ్లను ఇచ్చారని ఆరోపించారు. రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో మాత్రం అలా జరగకుండా నిష్పక్షపాతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని చెప్పిన రెవెన్యూ శాఖ మంత్రి శ్రీనివాస్ రెడ్డి మాట నిలుపుకోవాలని డిమాండ్ చేశారు. పాలేరు నియోజకవర్గంలో రెండో విడత ఇందిరమ్మండ్ల ఎంపికలో అనర్హులు, అర్హత లేకున్నా కాంగ్రెస్ పార్టీ అయ్యుంటే వారికే ఇల్లు కేటాయిస్తున్నట్లు మా దృష్టికి వచ్చిందని, ఈ రెండో విడతలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించి పాలేరు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట నిలుపుకోవాలని డిమాండ్ చేశారు. అనర్హులకు ఇల్లును కేటాయించి, అర్హులను పక్కన పెడితే మాత్రం పాలేరు డివిజన్ వ్యాప్తంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు, నిరసన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లెల సన్మతరావు, సిపిఎం మండల కార్యదర్శి తోటకూర రాజశేఖర్, పాలేరు డివిజన్ కమిటీ సభ్యులు బిక్కసాని గంగాధర్, మండల కమిటీ సభ్యులు చీర్ల రాధాకృష్ణ, చిట్టూరి వెంకన్న, పందిరి వీరారెడ్డి, ఎర్రబోయిన సురేష్, కర్ణబాబు, జవ్వాజి శ్రీను, పాల్గొన్నారు.

## డీఎఫ్‌వోను సన్మానించిన ఎమ్మెల్యే పాయం



**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 5:**
అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని డీఎఫ్ఓ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఎఫ్ఓ కృష్ణ గౌడ్‌ను ఆయన శాలువాతో ఘనంగా సన్మానించి, పర్యావరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## మణుగూరు ఏరియాలో పర్యావరణ దినోత్సవం



**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 5:**
సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో శుక్రవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏరియా జీఎం దుర్గం రామచందర్ పర్యావరణ పతాకాన్ని ఆవిష్కరించి, సంస్థ సాధించిన బృహత్ హరితీకరణ, జల సంరక్షణ, సౌర విద్యుత్ మైలురాళ్లను తెలిపారు. సింగరేణి సంస్థ సిఎండి డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి సందేశాత్మక కరపత్రాన్ని విడుదల చేసి అందరిచే పర్యావరణ ప్రతిజ్ఞ చేయించి , మణుగూరు ఓసి పరిసరాల్లో 1,000 మొక్కలు నాటడంతో పాటు వివిధ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్‌వో టూ జీఎం డి. వెంకటరామరావు, పివో (ఎంఎన్‌జి ఓసి ) ఈ. శ్రీనివాస్, ఏజీఎం(ఐఈడి) సిహెచ్. రాంబాబు , డిజిఎం (సివిల్) జి. శివప్రసాద్ , డిజిఎం(సర్వే) ఎల్. దయాకర్ , డిజిఎం(క్వాలిటీ) నాగ రమేశ్, ఫైనాన్స్ మేనేజర్ పి. రమేశ్ , ఏరియా పర్యావరణ అధికారి జె. శ్రీనివాస రావు, ఎస్ఈ(పర్చేస్) సుదర్శన్ రెడ్డి మణుగూరు ఓసి మేనేజర్ పి. రంగ రెడ్డి, సీనియర్ ఎస్టేట్స్ అధికారిని కె. స్వప్న, ఏరియా సెక్యూరిటీ అధికారి కె. శ్రీనివాస్ , సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సింగు శ్రీనివాస్, మణుగూరు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఉపేందర్, ఏ. రాజశేఖర్, రవి వర్మ పాల్గొన్నారు.

## డిజిపిని కలిసిన కాంట్రాక్టర్ పి.వి.చారి



**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 5:**
తెలంగాణ రాష్ట్ర పోలీస్ డైరెక్టర్ జనరల్ (డిజిపి) సి.వి. ఆనంద్ జన్మదినం సందర్భంగా శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరుకు చెందిన ప్రముఖ కాంట్రాక్టర్ పి.వి. చారి ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన శుక్రవారం ప్రత్యేకంగా శుభాకాంక్షలు అందజేస్తూ, ఆయన ఆయురారోగ్యాలతో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షి ంచారు. శాంతిభద్రతల పరిరక్షణలో డిజిపి అందిస్తున్న సేవలు ఎందరికో ఆదర్శనీయమని

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**- మణుగూరు కోర్టు ఆవరణలో మొక్కలు నాటిన మేజిస్ట్రేట్**



**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 5:**
ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మణుగూరు ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో జడ్జి కంబపు సూరిరెడ్డి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ కౌన్సిల్ న్యాయవాది వి. పద్మావతి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గురుకృష్ణ, సెక్రటరీ మధుసూదన్, కందిమల్ల నరసింహారావు, ఎం. శ్రీనివాసరావు, జి. సాంబ, వాసవి కోర్టు సిబ్బంది రవికుమార్‌తో పాటు అటవీశాఖ అధికారులు డిఎఫ్ఓ బాబు, రేంజర్లు ఉపేందర్, స్నేహలత తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డీఎస్పీ రవీంద్రా రెడ్డి



**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 5:**
మణుగూరు పోలీస్ స్టేషన్‌ను శుక్రవారం డీఎస్పీ రవీంద్రారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేసి, తుపాకులు, రికార్డులను పరిశీలించి కేసుల పురోగతిపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ తనిఖీల్లో సీఐ నాగబాబుతో పాటు ఎస్సైలు నగేష్ కుమార్, రవుఫ్, సిబ్బంది శ్యామల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహం పునఃస్థాపనకు అనుమతి ఇవ్వాలని అదనపు కలెక్టర్‌కు వినతి



**అశ్వాపురం,ప్రభాతవార్త, జూన్ 05:**
అశ్వాపురం మండల కేంద్రంలో గతంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని రాత్రికి రాత్రే తొలగించిన ఘటనపై దళిత సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. విగ్రహాన్ని తిరిగి అదే ప్రాంతంలో పునఃస్థాపన చేయడానికి అనుమతి ఇవ్వాలని కోరుతూ శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ, అంబేద్కర్ విగ్రహం దళితుల ఆత్మగౌరవానికి ప్రతీక అని, విగ్రహాన్ని తొలగించినప్పటి నుంచి దాదాపు పది రోజులుగా వివిధ రూపాల్లో నిరసనలు కొనసాగిస్తున్నామని తెలిపారు. ప్రజల మనోభావాలను గౌరవిస్తూ అంబేద్కర్ విగ్రహ పునఃస్థాపనకు జిల్లా యంత్రాంగం వెంటనే అనుమతి మంజూరు చేయాలని కోరారు.విగ్రహం ఏర్పాటుకు అవసరమైన అన్ని అనుమతులు, నిబంధనలను పాటించేందుకు సిద్ధంగా ఉన్నామని, ఈ విషయంలో అధికారులు సానుకూల నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రాన్ని స్వీకరించిన జాయింట్ కలెక్టర్ సంబంధిత అంశాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు దళిత సంఘాల నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమం లో బీ ఆర్ ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు కందుల కృష్ణార్జున రావు, మాజీ ఉప సర్పంచ్ భూక్యా చందా లాల్, దళిత సంఘాల ప్రతినిధులు గద్దల నాగేశ్వర రావు, గద్దల రామకృష్ణ, మేకల భాస్కర్, చెట్టి సురేష్, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన వ్యవసాయ శాఖ అధికారులు

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 5:** ప్రపంచ పర్యావరణ దినోత్సవం



సందర్భంగా శుక్రవారం మణుగూరు మండలంలోని గుట్ట మల్లారం రైతు వేదికలో వ్యవసాయ అధికారులు, రైతులు కలిసి పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటారు. వాతావరణ సమతుల్యతను కాపాడుతూ, భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షి ంచాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సంచాలకులు తాతారావు, వ్యవసాయ విస్తీర్ణ అధికారి డాక్టర్ కొమరం లక్ష్మణరావు, రాహుల్ రెడ్డి, రైతులు మునిగెల బిక్షం, కొండ్రు మల్లేశం, కొమరం పాపారావు, వ్యవసాయ శాఖ సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## నీలాద్రీశ్వరుని దర్శించుకున్న జిల్లా అటవీ శాఖ అధికారి

**పెనుబల్లి జూన్ 5 ప్రభాతవార్త :**



ఇటీవల జిల్లా అటవీ శాఖ అధికారిక గా వచ్చిన అనుదీప్ అగర్వాల్ శుక్రవారం పురాతన ప్రసిద్ధ శైవక్షేత్రం నీలాద్రి ఆలయాన్ని సందర్శించి నీలాద్రీశ్వరుని దర్శించుకున్నారు. నీలాద్రి ఆలయ కమిటీ చైర్మన్, పాలకవర్గ సభ్యులు ఆలయ అర్చకులు జిల్లా అధికారికి స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ చీకటి చిన్న నరసింహారావు అనుదీప్ అగర్వాల్ను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా అగర్వాల్ మాట్లాడుతూ నీలాద్రీశ్వరాలయ అభివృద్ధికి మా పరిధిలో ఉన్న వరకు శక్తి వంచన లేకుండా సహకరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారులు ఎఫ్డిఓ వెంకటేశ్వర్లు, ఎఫ్ ఆర్ ఓ ఎల్లయ్య,అటవీ శాఖ సిబ్బంది ఆలయ అర్చకులు పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సుమతి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన టీబీజీకేఎస్

**కొత్తగూడెం టౌన్, జూన్ 5 ప్రభాతవార్త:**
సింగరేణి కొత్తగూడెం ఏరియా పీవీకే 5 ఇంక్లైన్ లో అప్రెంటిస్ గా చేస్తున్న గిరిజన బిడ్డ బీజ వసుమతి (23) బాబుక్యాంపులో తాను నివసిస్తున్నటువంటి ఇంట్లో పురుగుల మందు తాగి హాస్పటల్లో చికిత్స పొందుతూ మృతి చెందింది. ఆమె మృతికి తెలంగాణ గని కార్మిక సంఘం ద్వారా సంతాపాన్ని తెలియజేశారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ విశాల దృక్పథంతో సింగరేణిలో మహిళలకు కూడా ఉద్యోగ అవకాశాలు కల్పించారని, కానీ ఇట్లా జరగడం బాధాకరమని టీ.బి.జీ.కే.ఎస్ చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ అన్నారు. వసుమతి బీటెక్ చావుకు కారకులైన వారిని ఎంతటి వారినైనా శిక్షించవలసిందిగా సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. ఈ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య, లీగల్ అడ్వైజర్ జీ.కే సంపత్, సంయుక్త కార్యదర్శి వసికర్ల కిరణ్ కుమార్, కేంద్ర కమిటీ సభ్యులు కాగితాపు విజయ్ కుమార్, ఎం.టెక్ మహేందర్, పీవీకే ఫిట్ సెక్రటరీ నమిల్ల వెంకటేశ్వర్లు, రవివర్మ తదితరులు నాయకులు పాల్గొనడం జరిగినది.



## బాలికల ఆత్మవిశ్వాసానికి ప్రతీకగా "స్నేహ కిషోర" సైకిల్ ర్యాలీ



**ములకలపల్లి, జూన్ 5 ప్రభాతవార్త :** బాలికల్లో ఆత్మవిశ్వాసం, స్వయం సమృద్ధి, స్వతంత్ర భావనలను పెంపొందించే లక్ ్యంతో నిర్వహించిన "స్నేహ కిషోర బాలికల స్వతంత్ర ప్రయాణం" ద్విచక్ర సైకిల్ శిక్షణ మరియు ర్యాలీ కార్యక్రమం ములకలపల్లి మండలంలో ఘనంగా జరిగింది. ములకలపల్లి క్లస్టర్ పరిధిలోని ఐదు గ్రామాల బాలికలు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. జగన్నాథపురం సీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని డీపీఎం నర్సయ్య, ఏపీఎం రామ్‌కుమార్ పర్యవేక్షి ంచారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన స్థానిక సర్పంచ్ చంద్రలేఖ, ఉపసర్పంచ్ లలితారావు ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నేటి బాలికలు అన్ని రంగాల్లో రాణించే సామర్థ్యాన్ని కలిగి ఉన్నారని, ఆత్మవిశ్వాసం మరియు స్వయం ఆధారిత నైపుణ్యాలు వారి భవిష్యత్తు విజయాలకు బాటలు వేస్తాయని అన్నారు. బాలికల సాధికారత కోసం ప్రభుత్వం, మహిళా సంఘాలు చేపడుతున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం సైకిల్ శిక్షణలో ప్రతిభ కనబరిచిన బాలికలకు సర్పంచ్ చంద్రలేఖ, ఉపసర్పంచ్ లలితారావు తమ సొంత ఖర్చులతో బహుమతులు అందజేసి అభినందించారు. బాలికలు విద్యతో పాటు క్రీడలు, సామాజిక కార్యక్రమాల్లోనూ ముందుండాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో స్థానిక వీవోలు, వీవోఏలు, మహిళా సంఘాల సభ్యులు, సీసీ సిబ్బంది మరియు ఐదు గ్రామాల పరిధిలోని బాలికలు పెద్ద సంఖ్యలో

## సింగరేణిలో "ఏక్ పేడ్ మా కే నామ్"....

### - 300 పండ్ల మొక్కలను నాటిన డైరెక్టర్లు...
### - అందరూ విరివిరిగా మొక్కలను నాటాలి
### - సింగరేణి హెడ్డాఫీస్ పర్యావరణ ప్రతిజ్ఞ



**కొత్తగూడెం, జూన్ 5 ప్రభాతవార్త:** పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత, అందరూ విరివిరిగా మొక్కలను నాటాలని సింగరేణి డైరెక్టర్లు అన్నారు. జూన్ 5 న ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భముగా సింగరేణి వ్యాప్తంగా నిర్వహించే పర్యావరణ దినోత్సవ వేడుకలలో భాగముగా శుక్రవారం సింగరేణి ప్రధాన కార్యాలయములో ఎన్విరాన్మెంట్ అండ్ ఫారెస్ట్ విభాగం ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జీఎం (ఎన్విరాన్మెంట్ ఫారెస్ట్) బి.సైదులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమములో ముఖ్య అతిథులుగా డైరెక్టర్లు ఎల్.వి.సూర్యనారాయణ, (పి పి) కే.వెంకటేశ్వర్లు, ఎం.తిరుమల రావు తో పాటు జీఎం(సిపిపి) ఏ.మనోహర్, అడ్వైసరీ(ఫారెస్ట్) శ్రీ ఎం.సి. ఎం.సి.పార్థిన్, గుర్తింపు సంఘం (ఏఐటియూసి) సెంట్రల్ సెక్రటరీ వంగా వెంకటేశ్వర్లు, ప్రాతినిధ్య సంఘం (ఐఎన్‌టియూసి ) సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సి.త్యాగరాజన్, కార్పొరేట్ సిఎంఓఏఐ సిఎంఓఏఐ సెక్రెటరీ కేశవ రావు పాల్గొనగా అడిషనల్ మేనేజర్ పి.రవి కిరణ్ అందరిచే పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞను చేయించారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు మాట్లాడుతూ... ప్రపంచ పర్యావరణ దినోత్సవం, ఏటా జూన్ 5న జరుపుకుంటామని, ప్రతి సంవత్సరం, ఒక విభిన్న థీమ్ తో నిర్వహించబడుతుందని అన్నారు. ఈ సంవత్సరం థీమ్"ప్రకృతి నుండి ప్రేరణతో.. వాతావరణం కోసం... మన భవిష్యత్తు కోసం" దీనిని ఈ సంవత్సరం అజర్ బైజాన్ దేశం నిర్వహిస్తున్నది అని తెలిపారు. సింగరేణి సంస్థ దేశ ఇంధన అవసరాలను తీర్చడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యతనిస్తోందన్నారు. ఇప్పటి వరకు 16,790 హెక్టార్ల ప్రాంతంలో 6.68 కోట్ల మొక్కలు నాటడం అలాగే సమీప గ్రామస్తులకు 2.32 కోట్ల మొక్కలను ఉచితంగా పంపిణీ చేయటం జరిగిందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం వారి వృక్షారోపణ్ అభియాన్ 2025 "ఏక్ పేడ్ మా కే నామ్", తెలంగాణ ప్రభుత్వం వన మహోత్సవం కార్యక్రమాలలో భాగంగా ఎన్విరాన్మెంట్, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ కొత్తగూడెం బంగ్లాస్ లో ఏర్పాటు చేసిన మొక్కలను నాటే కార్యక్రమంలో డైరెక్టర్లు, ఇతర జీఎంలు కలిసి 300 పండ్ల మొక్కలను నాటారు. ఈ కార్యక్రమములో జీఎం(సిపిపి) ఏ.మనోహర్, అడ్వైసరీ(ఫారెస్ట్) ఎం.సి. ఎం.సి.పార్థిన్, గుర్తింపు సంఘం (ఏఐటియూసి) సెంట్రల్ సెక్రటరీ వంగా వెంకటేశ్వర్లు, ప్రాతినిధ్య సంఘం (ఐఎన్‌టియూసి) సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సి.త్యాగరాజన్, కార్పొరేట్ కార్పొరేట్ సిఎంఓఏఐ ఉపాధ్యక్షుడు కేశవరావు, కార్పొరేట్ పరిధిలోని వివిధ శాఖల జనరల్ మేనేజర్లు, వివిధ శాఖల అధిపతులు, యూనియన్ నాయకులు, ఎన్విరాన్మెంట్ అండ్ ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అధికారులు, ఉద్యోగులు, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రకృతిని కాపాడితేనే రేపటి భవిష్యత్తు సురక్షితం..

### - సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి




**ములకలపల్లి జూన్ 5 ప్రభాతవార్త :** ప్రకృతిని కాపాడితేనే రేపటి మన భవిష్యత్తు సురక్షి తంగా ఉంటుందని మూకమామిడి గ్రామ సర్పంచ్ కోర్సా ఆదిలక్షి ్మ అన్నారు. శుక్రవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ములకలపల్లి మండలం మూకమామిడి గ్రామపంచాయతీలో సర్పంచ్ అధ్యక్షతన ప్రత్యేక గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా జీవిస్తామని, స్వచ్ఛమైన భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరం కలిసి పనిచేస్తామని గ్రామస్తులు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కోర్సా ఆదిలక్షి ్మ మాట్లాడుతూ.. మన జీవనానికి పర్యావరణమే ఆధారమని పేర్కొన్నారు. పరిశుభ్రమైన గాలి, స్వచ్ఛమైన నీరు, పచ్చని చెట్లు మానవ మనుగడకు ఎంతో అవసరమని, అయితే మితిమీరిన కాలుష్యం, ప్లాస్టిక్ వ్యర్థాలు, అడవుల నరికివేత వల్ల పర్యావరణం దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతని, అందరూ తప్పనిసరిగా మొక్కలు నాటడంతో పాటు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని ప్రజలకు సూచించారు. అనంతరం పంచాయతీ ఆవరణంలో సర్పంచ్, ఇంచార్జ్ పంచాయతీ సెక్రెటరీ ఇస్లావత్ సునేష్ కలిసి అంగన్వాడీ టీచర్లు, హెల్త్ వర్కర్లతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సున్నం భద్రమ్మ, బచ్చల చైతన్య కుమారి, కీసరి రాజ్ కుమార్, అంగన్వాడీ టీచర్స్ వేప విజయా, మడకం రాధ, రమాదేవి, వట్టం జయ, రవ్వ వసంత, మహలక్షి ్మ, ఆశా వర్కర్లు గుగుల్ జ్యోతి, కనితి జయ, సున్నం లక్ష్మీ ్మ, వరలక్ష్మీ ్మ, వివో ఏ స్వయం లలిత, మరియు ముత్యం బిక్షం, కొమరం కృష్ణ, గడ్డం వెంకటేష్, సిగ శంకర్, సాంబ, శ్రీను, వెంకటేష్, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌పై డీఎస్పీ సతీష్ కుమార్ ఆకస్మిక తనిఖీ



**పాల్వంచ, జూన్ 5,ప్రభాతవార్త :** పాల్వంచ డీఎస్పీ ఆర్. సతీష్ కుమార్, శుక్రవారం నాడు పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పోలీస్ స్టేషన్ పరిసరాలు, స్టేషన్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడుతూ, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజలతో మర్యాదగా ప్రవర్తించాలని, కేసులను త్వరితగతిన పరిష్కరించాలని డీఎస్పీ సూచించారు. కాలానుగుణంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా సిబ్బంది కూడా మారాలని, సాంకేతిక నైపుణ్యాలను పెంచుకోవాలని ఆయన నొక్కిచెప్పారు. అలాగే విధి నిర్వహణలో భాగంగా స్వంత ఆరోగ్యం పట్ల కూడా ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలని సూచించారు.

## ప్రశాంత్ నగర్ కాలనీలో నూతన పవర్ డ్రిల్ బోర్‌కు శంకుస్థాపన



**పాల్వంచ, జూన్ 5,ప్రభాతవార్త:** పట్టణంలోని 2వ డివిజన్ పరిధిలోని ప్రశాంత్ నగర్ కాలనీ బొడ్డురాయి సెంటర్‌లో నూతన పవర్ డ్రిల్ బోర్ నిర్మాణ పనులకు శుక్రవారం శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ భవిత కిరణ్ మాలంపాటి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి డిప్యూటీ మేయర్ సిరిపురపు లలితా కుమారి ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. 5వ డివిజన్ కార్పొరేటర్ నూకల సరిత, 1వ డివిజన్ కార్పొరేటర్ సుగుణ రెడ్డి పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ భవిత కిరణ్ మాలంపాటి మాట్లాడుతూ, కాలనీవాసుల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని నూతన పవర్ డ్రిల్ బోర్ ఏర్పాటు చేపట్టినట్లు తెలిపారు. ఈ బోర్ ద్వారా స్థానికులకు మెరుగైన తాగునీటి సౌకర్యం అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మెట్టు శ్రీనివాస్ రెడ్డి, ముద్రబోయిన శ్రీనివాస్, గుండా శేఖర్ రెడ్డి, గల్లా రాహుల్, కాటి స్వామి, అజ్మీర చరణ్, మాలంపాటి సుజన్ కుమార్, గంట సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవాలి

### - భువన సుందర్ రెడ్డిని అభినందించిన కొత్వాల

**పాల్వంచ టౌన్, జూన్ 5 ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోయేలా కార్యకర్తలను సమీకరించాలని రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మండల కాంగ్రెస్ పార్టీకి నూతనంగా అధ్యక్షునిగా ఎంపికైన గంగిరెడ్డి భువన సుందర్ రెడ్డిని కొత్వాల అభినందించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ నూతన అధ్యక్షులు పాల్వంచ మండలంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. మండలంలోని 36 పంచాయతీల్లో పర్యటించి, పార్టీ సర్పంచులతో, నాయకులతో, కార్యకర్తలతో సమన్వయంతో పని చేయాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా లేబర్ సెల్ చైర్మన్ సాదం రామకృష్ణ, బూసి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## ఎన్‌ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌కు పాపకొల్లు విద్యార్థులు ఎంపిక

**జూలూరుపాడు, ప్రభాతవార్త, జూన్ 5:** మండల పరిధిలోని పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు జాతీయ ఆదాయ ఆధారిత ప్రతిభ ఉపకార వేతన పథకం (ఎన్‌ఎంఎంఎస్) కింద స్కాలర్‌షిప్ పొందేందుకు ఎంపికయ్యారు. విద్యార్థులు వర్షిత, మేఘన, కృష్ణమనోహర్ ఎంపికైన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థినీ, విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు మీరా సాహెబ్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల నుండి ఎన్‌ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌కు ఎంపిక రావడం పాఠశాలకు గర్వకారణమని పేర్కొన్నారు. ఒక్కో విద్యార్థికి 9వ తరగతి నుండి 12వ తరగతి వరకు ప్రతి సంవత్సరం రూ12 వేలు చొప్పున స్కాలర్‌షిప్ అందుతుందని అన్నారు. వీరి ప్రతిభ తోటి విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు.





